

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవసరం.

మాగుంట సుబ్బరామ రెడ్డి

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 200 • పేజీలు : 12 • శనివారం 13 ఏప్రిల్ 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

- జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమే..
- ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి చేసి చూపా..
- 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశా..
- ఈ అభివృద్ధి,సంక్షేమం కొనసాగాలంటే జగన్ అధికారంలోకి రావాలి
- ఇవి చంద్రబాబు మోసాలకు, ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం
- అబద్దాల బుర్రకథలతో ఆ ముగ్గురూ వస్తున్నారు.. తస్మాత్ జాగ్రత్త..
- ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు..కట్టారా..?



## వివక్ష లేకుండా సంక్షేమం అందించాం

◆ గుంటూరు జిల్లా ఏటుకూరు బైపాస్ సభ వద్ద సీఎం జగన్

**ఏటుకూరు,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** గతంలో ఏ ప్రభుత్వం చేయనంత అభివృద్ధి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏకంగా 2,70,000 కోట్ల రూపాయలు నేరుగా ప్రజల అకౌంట్లలో వేశామని తెలిపారు. లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమం అందించామని పేర్కొన్నారు. 130 సార్లు బటన్ నొక్కి.. నేరుగా పేదల ఖాతాల్లో డబ్బు జమ చేశామన్నారు. ప్రజలు రెండుసార్లు బటన్ నొక్కి వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. ఈ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మీ జగన్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్ మిగతా 7లో

## భాజపాదే మళ్లీ అధికారం



- త్వరలోనే జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదా పునరుద్దరణ
- 60 ఏళ్లుగా కశ్మీర్‌ను పీడిస్తున్న సమస్యను దూరం చేశాం
- బుజ్జగింపు రాజకీయాల్లో కాంగ్రెస్ కూటమి
- కశ్మీర్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

**శ్రీనగర్, ఏప్రిల్ 12 :** త్వరలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ అన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఆ మిగతా 7లో



## ముగిసిన కూటమి సమావేశం

- చంద్రబాబు నివాసంలో రెండు గంటల పాటు సాగిన సమావేశం
- మోదీ పాల్గొనే బహిరంగ సభల నిర్వహణపైనా నేతలు చర్చలు
- తదుపరి ఎన్నికల ప్రచార శైలి,భవిష్యత్తు కార్యాచరణపైచర్చ
- సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల ఉమ్మడి సభలు నిర్వహిస్తాం..



**అమరావతి, ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** తెలుగుదేశం అధినేత చంద్రబాబు నివాసంలో ఎన్డీయే కూటమి నేతల సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. చంద్ర బాబుతో జనసేనాని పవన్ కల్యాణ్, రాష్ట్ర భాజపా అధ్యక్షురాలు పురందేశ్వరి, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్, మాజీ మిగతా 7లో

## ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

- సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** రైతులు అమ్ముకునే ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో పాటు, వారిని మోసం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతులను మోసం చేసే మిల్లర్లపై కఠినంగా వ్యవహరించాలని మిగతా 7లో

## కవితకు మరోమారు చుక్కెదురు

- సిబిఐ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ పిటిషన్
- తిరస్కరించిన రౌజ్ అవెన్యూ కోర్టు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 12 :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి చుక్కెదురైంది. సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ మిగతా 7లో

## ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర..!

- దిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 :** ఆప్ నేతలు మరోసారి సంచలన ఆరోపణలకు తెరతీశారు. రానున్న రోజుల్లో దేశ రాజధానిలో రాష్ట్రపతి పాలన విధించేందుకు భాజపా యత్నిస్తోందని వ్యాఖ్యానించారు. అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల మిగతా 7లో

## ప్రజా ప్రతినిధులపై కేసుల వ్యవహారం..!

అధికారుల తీరుపై ఏపీ హైకోర్టు ఆగ్రహం..



**అమరావతి, ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** ప్రజా ప్రతినిధులపై ఉన్న కేసుల వివరాలు ఇవ్వకపోవడం పట్ల ఏపీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేష్, అచ్చెన్నాయుడు నారాయణ అయ్యన్నపాత్రుడు, రామచంద్ర యాదవ్‌పై ఉన్న మిగతా 7లో

## రఘురామకే 'ఉండి' సీటు..?



- ఉండి ఎమ్మెల్యే రామరాజుపై ఎలాంటి వివక్ష లేదు..
- ఉండి నేతలతో చంద్రబాబు కీలక భేటీ..

**ఉండి,ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** ఉండి నియోజకవర్గాన్ని రఘురామకృష్ణం రాజుకు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతున్న మిగతా 7లో

- షర్మిల కడప పర్యటనలో ఉద్రిక్తత వాతావరణం
- అడ్డుకునే ప్రయత్నం చేసిన వైకాపా ప్రభుత్వం
- పోలీసులు రావడంతో సద్దుమణిగిన వ్యవహారం
- దమ్ముంటే తనతో చర్చకు రావాలన్న షర్మిల



**కడప, ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** ఎన్నికల ప్రచారంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల దూసుకెళ్తున్నారు. కడప లోక్ సభ స్థానం మిగతా 7లో



## వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం..

## రామేశ్వరం కేఫ్ ఘటన..




- బెంగళూరు రామేశ్వరం కేఫ్ కేసులో పురోగతి..
- పేలుడు నిందితులు ఇద్దరూ అరెస్ట్
- టోపీ ఆధారంగా పట్టుకున్న ఎన్ఐఏ

**బెంగళూరు, ఏప్రిల్ 12 :** రామేశ్వరం కేఫ్ బాంబు పేలుడు కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. ఇద్దరు ప్రధాన మిగతా 7లో

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల..




- ఫస్టియర్‌లో 67 శాతం..సెకండ్‌లో 78 శాతం ఉత్తీర్ణత..
- 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానం
- ఫెయిలైన వారికి మే లోనే సప్లిమెంటరీ పరీక్షలు
- అభ్యర్థులు ఎవరూ ఆందోళన చెందవద్దన్న బోర్డు కార్యదర్శి

**అమరావతి,ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాలువిడుదలయ్యాయి. తాడేపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యా కార్యాలయంలో ఇంటర్ బోర్డ్ కార్యదర్శి ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫస్టియర్‌లో 67 శాతం మంది ఉత్తీర్ణులవగా, రెండో సంవత్సరంలో మిగతా 7లో

## చట్టపరమైన చర్యలు తీసుకోండి



- పెగాసస్ సాఫ్ట్‌వేర్ సాయంతో లోకేష్ ఫోన్ ట్యాపింగ్..?
- ఇలాంటి సందేశాలే లోకేష్‌కి 2024 మార్చిలోనే వచ్చాయి..
- ఈసీకి లేఖ రాసిన కనకమేడల రవీంద్రకుమార్

**అమరావతి, ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** ఈనెల 18వ తేదీ నుంచి ఏపీలో నామినేషన్ల పర్వం ప్రారంభం కాబోతోంది. ఇటువంటి మిగతా 7లో



## ఎపి,తెలంగాణకు 'నీటి' కేటాయింపులు

- నీటి కేటాయింపులుపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం..
- తాగునీటిని జాగ్రత్తగా అవసరాల కోసం వాడుకోండి
- సాగర్ దిగువన తాగునీటికి చాలా ఇబ్బందికర పరిస్థితులు

**అమరావతి,ఏప్రిల్ 12 (ఆంధ్రప్రతిక):** తెలుగు రాష్ట్రాల్లో నీటి ఎద్దడి నెలకొన్న వేళ కేఆర్ఎంబీ కీలక నిర్ణయం తీసుకుంది. నాగార్జున సాగర్ జలాశయంలో 500 అడుగుల పైన ఉన్న 14 టీఎంసీల నీటిని తాగునీటి అవసరాల కోసం పూర్తి స్థాయిలో సద్వినియోగం మిగతా 7లో



ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# 'బ్రహ్మచారి'గా ప్రజాసేవకే అంకితమైన

# పండిత నరేంద్రజీ

తండ్రి నిజాం ప్రభువుకు సన్నిహితుడు. కొడుకు బద్ధ విరోధి. పలు మార్లు అరెస్టు చేయబడ్డారు. ఏళ్ల తరబడి జైలులో గడిపారు. ఆర్య సమాజం ఆశయాల వైపు ఆకర్షితులయ్యారు. కాలగమనంలో కాంగ్రెసు పార్టీలో చేరిపోయారు. శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. బ్రహ్మచారిగా జీవితం గడిపారు. అనారోగ్యంతో ప్రాణాలు విడిచారు పండిత నరేంద్రజీ.నరేంద్రజీ పూర్తి పేరు నరేంద్ర ప్రసాద్ సక్సేనా. వీరు 1907 ఏప్రిల్ 10న జన్మించారు. ఆంధ్రులకు ఆరాధ్య దినమైన 'శ్రీరామనవమి' పండుగ రోజు వీరి పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ నుంచి వచ్చి హైదరాబాదులో స్థిరపడ్డారు. వీరి తల్లి ప్రకాశమణి సక్సేనా, తండ్రి రాయ్ కేశవ్ ప్రసాద్ సక్సేనా. వీరు ఉర్దూ, పారశీక భాషల్లో గొప్ప పండితులు. వీరు నిజాం ప్రభువులకు అతి సన్నిహితంగా మెలిగేవారు. వారిలోని ఉర్దూ పాండిత్య ప్రతిభ నిజాం ప్రభువులకు దగ్గర చేసింది. నిజాం పాలకుల దయాదాక్షిణ్యాల వల్ల మునసబ్ దారీ పొందారు. నరేంద్రజీ చదువు మొత్తం హైదరాబాదులోనే పూర్తయింది. బాల్యం నుంచి సామాజిక భావాలను అలవర్చుకున్నారు. కాలక్రమంలో నిజాం పాలనలో ప్రజలు పడుతున్న అవస్థలు చూసివారి పట్ల విముఖత పెంచుకున్నారు. తల్లిదండ్రులు వారించేవారు. అయినా వినిపించుకునేవారు కాదు. నిజం పాలకుల నిరంకుశ, నియంతృత్వ పాలనలో ప్రజానీకం పడుతున్న బాధలు నరేంద్రజీని కలవరపెట్టేవి. వాటిని తుద ముట్టించి ప్రజలను కాపాడాలన్న ఆశయం నరేంద్రజీలో పాతుకుపోయింది. దానికి తోడు ఆర్యసమాజం విధివిధానాలు వారికి బాగా నచ్చాయి. దయానంద సరస్వతి వైదిక సిద్ధాంతాలను ఔపోసన పట్టారు. హిందీ, సంస్కృత భాషలను అధ్యయనం చేశారు. 13వ ఏడు వచ్చే సరికి ఆర్యసమాజం పట్ల మక్కువ పెంచుకున్నారు. లాహెూరులోని దయానంద సరస్వతి ఉపదేశిక విద్యాలయంలో శిక్షణ అనంతరం హైదరాబాదులో కాలు మోపారు. ఆర్యసమాజం కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. 1944లో 'ఇంటర్నేషనల్ ఆర్య లీగ్' (ఆర్య సమాజపు మంత్రి అని తెలుగులో పిలిచేవారు) ఉపాధ్యక్షునిగా నియమితులై, దీర్ఘకాలం కొనసాగారు.ఆర్య సమాజం కార్యక్రమాల నిర్వహణ బాధ్యత ఒక భాగం కాగా, నిజాం పాలకుల నియంతృత్వ పోకడలను అరికట్టే ప్రయత్నం మరో భాగం. వీటిలో మునిగి తేలుతున్న



నరేంద్రజీ మనిషి జీవితానికి ప్రత్యేకతను, ప్రాధాన్యతను పెంచే వివాహం విషయం మర్చిపోయారు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు తరచు వివాహ ప్రసక్తి తీసుకువచ్చినా సున్నితంగా తిరస్కరించేవారు. కాలగమనంలో ఆ విషయమే మరుగున పడిపోయింది. ఆర్యసమాజం కార్యక్రమాలను నిజాం పాలనకు వ్యతిరేకంగా రూపొందించి ముందుకు సాగుతున్న నరేంద్రజీని 1938లో నిజాం పాలకులు అరెస్టు చేశారు. మూడేళ్ళు కఠిన కారాగార శిక్ష విధించారు. ఆ శిక్షా కాలం కన్ననూర్ జైల్లో నిర్బంధించారు. అండమాన్ నికోబార్ దీవులలోని సెల్యులర్ జైలు కడు నిర్బంధాలను అమలు పరుస్తుందని ప్రతీతి. ఈ కన్ననూర్ జైలు దాన్ని మించిందట. మహబూబ్ నగర్ నుంచి శ్రీశైలం వెళ్ళే దారిలో ఈ జైలు వుంది. అనారోగ్య కారకాలు అనేకం ఈ జైలు ప్రాంగణంలో వుండేవట. ఆ జైలులో గడిపిన వారు ఆరోగ్యంతో బయట పడటం అసాధ్యం. ఒక వేళ బయటపడినా, కొద్దిరోజుల్లోనే అనారోగ్య రక్కసి కోరల్లో చిక్కుకోవటం ఖాయమనే ప్రతీతి వుండేది. జైలు నుంచి విడుదలయ్యాక 1940లో 'వైదిక దర్శనం' అనే పత్రికకు సంపాదకత్వ బాధ్యతలు చేపట్టి, నిజాం పాలకుల నిరంకుశ పాలనా విధానాలను బాహాటంగా ఎండగట్టేవారు. ఆ ప్రచారం తట్టుకోలేని నిజాం నవాబు 1942లో నరేంద్రజీని రాజద్రోహిగా ప్రకటించింది. ఆ పత్రికను నిషేధించింది. వారి ఆస్తిపాస్తులన్నీ జప్తు చేసింది. ఈ చర్యలు నరేంద్రజీ దినచర్యలకు అడ్డు కాలేదు. ఆయన లక్ష్యాన్ని మార్చలేదు.ఆర్యసమాజం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నా, నరేంద్రజీ మహాత్మాగాంధీ ఆశయాల పట్ల ఆకర్షితులయ్యారు. స్వాతంత్ర్య సమర ఉద్యమాల్లో పాల్గొనేవారు. స్వామి రామానందతీర్థకు సన్నిహితమయ్యారు. వారి సూచనలు, ఆదేశాల మేరకు కాంగ్రెసు పార్టీ తలపెట్టిన కార్యక్రమాల్లో పాల్గొంటుండే వారు. చివరకు 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించింది. హైదరబాదు ప్రజలు మాత్రం నిజాం పాలకుల పాలనలో మగ్గిపోతున్నారు. హైదరాబాదును భారతావనిలో కలిపేందుకై ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. 1947లో మళ్ళీ అరెస్టయ్యారు. ఎట్టకేలకు నిజాం పాలనకు ముగింపు పలకటం, భారతావనిలో హైదరాబాదు సంస్థానం విలీనం కావటం, నరేంద్రజీ జైలు నుండి విడుదల కావటం జరిగాయి. హైదరాబాదు నగరంలో శాంతి భద్రతలు, మతసామరస్యం లాంటివి వృద్ధి చేయటానికి స్వామి రామానందతీర్థతో కలిసి అవిరళ కృషి సల్పారు. 1949లో కాంగ్రెసు కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. అఖిల భారత కాంగ్రెసు పార్టీ సభ్యులుగా రెండేళ్ళు కొనసాగారు. 1952లో మనకు మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలు నిర్వహించబడ్డాయి. 1952లో హైదరాబాద్, కార్వాన్ (1952 తర్వాత రద్దయి, ఆ తర్వాత రెండుసార్లు సీతారాం బాగ్ నియోజకవర్గంగా కొనసాగి, 1978 నుంచి మళ్ళీ కార్వాన్ నియోజకవర్గంగా రూపుదిద్దుకున్న) నియోజకవర్గం నుంచి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. ఆ కాలంలోనే హిందీ ప్రచార సభ అధ్యక్షునిగా నియమితులయ్యారు. 1975 ప్రాంతంలో సన్యాసం స్వీకరించారు. 'స్వామి సోమానంద్' గా పేరు మార్చుకున్నారు. అభివృద్ధే ధ్యేయంగా సాగిన ఆయన 1976 సెప్టెంబరు 24న మరణించారు.

దాసరి ఆళ్వారస్వామి

# ఏప్రిల్ 13..జలియన్ వాలా బాగ్ సంస్మరణ దినం

1919, ఏప్రిల్ 13... భారత దేశ చరిత్రలో దుర్దినం. బ్రిటిష్ పాలకుల దమన కాండకు పరాకాష్టగా చరిత్ర సాక్ష్యంగా నిలిచిన చీకటి దినం. భారత స్వాతంత్ర సంగ్రామ చరిత్రలో అత్యంత దురదృష్టమైన, హేయమైన సంఘటన జలియన్ వాలాబాగ్ ఉదంతం. నాటి బ్రిటిష్ పాలకుల కిరాతక్ చర్యలు వంద లాది మంది అమాయకులు ప్రాణా లు కోల్పోయిన నేపద్యం. శతాబ్ద కాలం గడిచినా చెరగని నెత్తుటి మరకల జ్ఞాపకం.పంజాబ్, బెంగాల్ లో నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులుతున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొదలైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు.రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుస రించి బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం ద్వారా తిరుగుబాట్లను అణిచివేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలను కట్టబెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారులుగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశ మైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్‌సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలా బాగ్ తోట లో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశమైనారు.అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశమవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైపుద్దీన్ కిచ్లూ లను అక్రమంగా నిర్బంధించ డాన్ని, వారికి ప్రాంత బహిష్కరణ శిక్ష విధించడానికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సార్వజనీన సమావేశం.వివిధ విభాగాలకు చెందిన 90 మంది సైనికులు (ఇండియన్ ఆర్మీ), వారితో బాటు రెండు ఆయుధా లతో కూడిన సురక్షిత వాహనాలు అక్కడికి వచ్చాయి. ఇరుకైన సందుల



కారణంగా వాహనాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలా వాటికి తాళాలు వేసి ఉన్నాయి. ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైనికులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశ మైన నిరాయుధులైన స్త్రీ, పురుష లు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ నాలు బాగ్ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాలతోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసిఉన్నాయి.కాల్పుల కారణంగా వందలమంది మరణించారు. 1650 రౌండ్లు కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది బాలురు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నం పైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను బయటకు తీశారు. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు. పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 న జలియన్ వాలా భాగ్ లో శాంతియుతంగా వేల మంది సామన్య పౌరులు సమావేశం అయి ఉండగా పోలీసులతో చుట్టుముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడినవారని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.తన ఆఫీసులో బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఇచ్చిన రిపోర్టు ప్రకారం అతనికి తిరుగుబాటు విప్లవకారుల సేన ఎదురైనందున కాల్పులు జరుపవలసి వచ్చింది. డయ్యర్‌కు పంజాబ్ లెఫ్టినెంట్ గవర్నర్ మైకేల్ ఓడ్వయర్ ఇచ్చిన టెలిగ్రాములో "నీ చర్య సరైనదే. దానిని లెఫ్టినెంట్ గవర్నర్ సమర్థిస్తున్నాడు" అని వ్రాసి ఉంది.ఈ ఉదంతంపై విచారణ జరపడానికి 1919లో "హంటర్ కమిషన్" ఏర్పరచారు. ఆ కమిషన్ సమక్షంలో డయ్యర్ – తనకు ఆ మీటింగ్ గురించి 12:40కి తెలిసిందనీ, దానిని నిలపడానికి తానేవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ, అక్కడ సమావేశమైన గుంపు గనుక కనిపిస్తే కాల్పులు జరపాలనే ఉద్దేశంతోనే తాను అక్కడికి వెళ్ళాననీ – చెప్పాడు."బహుశా కాల్పులు జరుపకుండా గుంపును చెదరగొట్టడం సాధ్యం అయ్యుండవచ్చునని నేను భావిస్తున్నాను. కాని వాళ్ళంతా మళ్ళీ తిరిగివచ్చి నన్ను అవహేళన చేసేవారు. నేను చేతగాని వాడిన య్యుండేవాడిని." ౨హంటర్ కమిషన్ సమక్షంలో డయ్యర్ పేర్కొన్నాడు.అంతేగాకుండా ఆ స్థలంలోనికి వాహనాలు వెళ్ళగలిగితే తాను మెషిన్ గన్లతో కాల్పులు జరిపించి ఉండేవాడినని, కాని ఇరుకైన సందులలోకి సాయుధ వాహనాలు వెళ్ళడం కుదరలేదని చెప్పాడు. జనం చెల్లా చెదురైనా గాని కాల్పులు ఆపలేదని, కొద్దిపాటి కాల్పులవల్ల ప్రయోజనం లేదని, జనం అంతా వెళ్ళిపోయేదాకా కాల్పులు జరపడం తన బాధ్యత అని చెప్పాడు. గాయపడినవారిని ఆసుపత్రులకు తరలించడం తన బాధ్యత కాదు గనుక అలాంటి ప్రయత్నమేమీ చేయలేదని, ఆసుపత్రులు తెరచి ఉన్నందున వారే వెళ్ళవచ్చునని కూడా అన్నాడు.భారతదేశంలో దీనికి ప్రతిగా తీవ్రమైన ఆగ్రహావేశాలు వ్యక్తమ య్యాయి. పంజాబ్ లో జరుగు తున్న స్వాతంత్ర్యోద్యమానికి మరింత ఆజ్యం పోసింది. 1920 లో గాంధీజీ ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా సహాయ నిరాకరణో ద్యమం ప్రారంభించడానికి నాంది పలికింది. భగత్ సింగ్ విప్లవ కారుడిగా మారడానికి కూడా ఈ సంఘటనే కారణం. విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్, బ్రిటీష్ ప్రభుత్వం తనకిచ్చిన సర్ బిరుదును ఇంగ్లండు ప్రభువుకు తిరిగి ఇచ్చివేశాడు. మొత్తమ్మీద ఈ సంఘటన స్వాతంత్ర్యోద్యమానికి మరింత స్ఫూర్తినిచ్చి వేగవంతం చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# దొంగ యాప్స్‌తో జాగ్రత్త..

సైబర్ నేరాలకు, మోసాలకు అడ్డుఆపు లేకుండాపోతోంది. ప్రజల్లో అవగాహన కలిపించే దిశగా పోలీసులు, సాంకేతిక నిపుణులు, సంబంధిత వర్గాలు, మేధావులు, సామాజిక బాధ్యత కలిగిన పౌరులు కృషి చేస్తూనే ఉన్నారు. కమ్యూనికేషన్ రంగం విస్తృతంగా ప్రజలకు చేరుతోంది. దానికి తగ్గట్టుగా విజ్ఞానం, మెలుకువలు పెరగడం లేదన్నది వాస్తవం. దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగా ప్రతి రోజూ కొన్ని లక్షల మంది సైబర్ మోసాలకు బలవుతున్నారు. మోసపోతున్నవారిలో నిరక్షరాస్యులే కాదు అక్షరాస్యులు కూడా ఉంటున్నారు.ఆ మధ్య మహారాష్ట్రలో జరిగిన సంఘటన ఈ తీరుకు అద్దం పట్టింది. న్యాయస్థానంలో సూపరింటెం డెంటుగా పనిచేసి రిటైరయిన ఓ మహిళ, ఏకంగా కోటి రూపాయలకు పైగా పోగొట్టుకుంది. కేవలం సోషల్ మీడియాలో పరిచయాలు, తదనంతర పరిణామాలు ఈ మోసానికి అసరాగా నిలిచాయి. బంగారం బహుమతులుగా అందుకోండని యూకే నుంచి వచ్చిన ఫోన్ కి ఆమె చిక్కుకున్నారు. కస్టమ్స్ పన్ను చెల్లించాలని చెప్పగానే వెంటనే ?1.12 కోట్లు ఆమె ట్రాన్స్ఫర్ చేశారు. ఆ తర్వాత ఆ వ్యక్తి నుంచి ఎటువంటి స్పందన లేకపోగా, ఫోన్ కి కూడా అందకుండా ఉన్న పరిస్థితి ఎదురైంది. మోనపోయానని గ్రహించిన తర్వాత ఆ మహిళ పోలీసులను ఆశ్రయించింది. బహుమతులు వచ్చాయి. పన్ను కట్టాలని ఫోన్ వచ్చినప్పుడే పోలీసులను సంప్రదించి వుంటే? ఆమె నష్టపోయేది కాదు. చేతిలో ఫోన్ ఉంది కదా! అని ముక్కుముఖం తెలియనివారితో స్నేహం చేయడమే మొదటి తప్పు, మనకు సంబంధించిన సమాచారం అందరితో పంచుకోవడం రెండో తప్పు, బహుమతులకు ఆశపడటం ఇంకో తప్పు, ఇటువంటి ఫోన్స్, మెసేజెస్ వచ్చినప్పుడు ముందుగానే పోలీసుల దృష్టికి తీసుకెళ్ళక పోవడం అంతకు మించిన తప్పు. జరగాల్సిన నష్టం జరిగిన తర్వాత ఎవరినన్నా ఏమీ ప్రయోజనం లేదు. ఇలా ఎన్నో మోసాలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి.బ్యాంకులు కూడా ఈమెయిల్స్, మెసేజెస్ రూపంలో ప్రతిరోజూ ఖాతాదారులను అప్రమత్తం చేస్తూనే ఉన్నాయి. ఇక లోన్-యాప్ ల దారుణాలు అన్నీ ఇన్నీ కావు. మెసేజెస్ రావడమే ఆలస్యం, వెంటనే క్లిక్ చేసి కొంత మంది దొరికిపోతున్నారు. ?లక్ష పెట్టుబడితో కేవలం 8 నెలల్లోనే ?4 కోట్లు సొంతం చేసుకోండని కనిపించిన యాప్ ని చూసి వెంటనే డబ్బులు కట్టేసి ఎంతోమంది మోసపోయిన వార్త ఇటీవలే బయటకు వచ్చింది. ఆన్ లైన్ ట్రేడింగ్లో ఆ భారీ మోసం జరిగింది. ఈ మోసం విలువ ?100కోట్ల పైనేనని, ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు.పూర్తిగా దర్యాప్తు జరిగితే మోసాల చిట్టా మరింత బయటపడుతుంది. ఇలాంటి సంస్థలు దేశవ్యాప్తంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. మోసపోయాక లక్షలాది మంది రోడ్డు మీదకు వస్తున్నారు. సాధారణంగా ఆన్-లైన్ ట్రేడింగ్ కి సెబీ గుర్తించిన సాంకేతికతను వినియోగించాలి. ప్రజలవేమీ చూసుకోవడం లేదు. మొదటిది అవగాహన లేకపోవడం, రెండోది అత్యాశ. ఫోన్స్ హ్యాక్ చేస్తూ కోట్లాది రూపాయలు కొట్టేసిన ఉదంతాలు కూడా మనం వింటూనే ఉన్నాం. నకిలీ యాప్స్ తో పాటు నకిలీ పేర్లతో సోషల్ మీడియా వేదికలు కూడా నిర్మించి మోసాలకు తెరతీస్తున్నారు.నకిలీ మెయిల్స్ కూడా సృష్టిస్తున్నారు. వాట్సాప్ స్టేటస్ లు చూసి కొందరు మోసపోతున్నారు. ఇలాంటి మోసాలు ఇన్నిన్ని కాదయా! అని చెప్పవచ్చు. అన్ని వేళలా అప్రమత్తంగా ఉండడం, అత్యాశకు పోకుండా ఉండడం. అందరినీ నమ్మకుండా ఉండడం, ముందుగానే పోలీసులను, సంబంధిత అధికారులను సంప్రదించడం తప్ప వేరు మార్గాలు లేవు. కోట్లాదిగా పెరిగిపోతున్న నకిలీ సైబర్ వ్యవస్థలను పూర్తిగా నియంత్రి ంచే శక్తి ఏ ప్రభుత్వాలకు ఉండదు. స్వయం నియంత్రణే తరుణోపాయం.

# వివాహ ఖర్చు ఆడపిల్ల తండ్రే ఎందుకు పెట్టుకుంటాడు..?

పెళ్ళిలో ఖర్చు ఆడపిల్ల తండ్రి ఎందుకు పెట్టుకుంటాడు? ఎవరైన సరే ఒక దానం నిర్వహించాలనుకుంటే వారే ఆ దానానికి వేదికను ఏర్పాటు చేయాలి. ఆడపిల్ల కన్యాదానం చేస్తున్నాడు కాబట్టి ఆ వేదిక ఆయనది. కనుక ఆ వేదిక పై అధికారం ఆరోజు ఆయనదాని శాస్త్రం చెప్తుంది.కన్యాదాత తండ్రి దానం ఇస్తే పుచ్చుకోవడానికి వచ్చినవాళ్ళు మగపిల్లాడు, అతని తల్లిదండ్రులు. మీ పిల్లవాడిని వంశోద్ధారకుడనే మీరు భావించవచ్చు. కానీ వంశాన్ని నిలబెట్టడానికి వాడు గర్భం దాల్చలేడు. మరి వాడు వంశోద్ధారకుడు లేదా వంశాన్ని నిలబెట్టేవాడు ఎలా అయ్యాడు? ఇలాంటి నిస్సహాయ స్థితిలో ఉన్న మీ కొడుకుకి ఆయన తన కుమార్తెనే దానం ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. మరి వరుని తల్లిదండ్రులు కన్యాదాత ఔదార్యానికి తలవంచాలిగా?కాబట్టి ఇప్పుడు దానం పుచ్చుకోవడానికి వచ్చిన వారికి, కన్యాదాత మీద పడి అరవాడనికి, విసుక్కోవడానికి అధికారం ఎక్కడిది?దానం ఇస్తున్నవాడిని ఇంకా ఇంకా కట్నాలు, కానుకలు, లాంచనాలు అవీ ఇవీ అడగచ్చు అని ఎవరు చెప్ఫారు నీకు? దానం పుచ్చుకునేవాడికి అది కావాలి ఇది కావాలి అని అడిగే అధికారం ఉందా? కన్యాదాత ఏది ఇస్తే దానిని కళ్ళకు అద్దుకుని పుచ్చుకోవడమే. వరుని ఇంటికి ఇరవై ఏళ్ళ పాటు ఎంతో జాగ్రత్తగా పెంచుకున్న లక్ష్మిని పంపిస్తున్నారు. అంతకన్నా ఇంకేం



కావాలి?'సీతారాములలా ఉండండి!" అని వధూవరులను ఆశీర్వదించేయడం కాదు. నిజంగా సీతారామకళ్యాణ ఘట్టం చదివితే, మగ పెళ్ళివాళ్ళు ఎంత హద్దులలో ఉండి ప్రవర్తించాలో తెలుస్తుంది. జనక మహారాజు, దశరథ మహారాజుని అడుగుతారు "మీకు మా కుమార్తెని మీ ఇంటి కోడలుగా చేసుకోవడం అంగీకారమేనా?" అని. అప్పుడు దశరథ మహారాజు ఏమంటారో తెలుసా? "అయ్యా! ఇచ్చేవాడు ఉంటేనే కదా పుచ్చుకునేవాడు ఉండేది" అని. దశరథుడు ఎన్నో యజ్ఞయాగాదులను జరిపించిన మహారాజు. తన కుమారుడైన రామచంద్ర ఎంతో పరాక్రమవంతుడు, ఎంతో గుణవంతుడు. అయినా దాత అయిన జనకునితో మాట్లాడేటప్పుడు తన మర్యాదలో, తన హద్దులో తాను ఉన్నాడు.అసలు వివాహ నిశ్చితార్థంలో తాంబూలాల కార్యక్రమం అంతా అయిపోయాక ఇరు వర్గాల వారూ కూర్చుని సీతారామకళ్యాణ సర్గ చదవాలి. ఎంత అందంగా అవుతాయో ఆ ఇంట్లో పెళ్ళిళ్ళు!అసలు ఒక ఇంటి మర్యాద ఏమిటో వాళ్ళ ఇంట్లో పెళ్ళి చేసే రోజున తెలిసిపోతుంది.తన కూతురి పెళ్ళి వైభవంగా జరిపించాలి అని కన్యాదాతకు తెలియదా? "పెళ్ళి బాగా గొప్పగా జరిపించండీ!" అని మగపెళ్ళివారు ప్రత్యేకంగా చెప్పాలా? కన్యాదాత తనకి ఉన్నదాంట్లో వేదికను ఏర్పాటు చేసి మీకు కన్యాదానం చేస్తాడు. దానం పుచ్చుకోవడానికి వచ్చినవానికి ఏర్పాట్లు ఎలా చెయ్యాలో చెప్పడానికి అధికారం ఉండదు.కట్నాలు, ఎదురు కట్నాలు, పెళ్ళి వాళ్ళ అరుపులు, కేకలు, అత్తవారి చివాట్లు, ఆడపడుచుల దబాయింపులు – సనాతన ధర్మానికి తెలియదు.

ఎస్.రమేష్ (సీనియర్ జర్నలిస్ట్)

## గ్రామాల్లో కొణతాలకు, సీఎం రమేష్‌కు

# నీరాజనాలు



**అనకాపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి మండలంలో గొలగాం, అక్కిరెడ్డిపాలెం గ్రామాల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ పర్యటిస్తూ కార్యకర్తలతో సమావే శమయ్యారు. ఈ కార్యక్రమంలో కొణతాలతో పాటుగా ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా మహిళలు కార్యకర్తలు హారతులు ఇస్తూ పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ ఈ వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని అలాగే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా కనీసం రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో మన ప్రాంతం ఎమ్మెల్యే గుడ్డు అమర్నాథ్ పరిశ్రమల మంత్రి అయి కూడా ఏ ఒక్క పరిశ్రమను తీసుకురాలేకపోయాడని అన్నారు. గత చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో విద్యార్థులకు పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీలకు చెల్లించేవారని ఎన్నికల ముందు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి కూడా ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని చెప్పి ఇప్పుడు కుటుంబానికి ఒక్కరికి మాత్రమే చెల్లించడం జరిగిందని అందులో కూడా కొంతమందికి వచ్చాయని కొంతమందికి రాలేదని హెద్దేవా చేశారు. జైల్లో ఉండాల్సిన ఖైదీలు పరిపాలన సాగిస్తే రాష్ట్రాన్ని దోచుకుంటారే తప్ప అభివృద్ధి ఎలా చేస్తారని ప్రశ్నించారు. రేపు మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే మన రాష్ట్రం మన ప్రాంతం అభివృద్ధి దిశలో పయనించాలంటే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి వీరిద్దరికీ తోడుగా జనసేనని పవన్ కళ్యాణ్ ముగ్గురు త్రిమూర్తుల్లా కలవడం మనకు మంచి శుభ పరిణామమని ఈ త్రిమూర్తులు దగ్గర ఏ శక్తులు పని చేయవని కచ్చితంగా మన ప్రభుత్వ ఏర్పడుతుందని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీ ప్రాంత సమస్యలపై మీ ప్రాంత నాయకులతో చర్చించి కచ్చితంగా అమలుపరిచే విధంగా ముందుకు వెళ్లామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తలారి కాశీనాయుడు, చీకటి రాంబాబు, మింది రాము, నారపిన్ని చంద్ర శేఖర్, తలారి నూక రాజు, బొండా నూక రాజు, అక్కి రెడ్డి రమణ బాబు, కర్రి రమణమ్మ, శివాజీ, కాశీ వరహాలు ప్రతి ఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో

## టాపర్స్‌గా నిలిచిన అయ్యన్న కాలేజీ విద్యార్థులు



సీమునిరి లక్ష్మణమ్మ | రిక్కి ధరణి | సమ్మింగ రమణమ్మ

చీపురుపల్లి ఝాన్సీ | సమ్మింగ దుర్గ | విసరపు అనూష

**కె.కోటపాడు,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇక్కడి అయ్యన్న జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి టాపర్స్‌గా నిలిచారు. ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఫలితాల్లో 41మంది విద్యార్థులకు గాను 38మంది ఉత్తీర్ణులయ్యారు. 93% ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 57 మందికి గాను 38మంది ఉత్తీర్ణలై 67% ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఎం.పి.హెచ్.డబ్ల్యు.(ఎఫ్) విభాగంలో విస్సారపు అనూష-935 మార్కులు, మాదిబోయిన శ్రావ్య-910 మార్కులు, వేపాడ శ్రీలేఖ -908మార్కులు సాధించారు.ఎంపీసీలో సమ్మింగ దుర్గా 921మార్కులు సాధించి కాలేజి టాపర్స్ గా నిలిచారు. అలాగే మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎం.పి.సీ.లో సీమునిరి లక్ష్మణమ్మ -430మార్కులు, చీపురుపల్లి ఝాన్సీ -413మార్కులు సాధించారు. బై.పి.సీ.,ఎం పి.హెచ్.డబ్ల్యు.(ఎఫ్)విభాగంలో రిక్కి ధరణి-437మార్కులు, సమ్మింగ రమణమ్మ-427మార్కులు , దుక్క రేవతి-423 మార్కులు సాధించి కళాశాల టాపర్స్ గా నిలిచారు. వీరికి అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టరు ఖాశీం,అధ్యాపకులు,తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.



## ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో

# ఉచిత వైద్య శిబిరం

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఏటీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 57 వ వార్డు ఆశవాణి పాలెంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నయనం ప్రధానమని కంటి సమస్య విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఆయన రోగులతో మాట్లాడి మందులను అందజేశారు. శిబిరానికి 150 మంది హాజరయ్యి పరీక్షలు నిర్వహించుకోగా 45 మందికి కంటి ఆపరేషన్కు సిఫార్సు చేశారు. 55 మందికి కళ్లద్దాలు అందించడం జరుగుతుందిని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ ముర్రే వాణి నానాజీ, వార్డ్ అధ్యక్షులు పిన్నింటి అప్పలరాజు,వార్డు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ద్రోహులను తరిమికొట్టాలి

### 53వ వార్డు ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవంలో కెకె రాజు



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** ఓటు హక్కు ద్వారా ఉత్తరాంధ్ర ద్రోహులను తరిమికొట్టాలని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు అన్నారు. జీవీఎంసీ 53వ వార్డు పరిధి పంజాబ్ హోటల్ జంక్షన్ వద్ద ఆ వార్డు కార్పొరేటర్ బర్కత్ ఆలీ ఆధ్వర్యంలో ఏర్పాటు ఎన్నికల వార్డు కార్యాలయాన్ని రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావుతో పాటు, కెకె రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కెకె రాజు మాట్లాడుతూ, గడిచిన రెండేళ్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల్లో విస్తృతంగా వెళ్ళామన్నారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన తమకుందన్నారు. రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు మేలు చేస్తామంటున్న కూటమి నాయకులు గడిచిన ఐదేళ్లు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుకు కారణమైన చంద్రబాబు కేవలం తమ సామాజిక వర్గానికి లబ్ధి చేయకురా డానికే నని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ద్రోహులను ఓటు హక్కుతో సమాధానం చెప్పాలని కోరారు.రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబు రావు మాట్లాడుతూ, గత ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి నేత మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఐదేళ్లపాటు ప్రజా సమస్యలను విస్మరించి తన సొంత ప్రయోజనాలు చూసుకున్నారని, అయితే స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓటమిపాలైన కెకె రాజు అధైర్యం చెందకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారిలో ఒక రయ్యారన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ విజయం చేకూరా విధంగా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు సర్వ మతాల మత బోధకుల ప్రార్థన నడుమ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా పలువురు ముస్లిం సోదరులు కెకె రాజు సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు, బాణాల శ్రీనివాసరావు, జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, 53 వార్డ్ కార్పొరేటర్ బర్కత్ ఆలీ, అధ్యక్షుడు గుజ్జు వెంకట రెడ్డి, కార్పొరేటర్లు సారిపిల్లి గోవింద్, రెయ్యి వెంకటరమణ, కె వి యన్ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబును

# కలిసిన నాగాబత్తుల శాంత కుమారి



**అమలాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):** వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్లు ఎదుర్కొంటున్న సమస్యలపై శాంత కుమారి చంద్రబాబుకు వివరించారు. ప్రజాగళం ఎన్నికల కార్యక్రమానికి అంబాజీపేట వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు పంచాయతీల సమస్యలను వివరించారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ బకాయిలు ఉన్న కారణంతో పంచాయతీ విద్యుత్ సరఫరాను నిలిపివేశారని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ చేసేందుకు ఇబ్బందిగా మారిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్తను డంపింగ్ చేసేందుకు స్థలాలను మంజూరు చేయాలని కోరారు. అలాగే సర్పంచులకు ఇచ్చే నిధులు విధులు తదితర అంశాలపై ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని చంద్రబాబును కోరారు. వైసీపీ ప్రభుత్వంలో సర్పంచులు ఉత్సవ విగ్రహాల మిగిలిపోయారని చంద్రబాబుకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు సర్పంచ్లంతా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అమలాపురం పార్లమెంటరీ కూటమి అభ్యర్థి గంటి హరీష్ మధుర్, టిడిపి పి గన్నవరం నియోజకవర్గ కో కన్వీనర్ నామన రాంబాబు సర్పంచ్ ల సంఘం నాయకులు, బొబ్బ ప్రభాత్,జల్లి బాలరాజు, కోటిపల్లి రత్నమాల, అడబాల తాత కాపు, సలాది బుచ్చి రాజు, మేడిది దుర్గా ప్రసాద్, టిడిపి నాయకులు నాగాబత్తుల వెంకట సుబ్బారావు తదితరులున్నారు.

## జోగేశ్వరరావు

# గెలుపునకు కృషి చేయండి

### చంద్రబాబు పిలుపు

### మండపేట టిడిపి టికెట్ గందరగోళంపై క్లారిటీ



**అమలాపురం.ఏప్రిల్ 12. (ఆంధ్రపత్రిక):** మండపేట నియోజవర్గంలో టిడిపి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావును మారుస్తున్నారన్న ప్రచారం ఓ పక్షం రోజులుగా సోషల్ మీడియాలో హల్చల్ చేస్తుంది. ఈ నేపథ్యంలో అమలాపురంలోని కిమ్స్‌లో టిడిపి అధినేత చంద్రబాబు వద్దకు జనసేన మండపేట నియోజవర్గ ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ, మండపేట టిడిపి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావులు శుక్రవారం వెళ్లారు. అక్కడ వారిద్దరితో చంద్రబాబు భేటీ అయ్యారు. అనంతరం మండపేట నుండి నాలుగోసారి మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అసెంబ్లీకి పోటీ చేస్తున్నారని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనిపై పూర్తి క్లారిటీని అటు పార్టీ వర్గాలకు ఇటు ప్రజలకు చంద్రబాబు ఇచ్చారు. దీంతో ఈనెల 20న వేగుళ్ళ జోగేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేయడానికి పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారని సమాచారం. అమలాపురం కిమ్స్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మండపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మండపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి అభ్యర్థి వేగుళ్ళ జోగేశ్వరరావు గెలుపుకు అన్ని విధాలా కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. వేగుళ్ళ లీలాకృష్ణ కు ఎన్నికలు అనంతరం సముచిత స్థానం అందించే బాధ్యత తనదని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల బాధ్యతలను జనసేనపార్టీ నేత వేగుళ్ళ లీలాకృష్ణకు అప్పగిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా, ఎన్నికల్లో ఇరు పార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని లీలాకృష్ణకు చెప్పారు.

# ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలి

### మలసాల భరత్ కుమార్ సుడిగాలి పర్యటన



**అనకాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ అనకాపల్లి మండలం, గొలగం పంచాయతీ, ఎల్లారమ్మ కాలనీ, గొలగం కాలనీ, శంకరం గ్రామం, బట్లపూడి గ్రామంలో గల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారిని మర్యాదపురం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మలసాల కుమార్ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వైస్ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి ఎంపీపీ గొర్ల సూరిబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు నోట్ల శ్రీనివాసరావు, గొలగం సర్పంచ్ చలపారెడ్డి నాగ నర్సింగరావు, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామ కృష్ణ, బట్టలపూడి సర్పంచ్ గొంతిన సజావతి, మింది అచ్యుత్, పిల్లల నాగేశ్వరరావు, బొడ్డేడ రామ చంద్రరావు, చందక నాగేశ్వరరావు, చూడు చంద్రమోహన్, పొలమరిశెట్టి గంగాధర్, చందన నూకేష్, ఎంపీటీసీ మంత్రి సత్తిబాబు, వైస్ సర్పంచ్ గుడాల తాతబాబు, బోండా సూరిబాబు, మూర్తి, అన్నవరం శ్రీను, బొండా నాగు, ప సుపులేటి సన్యాసిరావు, పప్పల ఆదినారాయణ, గున్నూరు రామప్పరావు, వైస్ సర్పంచ్ దొడ్డి నాగేశ్వరరావు, ముమ్మిన అప్పల నాయుడు, ముమ్మినా గణేష్, నోట్ల చంద్రశేఖర్, పందిరి సూరిబాబు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో

# ఈవీఎంల ర్యాండమైజేషన్



**విశాఖపట్టణం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించనున్న ఈవీఎంలకూజకీయ పార్టీల సమక్షంలో తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. నిబంధనలను అనుసరించి ఆయా నియోజకవర్గాలకు అవసరమైన ఈవీఎంలను కేటాయించారు. జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఆధ్వర్యంలో చినగదిలిలోని ఈవీఎం గోదాముల వద్ద డిజిటల్ విధానంలో జరిగింది. ఈ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటిస్తూ ఆయా నియోజవకర్గాలకు అవసరమైన ఈవీఎంలను కేటాయించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఈవీఎం గోదాములను తనిఖీ చేశారు. అధికారులకు, సిబ్బందికి భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్, భీమిలి, గాజువాక ఆర్.వో.లు భాస్కరరెడ్డి, లక్ష్మారెడ్డి, ఎన్నికల సెల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను

# పరామర్శించిన కొణతాల



**అనకాపల్లి, ఏప్రిల్ 13 (ఆంధ్రపత్రిక):** బయ్యవరం హెరిటేజ్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి అనకాపల్లి ఉషా ప్రైమ్ హాస్పిటల్ మరియు ఎన్టీఆర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అనకాపల్లి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ పరామర్శించారు. ఇటువంటి ప్రమాదం జరగడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ క్షత గాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఎటువంటి సహాయం కావాలన్నా కూటమి పార్టీ తరపున తరపున ముందుంటామని క్షతగాత్రులకు హామీ ఇచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆదిత్య జయ కేతనం



GATHA YOGITHA T.NO. 2407116307 | NALLAMILLI SAVITHA H.T.NO. 2408122621 | BHAVANA ANJALI H.T.NO. 2408118765 | M.V. SUJITHA H.T.NO. 2410122828 | P. ASHI SAI SWI H.T.NO. 2410117275 | M. BINDU MADHURI H.T.NO. 2410110800 | M. V. SURYA ANIRUDI H.T.NO. 2410113646

P.B.V.L. SUHRUDHI H.T.NO. 2407115613 | N.V.SRI VARSHINI H.T.NO-2409122714 | VENDRA SRUJANA H.T.NO-2410127075 | G. MAHESWARI H.T.NO. 2407110060 | K. ANJANA DEVI H.T.NO. 2407111406 | V V L SANTOSHI H.T.NO. 2409119610 | A. GEETHA SOWMYA H.T.NO. 2407218136 | BALLA SOWMYA H.T.NO. 2409212760



S S SUDARSANA SEKHAR KOLLURU_H.T-

**కాకినాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో ఆదిత్య జూనియర్ కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులై జయకేతనాన్ని ఎగరవేసినట్లు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో జే యోగిత, ఎం సవిత, బి.అంజలి, ఎంవి సుజిత సాయిశ్రీ, ఎం బిందు మాధవి, ఎంఈఎస్ అనిరుద్ 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానం దక్కించుకున్నారని అలాగే 464 మార్కులను 20 మంది విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. బైపీసీ విభాగంలో ఎస్పిబి వెంకట లలిత 440 మార్కులు గాను 435 మార్కులు సాధించారు. అలాగే 440 మార్కులను ఒకరు, 43 మార్కులను ముగ్గురు, 432 మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారన్నారు. ఇంటర్లో ఆదిత్య ఈ విజయాలు మరోసారి రుజువు చేశాయని శేషారెడ్డి చెప్పారు. ఇంటర్ ఫలితాల్లో ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థలు తరఫున శుభాకాంక్షలు అందజేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల విశేష ఫలితాలను సాధించడంలో కృషిచేసిన ఆదిత్య కార్యదర్శి ఎన్కే దీపక్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎన్ సతీష్ రెడ్డి, జూనియర్ కాలేజ్ కోఆర్డినేటర్ కె లక్ష్మీ కుమార్, డైరెక్టర్లు ఎస్వి రాఘవరెడ్డి, ఎస్వీ గంగిరెడ్డి, ఐఐటి ప్రిన్సిపాల్ జే మోయినా ఇతర అధ్యాపకులను శేషారెడ్డి అభినందించారు.

## జూనియర్ ఇంటర్లో

# జిల్లా ఫస్ట్ సాధించిన శ్రీ ఆగస్త్య విద్యార్థిని




**కాకినాడ, ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):** ఏపీ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో కాకినాడ శ్రీ ఆగస్త్య జూనియర్ కాలేజీ విద్యార్థిని కే ఛాయ చరిష్మా జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిందని శ్రీ అగస్త్య విద్యాసంస్థల కార్యదర్శి దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) తెలిపారు. అలాగే తాము ప్రభుత్వ గుర్తింపు పొందిన మొదటి ఏడాదిలోనే జిల్లాలో మొదటి స్థానం సాధించడం ఎంతో ఆనందమని చెప్పారు. తమ కళాశాలలో చదివే విద్యార్థులు మరింత మంది ఉత్తీర్ణులైనట్లు వెల్లడించారు. జూనియర్ ఇంటర్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులు ఛాయా చరిష్మ సాధించిందని దీనికి కారణమైన అధ్యాపకులను, సిబ్బందిని నాగేశ్వరరావు అభినందించారు.

# మళ్లీ అధికారంలోకి రాబోయేది వైసీపీనే

## కోరుకొండలో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఎన్నికల ప్రచారం



**కోరుకొండ,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఎన్నికల ప్రచారంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుసుకుని రాబోయే ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. శుక్రవారం కోరుకొండలో పలువురు ముఖ్య నేతలను కలుసుకుని తన విజయానికి సహకరించాలని కోరారు.
ఈసందర్భంగా జక్కంపూడి రాజా మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో మీరు అందించిన మద్దతుతోనే భారీ మెజార్టీతో గెలుపొందానని గుర్తుచేశారు. ఈసారి కూడా అంతకుమించిన మెజార్టీతో విజయాన్ని అందించడానికి తనకు సహకరించాలని అభ్యర్థించారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ అవినీతి రహిత పాలన అన్ని సమఉజ్జీవులుగా నడుస్తున్నాయంటే అందుకు ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాజానగరం నియోజకవర్గంలో 1,773 కోట్ల రూపాయలతో అభివృ ద్ధి పనులు చేపట్టగా, 1,377 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకా లు అమలు చేసినట్లు ఎమ్మెల్యే రాజా వివరించారు.
రాజానగరం నియోజకవర్గంలో ఏ ప్రాంతానికి వెళ్లిన సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన పట్ల నీరాజనాలు పలుకుతున్నారని మళ్లీ తప్పకుండా ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 175 నియోజక వర్గాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శరవేగంగా జరుగుతున్న
## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

**మొగల్తూరు.ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ గ్రామం పావురాల వారి మేరకు నందు శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నూతన ఆలయ నిర్మాణం ఆలయ కమిటీ సభ్యులు పరిరక్షణలో శరవేగంగా జరుగుతోంది. కే.పీ. పాలెం పావురాల వారి మెరకకు చెందిన కీర్తిశేషులు బెల్లపు కొండ వెంకన్న గారు సూరమ్మ కుమారుడైన బెల్లపు కొండ నారాయణరావు గారు కీర్తిశేషులు కనకదుర్గ గార్ల కుమారులు ప్రస్తుత కె.పి పాలెం నార్త్ గ్రామ ఉపసర్పంచ్ బెల్లపుకొండ వెంకట సూర్యనారాయణ(నాని)–మాధవి, మరియు బెల్లపు కొండ రాజేశ్వరరావు–పద్మజ కుటుంబ సభ్యులు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణానికి మరియు ఆలయంలో విగ్రహాలకు రూ 3 లక్షల 69 వేల 999/లు చందా అందజేయడం జరిగినదని కమిటీ సభ్యులు విలేకరులకు తెలిపారు.

### జోగేష్ కళ్ళజోడు
## తీసుకున్న పవన్ కళ్యాణ్



**అంబాజీపేట,ఏప్రిల్ 12. (ఆంధ్రపత్రిక):**అంబాజీపేటలో గురువారం సాయంత్రం జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఆశక్తికర అంశం ఒకటి చోటుచేసుకుంది. ప్రజాగళం బహిరంగసభలో టిడిపి జాతీయ అద్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్,ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ బాలయోగి,ఎంఎల్ఏ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ తదితరులు వారాహి వాహనంపై కి చేరుకున్నారు. ముందుగా సభకు చేరుకున్న అశేష ప్రజలకు ఇద్దరు నాయకులు అభివాదం చేసారు.అనంతరం చంద్రబాబు నాయుడు మొదటిగా ప్రసంగం ప్రారంభించారు. ఈలోపు పవన్ కళ్యాణ్ తన ప్రసంగ పత్రాలు పరిశీలించేందుకు ప్రయత్నించగా అప్పుడు తాను తన కళ్ళజోడు మర్చిపోయిన విషయం గమనించారు.తన ప్రత్యేక సిబ్బందిని అడిగినా వారు మౌనం వహించారు. అప్పుడు అక్కడే వారాహి వాహనం వద్ద ఉన్న టిడిపి లీగల్ సెల్ అధ్యక్షుడు బడుగు భాస్కర్ జోగేష్ కళ్ళజోడు ఇవ్వాల్సిందిగా కోరారు. వెంటనే జోగేష్ కళ్ళజోడు ఇచ్చారు.ఆ కళ్ళజోడు పెట్టుకుని పరిశీలించిన పవన్ తన సైట్ కి తగినట్లే కళ్ళద్దాల పవర్ ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. అంబాజీపేట ,అనంతరం అమలాపురం లలో జరిగిన బహిరంగ సభలలో ఆ కళ్ళజోడునే పవన్ కళ్యాణ్ వినియోగించారు. తన కళ్ళజోడు పవన్ కళ్యాణ్ వినియోగించటం పట్ల జోగేష్ అమితానందం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ తనయుడు అత్యుత్తమ ప్రతిభ
### ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం



**గోకవరం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ఇంటర్ ఫలితాల్లో గోకవరం మండలం గాదెలపాలెం గ్రామ సర్పంచ్ కమ్మిల అచ్చిబాబు తనయుడు శివగంగాధర్ హనీష్ 978 మార్కులు సాధించి ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గత ఏడాది మొదటి సంవత్సరంలో 470కి 463 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. కాతేరు తిరుమల కళాశాలలో ఇంటర్ చదివారు. ఈసందర్భంగా ప్రతిభ చూపిన శివ గంగాధర్ హనీష్‌ను తల్లిదండ్రులు గ్రామ సర్పంచ్ కమ్మిల అచ్చిబాబు దంపతులు, పలువురు గ్రామస్థులు, గోకవరం మండలంలో ప్రజాప్రతినిధులు అభినందించారు.

### బానాదిలో 18 మంది
## వాలంటీర్లు రాజీనామా



**వేపాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**మండలంలోని బానాది పంచాయతి పరిధిలోని 18మంది గ్రామ వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం తమ రాజీనామా పత్రాలను పంచాయతి కార్యదర్శి ప్రభుదాస్ కు అందజేశారు. ఈ సంధర్భంగా గ్రామ వాలంటీర్లు అందరూ మాట్లడుతూ ప్రజా రంజక పాలన సాగిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు తామంతా కంకణబద్ధులై పనిచేసేందుకే రాజీనామా చేసినట్లు చెప్పారు.

## ఘనంగా జరిగిన శ్రీరాముల వారి కళ్యాణం



**నరసాపురం/మొగల్తూరు,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ.పాలెం నార్త్ గ్రామం నంబులవారి మేరకు నందు వేంచేసియున్న శ్రీ రామాలయం నందు శుక్రవారం ఉదయం ఘనంగా నూతన విగ్రహ ప్రతిష్ట మరియు స్వామివారి కళ్యాణం గ్రామ పెద్దలు నంబుల పెద్దిరాజు, నిమ్మనమోసే, కడియం వెంకటేశ్వరరావు, దోసుల వెంకట్రావు, అడబాల శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముక్కు దుర్గారావు–సీతా మహాలక్ష్మి దంపతులు, ఆలయంలో విగ్రహాలు, రాయపురెడ్డి వెంకటేశ్వరరావు–లక్ష్మీ భవాని దంపతులు స్వామివారి ఆలయంలో ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్వామివారి ఆలయం నందు ప్రముఖ సిద్ధాంతి పెద్దింటి అనిల్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ గణపతి హెూమం శాంతి కళ్యాణం గ్రామానికి చెందిన ముక్కు దుర్గారావు–మహాలక్ష్మి, రాయపురెడ్డి వెంకటేశ్వరరావు–లక్ష్మీ భవాని, నంబుల నరసింహారావు–చల్లాలమ్మ, నంబుల నాగరాజు–కొండాలమ్మ, భాగవతుల నాగ వెంకట సత్యనారాయణ–మీనా దంపతులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆలయ ఆవరణలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు తగిన పర్యవేక్షణ నిర్వహించారు

## మాజీ ఎమ్మెల్యే బండారుకు చంద్రబాబు నుండి పిలుపు



**నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడుని అమలాపురంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాధవ నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను అధినేతకు వివరించానని అన్నారు. ప్రస్తుత పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారని అన్నారు. పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలా షులతో సమావేశం నిర్వహించి తన రాజకీయ ప్రణాళిక మరో రెండు రోజుల్లో ప్రకటిస్తానని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలిపారు.ఆయన వెంట మాజీ జెడ్పిటిసి కుక్కల మీరయ్య వున్నారు.

## జగన్‌కు అండగా నిలవడం కోసమే రాజీనామాలు

### వాలంటీర్లపై చంద్రబాబుది కపట ప్రేమ



**కోరుకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**నిరుద్యోగులుగా ఉన్న తమను గుర్తించి వాలంటీర్లగా నియమించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని ఉద్దేశంతోనే వాలంటీర్లు రాజీనామాలు చేస్తున్నామని, ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చూపిస్తున్నది కపట ప్రేమ మాత్రమేనని వాలంటీర్లు స్పష్టం చేశారు. కోరుకొండ మండల పరిధిలోని గరగలంపాలెం, బొల్లెద్దుపాలెం, రాజవరం, కణుకూరు, నిడిగట్ల, గుమ్ములూరు తదితర గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు సమర్పించారు. శుక్రవారం కోరుకొండ మండల పరిషత్ కార్యాలయాన్ని చేరుకుని మండల పరిషత్ పరిపాలన అధికారికి రాజీనామాలు సమర్పించారు. ఈ సందర్భంగా గరగలంపాలెం గ్రామానికి చెందిన వాలంటీర్ మాట్లాడుతూ, వాలంటీర్ వ్యవస్థ తీసుకువచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా పారదర్శంగా అందించే విధానాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విజయవంతంగా నిర్వహించారని తెలియజేశారు. వాలంటీర్ వ్యవస్థపై మొదట్లో తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసిన వారే ఇప్పుడు తాము అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు గౌరవ వేతనం అందిస్తాము, వ్యవస్థ కొనసాగుతుందని నిప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరి వల్ల పేద ప్రజలకు న్యాయం జరిగిందో, మంచి జరిగిందో ప్రజలే ఆలోచించుకోవాలని, వైయస్ జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత తామంతా వాలంటీర్లుగా మరల బాధ్యతలు స్వీకరిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సేవలందిస్తామని తెలియజేశారు. అందుకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయానికి తాము సేవలందిస్తామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పొన్నాడపై వచ్చిన ఆరోపణలు సవాల్‌గా స్వీకరించాలి

### టిడిపి అధికార ప్రతినిధి మోకాలి



**ముమ్మిడివరం. ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అవినీతికి అభివృద్ధికి జరిగే యుద్ధమే ముమ్మిడివరం నియోజకవర్గం ఎన్నికలని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా మహాత్మా ఆనంద్ సాగర్ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మోక మాట్లాడుతూ ఇటీవల ప్రస్తుత ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ తమ నాయకుడు దాట్ల బుచ్చిబాబును ఏక వచనంతో మాట్లాడారని బుచ్చిబాబుని విమర్శించే హక్కు ఆయనకు లేదన్నారు. దాట్ల బుచ్చిబాబు తన ఇంటికి ఏదో రోడ్డు వేసుకున్నారని, డ్రైన్లు కట్టుకున్నారని విమర్శించిన ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ కు అది అభివృద్ధి కాదా అని, మీ ఇళ్లకు కూడా రోడ్లు వేయించుకున్నారు కదా అన్నారు. ఆయిల్ కంపెనీలు గురించి మాట్లాడితే, ఆ కంపెనీ నుండి చీకటి ఒప్పందం చేసుకున్నారని అడిగితే తన సామాజిక వర్గం మత్స్యకారుల పేరు చెప్పి వారి పొట్ట కొట్టి అన్యాయం చేస్తే అది అభివృద్ధి అంటారా అని ఆనంద్ సాగర్ ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో నీ అవినీతి బాగోతన్ని తెలుగుదేశం పార్టీ బయటపడుతుందని ఇది ట్రైలర్ మాత్రమే అన్నారు. తన సొంత సామాజిక వర్గానికి చెందిన ఒక సామాజిక కార్యకర్త ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్‌పై ఏడు పేజీలు ఆరోపణలన్నింటినీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ సవాల్‌గా స్వీకరించాలని ఆనంద్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వన్నాడు సతీష్ కుమార్ ఆయనకు వచ్చిన అవినీతి ఆరోపణలు నిజం కాదని కాలభైరవుడు సాక్షిగా దీపం ఆర్పి ప్రమాణం చేయాలని ఆనంద్ సాగర్ డిమాండ్ చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై వేరొకరి చేత మాట్లాడించడం తాము ఒప్పుకోమన్నారు. లేనిపక్షంలో ఈ నియోజకవర్గంలో వారికి ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు ఉండదన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గంలో సతీష్ కుమార్ ఐదేళ్ల లో చేసిన అభివృద్ధిని ప్రజలకు పత్రికా ముఖంగా తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. దాట్ల సుబ్బరాజు ఎమ్మెల్యేగా ఉండగా 18వేల కోట్లు నిధులతో అభివృద్ధి చేశారని, మరో 18 కోట్లు సీఎం రిలీఫ్ నుండి ఫండ్ తీసుకురావడం జరిగిందన్నారు. మీపై వచ్చిన ఆరోపణ ఉన్నట్లుకి సాక్షాదారాలు మా దగ్గర ఉన్నాయని త్వరలోనే మీ యొక్క అవినీతి చిట్టాను ఒక్కొకటిగా బయటికి తీస్తామన్నారు. ఐ.పోలవరంలో 2019లో శంకు స్థాపన చేసిన రైతు భరోసా కేంద్రాన్ని ఎందుకు నిలిపివే శారని, పెదమడుగు గ్రామంలో గ్రామ సచివాల నిర్మాణం ఎందు కు నిలిపేశారని ఆయన ప్రశ్నిం చారు. మీ సొంత సామా జిక వర్గాన్ని చెందిన వ్యక్తి తీసుకొచ్చిన ఆరోపణలపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. లేకపోతే ఈ నియోజ కవర్గంలో నైతిక హక్కు సతీష్ కుమార్‌కు ఉంటుందని మోకా ఆనంద సాగర్ అన్నారు.

## ప్రతీ మనిషికి బ్రతికే హక్కు ఉందని చెప్పే లిమెర్సీ కిల్లింగ్



**కాకినాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**దేశంలో జన్మించిన ప్రతీ మనిషికి భారత రాజ్యాంగంలోని నిబంధన 21 ప్రకారం బ్రతికే హక్కు ఉందని తెలియజేసే కథా సారాంశంతో మెర్సీ కిల్లింగ్ అనే చిత్రాన్ని రూపొందించారు. ఈ చిత్రాన్ని కాకినాడలోని మల్టీప్లెక్స్ థియేటర్లలో నిర్మాతలు, కొందరు నటీనటులు తిలకించారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మెర్సీ కిల్లింగ్ చిత్రం పలు థియేటర్లో విడుదలైంది. ఈ చిత్రాన్ని కాకినాడ, ఉప్పాడ వంటి ప్రాంతాలలో చిత్రీకరించారు. కాకినాడ నగరానికి చెందిన సిద్ధార్థ హరియాల, మాధవి తాళాబత్తుల నిర్మించగా పార్వతీశం, ఐశ్వర్య ఉల్లింగల, హారిక పెద్దాడ, సాయికుమార్, శేషులు ప్రధాన పాత్రలో నటించారు. సాయి సిద్ధార్థ మూవీ మేకర్స్ బ్యానర్పై ఈ చిత్రం నిర్మించగా ఎస్ వెంకటరమణ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా లైనింగ్ ప్రొడ్యూసర్ పఠాన్ వలీ ఖాన్, శివకోటి బాబీలు మాట్లాడుతూ దేశంలో ప్రతీ మనిషికి బ్రతికే హక్కు ఉందనే అనాధ బాలిక కథాంశంతో సమాజంలో గౌరవంగా బతకాలని, చనిపోయినా అదే గౌరవం కలిగి ఉండాలనే కథతో ఈ చిత్రం నిర్మించినట్లు చెప్పారు. కాకినాడ పరిసర ప్రాంతాలకు చెందిన నటులను ఇందులో అవకాశం కల్పించామని అందువల్ల ఈ చిత్రం చూసిన ప్రేక్షకుల నుంచి చాలా మంచి స్పందన లభిస్తుందని పఠాన్ వలీఖాన్ తెలిపారు.

## అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

- జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి



**సీతానగరం,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ముగ్గళ్ళ అంబేద్కర్ సెంటర్ నందు జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు మట్టాడి వెంకటరమణ విలేకరులకు తెలియజేస్తూ ఈ నెల 14న జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల వారికి, పార్టీలకతీతంగా దళిత నాయకులకు, మేధావులకు, విద్యా వంతులకు, అంబేద్కర్ యూత్ సంఘాలకు, యువకులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బొబ్బిల్లంక బ్రిడ్జి వద్ద నుండి సీతానగరం మండల వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వెంకట రమణ అన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా ఎయిమ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాష్ట్ర అడిషనల్ డిజిపి పివి సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి మొదట బొబ్బిల్లంక నందు ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. అలాగే ఈ ర్యాలీలో ఎక్స్ ఆర్మీ మరియు సీనియర్ దళిత నాయకులు దాసి వెంకటరావు పాల్గొంటున్నారని అన్నారు. ఈ ర్యాలీలోనే భాగంగా సీతానగరం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే సీతానగరం మండల కేంద్రం నందు అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి పుట్టినరోజు వేడుకను జరపడం జరుగుతుందని అన్నారు. ర్యాలీ అనంతరం మధ్యాహ్నం అంబేద్కర్ సెంటర్ నందు దాసి వెంకటరావు ఆర్థిక సహకారంతో భోజన ఏర్పాట్లు చేయడం జరిగిందని వెంకటరమణ అన్నారు.

### ప్రశాంత వాతావరణంలో
## ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి



**రావికమతం,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తకోట ఎస్సై లక్ష్మణరావు కోరారు.కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో కల్యాణపులోవ గ్రామంలో గ్రామస్థులతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామంలో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవన్నారు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పలువురిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఇఈ దృశ్య ఎన్నికల సమయంలో గొడవలు, అల్లర్లకు పాల్పడడం చేయకుండా ప్రశాంత్ వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలకు
## ధీటుగా ఏపీ మోడల్ స్కూల్

**మొదటి సంవత్సరం 84.5%, ద్వితీయ సంవత్సరం 89.10%**

**కొత్తకోట కళాశాల మొదటి సంవత్సరం 35.47%,ద్వితీయ సంవత్సరం 72.37%, ఉత్తీర్ణత.**

**రావికమతం. ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ఈఏడాది ఇంటర్ మీడియట్ పరీక్షఫలితాలలో కొత్తకోట కళాశాల విద్యార్థులు జనరల్ విభాగంలో మెదటి సంవత్సరం 35.47,ద్వితీయ సంవత్సరం 72.37% ఒకేషనల్ విభాగంలో మొదటి సంవత్సరం 32.14%రెండో సంవత్సరం 56.52%అలాగే మరుపాక మోడల్ స్కూల్ విద్యార్థులు మొదటి సంవత్సరం84.5, ద్వితీయ సంవత్సరం 89.10ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్ సత్యవతి, సత్య సునీల్ తెలిపారు. కొత్తకోట కళాశాలలో మొదటిసంవత్సరం 121 మంది విద్యార్థులకు 43మంది, ఒకేషనల్‌లో 28మందికి 09మంది ఉత్తీర్ణత సాధించగా అధికంగా ఎంపీసీ విభాగంలో రవిచంద్ర 382,హెచ్ ఈసి విభాగంలో హారిక427, బైపీసీలో ప్రవళిక 352, ఒకేషనల్ విభాగంలో శ్రీను 452మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు.అలాగే ఏపీ మోడల్ స్కూల్ లో ఎంపీసీ విభాగంలో 461, బైపీసీ విభాగం లో 414, సిఈసి లో 474మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సరం కొత్తకోట కళాశాలలో 76మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 55మంది విద్యార్థులు ఒకేషనల్ విభాగంలో 23మందికి 13మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ లో హారిక 910, బైపీసీలో పద్మశ్రీ 913,సి ఈసి లో పాండు 826, ఒకేషనల్ లోలక్ష్మి భార్గవి 875మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారు. అలాగే మరుపాక మోడల్ స్కూల్ లో ద్వితీయ సంవత్సరం 101మంది విద్యార్థులకు 90మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో ఎంపీసీ విభాగంలో 947, బైపీసీలో 932, సిఈసిలో 826, ఎంఈసిలో 600మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారు. అధ్యాపకులుప్రతి రోజు ప్రత్యేక తరగతులు పెట్టి విద్యార్థులకు మరింత అర్థమయ్యేలా బోదించడంతో ఇంత మంచి ఫలితాలు సాదించామని ప్రిన్సిపాల్ తెలిపారు.

### ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా
## జాగ్రత్తలు తీసుకోవాలి

### బొద్దాం పి.హెచ్.సి వైద్యాధికారిణి రమాదేవి



**వేపాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ఉపాధి హామీ పథకం కూలీలు వడదెబ్బ కు గురుకాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని బొద్దాం పిహెచ్సి వైద్యాధికారిణి రమాదేవి శుక్రవారం ఉపాధి కూలీలకు పలు సూచనలను అందించారు. మండలంలోని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వసి, తిమిడి గ్రామాలలోని అమ్మ చెరువులో ఉపాధి పనులను నిర్వహిస్తున్న ఉపాధి కూలీలకు వైద్యాధికారిని రమాదేవి వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన పలు సూచనలను,జాగ్రత్తలను తెలియజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారిని రమాదేవి ఉపాధి కూలీలతో మాట్లాడుతూ తీవ్రమైన ఉష్ణోగ్రత ఉండే సమయంలో ఆరుబయట ఎక్కువగా తిరగరాదని,రోడ్లపై అమ్మే కలుషితమైన ఆహార పదార్థాలను తీసుకోరాదని, తాజాగా ఉండే కూరగాయలని ఆహారంగా తీసుకోవాలని తెలిపారు.అలాగే ఎండలు ఎక్కువగా ఉండడంతో మద్యం సేవించరాదని,మంచినీళ్లు పళ్ళ రసాలు,కొబ్బరి నీళ్లు,మజ్జిగ వంటి ద్రవపదార్థాలను తీసుకోవాలన్నారు.రోజుకు సుమారు 15గ్లాసుల మంచినీళ్లు తాగాలన్నారు.అదేవిధంగా ఎండలు ఎక్కువగా ఉండే సమయంలో ఇంటి వద్దనే ఉండాలని,అత్యవసర సమయంలో బయటకు వెళ్ళవలసి వస్తే గొడుగు లేదా టోపీ వంటి పరికరాలను ఉపయోగించి బయటికి వెళ్లాలన్నారు.అలాగే వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ఉండే ప్రదేశానికి చేర్చాలని,చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరమంతా తుడవాలన్నారు.అలాగే చల్లని గాలి తగిలే విధంగా చూడాలని తెలిపారు.అదేవిధంగా ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆర్ఎస్ ద్రావణం తాగించాలన్నారు.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితికి చేరిన వ్యక్తికి నీళ్లు తాగించరాదని,వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్సీకి తరలించాలన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది హెచ్.ఎస్ పి. మూర్తి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిలిస్తే పలికే వ్యక్తి ఎమ్మెల్యే 'వాసుపల్లి'

గొర్రె పిల్లను బహుకరించిన వైసీపీ అభిమాని

31వ వార్డు ప్రచారంలో ఎంపీ అభ్యర్థి ఘూన్సీ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**నిరంతర ప్రజా సేవకుడు, పిలిస్తే పలికే నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ అని, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ ఉన్నారు . జీవీఎంసీ 31వ వార్డు పార్టీ అధ్యక్షుడు బాపూ ఆనంద్, జేసీఎస్ అధ్యక్షుడు రామానంద్ ఆధ్వర్యం లో శుక్రవారం రోడ్ షో జరిగింది. సర్వమత ప్రార్థనలతో మహిళ లు గుమ్మడి కాయల దిష్టి తీశారు. అనంతరం ప్రచార రథం కదిలింది. నేతల్ని గజమాలతో అభ్యర్థుల్ని సత్కరించారు. అనంతరం సెంటర్ పాయింట్ హెూటల్ నుంచి ర్యాలీగా బయల్దేరి లలితా కాలనీ, శెట్టి బలిజ సంఘం వీధి, గొల్లలపాలెం, ఆర్టీ క్లబ్, ఉమెన్స్ కాలేజ్ రోడ్డు, అంబేద్కర్ సర్కిల్, డాబాగార్డెన్స్ మెయిన్ రోడ్, సరస్వతి పార్కు, మాధవ స్ట్రీట్, భాను వీధి, టూ టౌన్ రోడ్, కృష్ణ గార్డెన్స్ రామాలయం వద్ద ముగించారు. అనంతరం ఝాన్సీ మాట్లాడుతూ, తన బాల్యమంతా డాబాగార్డెన్స్‌లోనే గడిరచిందన్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మాట్లాడుతూ, పండగలో పగటి వేషగాళ్లులా వస్తున్న ప్రతిపక్షాల కూటమిని నమ్మొద్దన్నారు. వాసుపల్లి మాట్లాడుతూ, దక్షిణ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు జగన్ వెంటే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ఝాన్సీని గెలిపించాలని అభ్యర్థించారు. గొల్లలపాలెంలో వైసీపీ అభిమాని గణేష్ కుమార్‌కు గొర్రె పిల్లను బహూకరించారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, మాజీ ఎమ్మెల్యే త్కెనాల విజయ్ కుమార్, దక్షిణ పరిశీల కులు ద్రోణంరాజు శ్రీవాత్సవ్, 31వ వార్డు సీనియర్ నాయకులు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ మధుసూదన్ రావు, జూపిటర్ హెూండా అధినేత ఎల్లపు రఘురాం తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియ విజయం చేయాలి

- ఆర్వో అంబారిస్

**నరసాపురం,ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):**సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిఓలు, ఏపీఓలను ఆదేశించిన ఆర్డీవో, నరసాపురం నియోజకవర్గ ఆర్వో డా.యం అచ్యుత అంబరీష్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక వైయన్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం నరసాపురం, మొగల్తూరు మండలాలకు సంబంధించి పిఓలు, ఏపీవోలకు శిక్షణా తరగతుల ఆర్థిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులకు ఎన్నికల ప్రక్రియ పై ఈవీఎం, వివి ప్యాడ్స్, హ్యాండు బుక్కు, మ్యాన్యువల్ పై ఆర్డీవో శిక్షణ ఇచ్చారు. మాక్ పోల్ నిర్వహణ తదితర అంశాలను విపులంగా వివరించారు. పోలింగు విషయాలకు సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరి పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన పుస్తకములను బాగా చదువుకుని ఏమైనా సందేహాలు ఉంటే వెనువెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగు సమయములో ప్రభుత్వ అధికారులు ఇచ్చిన ఆహారము, మంచినీరు,అల్పాహారం మాత్రమే తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు సంబంధించిన వ్యక్తులు ఇచ్చిన వస్తువులు, ఆహార పదార్ధములు గాని ఏ విధమైనవి తీసుకోకూడదని ఆదేశించారు. పోలింగు కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికల అధికారులు,సిబ్బందిసమన్వయంతో పనిచేసి ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దారు యన్. యస్.యస్. ప్రసాదు, మున్సిపల్ కమీషనరు డా. కె.వెంకటేశ్వర రావు, యంపిడివోలు వి.రామారావు, ఉండు బాబ్జి రాజు, ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరికలు



**అమలాపురం.ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** అమలాపురం అసెంబ్లీ నియోజక వర్గంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో నియోజకవర్గ ఎన్‌డిఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు, పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్‌ల ఆధ్వర్యంలో వైసిపి నుండి పలువురు తెలుగుదేశం పార్టీలో చేరినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు తెలిపారు. చంద్రబాబు టిడిపి కండువాలు కప్పు పార్టీ లోకి వారిని ఆహ్వానించారన్నారు.

పార్టీలో చేరిన వారిలో నల్లమిల్లి సర్పంచ్ గోకరకొండ వాసు, నల్లమిల్లి ఉపసర్పంచ్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు విప్పర్తి దుర్గ వెంకట రమణ, బండారులంక సర్పంచ్ పెనుమాల సునీత, విసలవిల్లి ఎంపిటిసి సలాది సురేఖ, అమలాపురం పట్టణం నుండి వైసిపి సీనియర్ నాయకుల కుప్పాల సత్తిబాబు, కొమరిగిపట్నం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు గునిశెట్టి రోహిణి కుమార్, చల్లపల్లి గ్రామానికి పోలిశెట్టి వెంకట కృష్ణారావు (కిట్టయ్య), చల్లపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది కాట్రు ఆనందరావు, విశ్వబ్రాహ్మిన్ నాయకులు చేబ్రోలు చంద్రశేఖర్, వీరిని శేషుబాబు ఇంకా బండారులంక కు చెందిన శెట్టిబలిజ నాయకులు బొక్క పార్థసారథి, దొమ్మేటి రాధ వాసంశెట్టి రాధాకృష్ణ, కండిబోయిన సూర్య, దొమ్మేటి రమేష్, రాయుడు శ్రీను, కండిబోయిన రాము, కండిబోయిన శ్రీను, నాగయ్య, కేతా ఏడుకొండలు, కేతా కృష్ణ, గుత్తుల రాజా, బైరిశెట్టి సాయి, బరిశెట్టి భాస్కర్, దంగేటి మీరయ్య, దంగేటి బుజ్జితో పాటు పంచాయితీ వర్డ్ సభ్యులు అలాగే 300 మంది అనుచరులుతో పార్టీలో చేరారు.

ఐఎఫ్ సి, క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్‌తో

# ఎన్ఎస్ఈ

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ ఈ) భారతీయ పరిశ్రమలోని వివిధ రంగాలపై దృష్టి సారించి ప్రత్యేకంగా రూపొందించిన తమ తొలి డీప్-డైవ్ వర్క్‌షాప్‌లను పూర్తి చేసినట్లు ప్రకటించింది. ఈ వర్క్‌షాప్‌లు 'డీప్ డైవ్ ఇన్ గ్రీన్, సోషల్ సస్టైనబిలిటీ (జీ ఎస్ ఎస్) బాండ్ల జారీ ప్రక్రియ' నేపథ్యంతో జరిగాయి. ఐఎఫ్సి రేజియో టెక్నికల్ అసిస్టెన్స్ సదుపాయం క్రింద హెచ్ ఎఫ్‌డీసీ, కింగ్‌డమ్ ఆఫ్ నెదర్లాండ్స్ స్పాన్సర్ చేసిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్లైమేట్ బాండ్ ఇనిషియేటివ్ ఉమ్మడి ప్రయత్నమన్నారు. క్లైమేట్ బాండ్స్ ఇనిషియేటివ్, టెక్నికల్ అసిస్టెన్స్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ హెడ్ జలీనా షంసుదిన్ మాట్లాడుతూ, హరిత, సామాజిక సుస్థిరత బంధాల రంగాన్ని నావిగేట్ చేయడానికి ఈ వర్క్‌షాప్‌లు విద్యా వేదికలుగా మాత్రమే కాకుండా సమిష్టి చర్యకు ఉత్ప్రేరకాలు గా పనిచేస్తాయన్నారు. ఆశిష్‌కుమార్ చౌహాన్, ఎండి సీఈఓ, ఎన్ఎస్ఈ తెలిపారు. జిఎస్ ఎస్ బాండ్లపై మా వర్క్‌షాప్ భారతదేశం యొక్క వాతావరణ ఫైనాన్సింగ్ అంతరాన్ని తొలగించే దిశగా కీలకమైన దశను సూచిస్తుందన్నారు.

# వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం

: ఎమ్మెల్యే పొన్నాడ



**ఐ.పోలవరం.ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**వైసిపి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం కొమరగిరిలో గడపగడపకు తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా అంతిమ తీర్పు ప్రజలు దేనని ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కొమరగిరిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైసిపి నాయకులు పితాని బాలకృష్ణ, ఎమ్మెల్సీ బొమ్మ ఇజ్రాయిల్, ఎంపీపీ మోర్తా మిరియం జ్యోతి, మండలం పార్టీ కన్వీనర్ పిన్నమరాజు శ్రీను రాజు, సఖిలే వెంకటేశ్వరరావు,ఏలూరు ఆదినారాయణ తోపాటు పలువురు మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసిపి అభ్యర్థి విస్తృత ప్రచారం

**అమలాపురం.ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**అమలాపురం నియోజక వర్గం వైసీపీ అభ్యర్థిపినిపే విశ్వరూప్ ఎన్నికల ప్రచారం శుక్రవారం రూరల్ మండలం పేరూరు గ్రామంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా విశ్వరూప్ మాట్లాడు తూ ఓటర్ల ను ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వైసిపి పార్టీని గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేసిన విధంగా సంక్షేమ పథకాలు ఎవరు అమలు చేయలేదని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ దాసరి అరుణ్ కుమారి డేవిడ్. ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు. జడ్పిటిసి పందిరి శ్రీహరి. కోనసీమ లీగల్ సెల్ అధ్యక్షులు కుడుపూడి అశోక్.వైసీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు. వైసిపి నాయకులు చొల్లంగి సుబ్బి రామ్. వాసంశెట్టి సత్తిరాజు.దొంగ చిన్న. కేత భాను తేజ. కర్రీ సతీష్



.నక్క సంపత్. నక్క చంద్రశేఖర్. ఉండ్రు వెంకటేష్. గుమ్మల్ల సురేష్. గుబ్బల బాబ్జి. వాసంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

22న ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణానికి

# విస్తృత ఏర్పాట్లు

- ప్రతిష్టాత్మకంగా కోదండరాముని బ్రహ్మోత్సవాలు
- టీటీడీ ఇఓ ఎవి.ధర్మారెడ్డి



**తిరుమల,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు పగడ్బంది ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఇఓ ఎవి.ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు, టీటీడీ జెఇఓ వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ సిదార్థ కౌశల్‌తో కలసి శుక్రవారం ఈవో ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పిఏసిలోని సమావేశ హాలులో ఈవో బ్రహ్మోత్స వాలు, కల్యాణోత్సవ ఏర్పాట్లపై జిల్లా, టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ ధర్మారెడ్డి మాట్లాడుతూ, ఏప్రిల్ 22న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ, జిల్లా యంత్రాగంతో సమన్వయం చేసుకుని ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కల్యాణానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా అందేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. కౌంటర్లలోను, గ్యాలరీలలో ఉన్న భక్తులకు ప్రసాదాల పంపిణీకి అవసరమైనంత మంది శ్రీవారి సేవకులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. భద్రత, శానిటేషన్, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, అన్నప్రసాదాలు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ కంట్రోల్, ఆర్టీసీ రవాణా సౌకర్యం, సూచిక బోర్డులు, కంట్రోల్ రూం, సీసీ కెమెరాలు, కల్యాణోత్సవం సందర్భంగా విద్యుదీకరణ అంశాలు, అగ్నిమాపక వాహనం, వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరం, హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు తదితర అంశాల పై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది భక్తులకు కావాల్సిన అన్ని రకాల వసతులను శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం తరపున వివిధ శాఖల అధికారులకు, టీటీడీ తరపున ఆయా విభాగాల అధికారులకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. వాటిని సమన్వయంతో పూర్తి చేసి కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం కలెక్టర్వి జయరామరాజు మాట్లాడుతూ, ఈ నెల 15వ తేదీ లోపు శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఎపిఎస్ ఆర్టిసి ద్వారా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద గ్యాలరీలు, పటిష్టమైన బ్యారికేడ్లు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయలన్నారు. భక్తుల కోసం వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు పారామెడికల్ సిబ్బంది, మందులు, అంబులెన్సులు, గ్లూకోజ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్గణేష్ కుమార్, కడప మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ చంద్, ఎస్వీబిసి సిఇఓ షణ్ముఖ కుమార్, టీటీడీ సిఈ నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఓ నటేష్‌బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.



**ఆత్మకూరు,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రజలంతా జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి అనంతసాగరం మండలం గోవిందంపల్లి, పాతాళపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక

# సీయం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- ఎమ్మెల్యే మేకపాటి
- గోవిందంపల్లి, పాతాళపల్లిలో ఎన్నికల ప్రచారం

ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందచేసిన సంక్షేమాన్ని వివరించారు. అనంతరం మ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఐదేళ్లో ప్రజలకు ఇచ్చిన హామిలను పూర్తిస్థాయిలో అమలు చేశారని వివరించారు.

భవిష్యత్తు మరిన్ని సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే జగనన్న లక్ష్యమని పేర్కొన్నారు. పాతళపల్లి పంచాయతీ పరిధిలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో రూ.8.71 కోట్ల నిధులు ప్రజలకు అందచేయడం జరిగిందని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.23లక్షలు అభివృద్ధి పనులకు కేటాయించా మని అన్నారు. జగనన్న లే అవుట్ ద్వారా 22 మందికి ఇంటి ప్లాట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రజలు తెలిపిన రెవెన్యూ సమస్యల్లో అత్యధిక భాగం పూర్తి చేసినట్లు వివరించారు.

ప్రజలు, ప్రజాప్రతినిధులు మా దృష్టికి తీసుకొచ్చిన గోవిందంపల్లి కమ్యూనిట్ హాల్ నిర్మాణం, లైబ్రరి, మిల్క్ చిల్లింగ్ సెంటర్, డిజిటల్ లైబ్రరి, శ్మశానవాటికకు ప్రహరీగోడ, లైబ్రరి బిల్డింగ్ నిర్మాణం తదితర మౌళిక సదుపాయాలను పూర్తి చేస్తామని వివరించారు. ప్రతి గ్రామంలో శాశ్వత ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేశామని, గ్రామ పరిపాలనతో ప్రజలకు గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు.

జగనన్న హయాంలో రూ.10కోట్ల మేర అభివృద్దిని అందచేస్తే చంద్రబాబు నాయుడు హయాంలో రూ.40లక్షలు మాత్రమే అందించారని, పదింతలు కంటే అధికంగా అభివృద్ధి చేశామని వివరించారు. మీ ఓటే మీ భవిష్యత్తును నిర్ణణిస్తుందని, ప్రతిఒక్కరూ జగన్నన సారథ్యంలో మీ ముందుకు వచ్చామని అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా ఎంపీ విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనను వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటితో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామని, ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.

# వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

నేడు చక్రస్నానం

**తిరుమల,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):**తిరుపతి శ్రీ కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు శుక్రవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం



కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వ జ్ఞానమిదే. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించారు. వాహనసేవలో తిరుమల



శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, డెప్యూటీ ఇఓలు గోవింద రాజన్, నాగరత్న, ఏఇఓ పార్థసారథి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఇంజనీరింగ్, పోలీస్, విజిలెన్స్ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**నేడు చక్రస్నానం...:** శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా జరుగనుంది.

# ఢిల్లీలో రాష్ట్రపతి పాలనకు కుట్ర..!

(మొదటిపేజీ తరువాయి)

ద్వారా తెలిసిందని ఢిల్లీ మంత్రి ఆతిశీ ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేజ్రీవాల్‌ను తప్పుడు కేసులో అరెస్టు చేశారు. ఎందుకంటే ఢిల్లీలో ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కుట్ర జరుగుతోంది. గతంలోని అనుభవాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. పలు విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ.. అధికారులను కేటాయించడం లేదు. ఎన్నికల తేదీలు ప్రకటించిన నాటి నుంచి అధికారులు సమావేశాలకు హాజరుకావడం మానేశారు. ఈ కుట్రలో భాగంగానే సీఎం వ్యక్తిగత కార్యదర్శి(పీఎస్)ని పదవి నుంచి తొలగించారని ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఆరోపణలను భాజపా తిప్పికొట్టింది. 'ఆ పార్టీ ప్రతిరోజు కొన్ని అందమైన కథల్ని వండి వార్చుతుంది' అని ఎద్దేవా చేసింది. ఇదిలా ఉంటే.. మద్యం విధానానికి సంబంధించిన కేసులో అరెస్టయి జైల్లో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. అవినీతి ఆరోపణలు చేస్తూ ఒక మంత్రి రాజీనామా చేయగా.. సీఎం పీఎస్ వైభవ్ కుమార్‌ను విధుల నుంచి తొలగించారు. అతడి నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు ఢిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ విభాగం ప్రకటించింది.

# కవితకు మరోమారు చుక్కెదురు

(మొదటిపేజీ తరువాయి)

దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. సీబీఐ తనను ప్రశ్నించడాన్ని సవాలు చేసిన పిటిషన్‌ను కూడా కోర్ట్ కొట్టివేసింది. ఇక సీబీఐ కస్టడీకి అప్పగించడానికి సంబంధించిన పిటిషన్‌పై తీర్పును కోర్ట్ రిజర్వ్ చేసింది. కాగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ప్రశ్నించేందుకు కవితను కస్టడీకి ఇవ్వాలని సీబీఐ తరపు న్యాయవాదులు వాదించారు. మరోవైపు ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత పాత్రకు సంబంధించిన కీలక విషయాలను సీబీఐ బహిర్గతం చేసింది. కవితే రూ. 100 కోట్లు చెల్లించినట్లు సీబీఐ కస్టడీ రిపోర్ట్‌లో తెలిపింది. కవిత జాగృతి సంస్థకు శరత్ చంద్రారెడ్డి రూ.80 లక్షల ముడుపులు చెల్లించినట్లు పేర్కొంది. డబ్బుల కోసం శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించారని పేర్కొంది. ల్యాండ్ డీల్ చేసుకోకపోతే తెలంగాణలో బిజినెస్ ఎలా చేస్తావో చూస్తానని శరత్ చంద్రారెడ్డిని కవిత బెదిరించినట్లు కస్టడీ రిపోర్ట్‌లో సీబీఐ అధికారులు పేర్కొన్నారు. అసలు భూమే లేకుండా వ్యవసాయ భూమి కొనుగోలు చేసినట్లు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించారంది. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్ పై వాదనలు విన్న కోర్టు కాసేపట్లో తీర్పు వెల్లడించనుంది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కవితను విచారించేందుకు సీబీఐకి అనుమతి ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆమె తరఫు లాయర్ విక్రమ్ చౌదరి ఈ నెల 6న కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ విచారణపై స్టేటస్ కో ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. సీబీఐ తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన కోర్టు పిటిషన్ ను కొట్టేసింది.

# రామేశ్వరం కేఫ్ ఘటన..

(మొదటిపేజీ తరువాయి)

నిందితులను తాజాగా జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి తీసుకుంది. బాంబర్ ముస్సావిర్ హుస్సేన్ షాజిబ్, సూత్రధారి అబ్దుల్ మతీన్ తాహాను అరెస్టు చేసింది. పేలుడు జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్నవారు అస్సాం, పశ్చిమ్ బెంగాల్‌లో తలదాచుకున్నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. నిందితులిద్దరినీ ఓ క్యాప్ పట్టించింది. దానిని కొనడానికి వెళ్లినప్పుడు సీసీటీవీలో రికార్డయిన దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించారు. వీరు తరచూ సిమ్ కార్డులు మార్చుతూ అండర్‌గ్రౌండ్‌కు వెళ్లేదుకు యత్నించినప్పటికీ.. ఎన్ఐఏ రాడార్ నుంచి వారు తప్పించు కోలేక పోయారు. పేలుడుకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న నిందితుడు మల్నాడు ప్రాంత వాసి అని ఇప్పటికే దర్యాప్తు సంస్థ గుర్తించింది. గతంలో శివసముద్రం, గుండ్లుపేట, తమిళనాడులోని కృష్ణగిరి అటవీ విభాగంలో కొందరు యువకులకు ఆయుధాల వినియోగంపై శిక్షణ ఇచ్చాడని పేర్కొంది. మార్చిలో బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లో ఉన్న కెఫేలో బాంబు పేలిన ఘటనలో 9 మంది గాయపడ్డారు. ఈ కేసును కర్ణాటక హోంశాఖ ఎన్ఐఏకు అప్పగించింది. నిందితుడు ఆర్‌డీఎక్స్ ఉపయోగించాడని నిపుణులు గుర్తించారు. అతడు ఏ మార్గంలో కెఫేలోకి వచ్చాడు? బాంబు అమర్చిన తర్వాత ఎలా వెళ్లాడు? అనే అంశంపై సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే ఈ కేసులో పలువురు అనుమానితులను విచారించారు. బాంబర్ కెఫేలో అనుమానాస్పదంగా తిరుగుతూ రవ్వ ఇడ్లీ తిని తన చేతిలోని పేలుడు పదార్థాలున్న సంచిని అక్కడపెట్టి హడావుడిగా వెళ్లినట్లు సీసీ కెమెరా చిత్రాల ద్వారా గుర్తించారు. ఈ క్రమంలో ఐదు కిలోమీటర్ల పరిధిలోని వందల కొద్దీ సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించారు. టోపీ ధరించిన వ్యక్తి నోటికి మాస్కు కట్టుకుని నల్లబూట్లు, అదే రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో టోపీ ఆధారంగా పోలీసులు వేట మొదలుపెట్టడంతో.. వారు కొనుగోలు చేస్తున్నప్పటి దృశ్యాలు దర్యాప్తు బృందం చేతికి చిక్కాయి. దీంతో నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు.

# చట్టపరమైన చర్యలు తీసుకోండి

(మొదటిపేజీ తరువాయి)

తరుణంలో రాష్ట్రంలో కీలకమైన పరిణామం చోటుచేసుకుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫోన్ ట్యాపింగ్ కు గురైనట్లు తెలుస్తోంది. ఆయన వాడుతున్న ఫోన్ యాపిల్ కంపెనీది కావడంతో అక్కడి నుంచి ఫోన్ కు సెక్యూరిటీ అలర్ట్ నోటిఫికేషన్ వచ్చింది. ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ కంపెనీ లోకేష్ కు సూచించినట్లు తెలుస్తోంది. యాపిల్ కంపెనీ నుంచి నారా లోకేష్ కు మెయిల్ వచ్చినట్లు సమాచారం. నారా లోకేష్ ఫోన్ ట్యాప్ చేస్తున్నారంటూ కొద్దిరోజులుగా ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రస్తు తం ఈ విషయం టీడీపీ వర్గాల్లో కలకలం రేకెత్తిస్తోంది. ఈ విషయాన్ని ఆ పార్టీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లారు. ఆ పార్టీ రాజ్యసభ మాజీ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ ఈసీకి లేఖ రాశారు. గుర్తు తెలియని ఏజెన్సీలద్వారా పెగాసస్ సాఫ్ట్ వేర్ సహా యంతో ట్యాపింగ్ కు ప్రయత్నించినట్లు ఐఫోన్ కు సందేశాలు వచ్చాయని తెలిపారు. గత నెలలో కూడా ఇటువంటి సందేశాలే వచ్చాయని, డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, ఇంటిలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని, వైసీపీకి సహకరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని కనకమేడల మండిపడ్డారు. ఈ విషయాన్ని ఈసీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. కూటమిపై వీరం తా కక్షపూ రితంగా వ్యవహ రిస్తున్నారని, రెండు సంవత్సరాల నుంచి రాజేంద్రనాథ్‌రెడ్డి ఇన్ ఛార్జిగానే కొనసాగు తున్నారన్నారు. ప్రకాష్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం రాజేంద్రనాథ్ రెడ్డి నియామకం పూర్తి విరుద్ధమన్నారు. ఆంజనేయులుపై అనేక ఆరో పణలున్నాయని, వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈసీకి రాసిన లేఖలో కనకమేడల కోరారు. నిస్పక్షపాతంగా వ్యవహరించే అధి,కారులను నియ మించాలన్నారు.

# ప్రజా ప్రతినిధులపై కేసుల వ్యవహారం..!

(మొదటిపేజీ తరువాయి)

కేసుల వివరాలు ఇవ్వకపోవడంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. మార్చి ఒకటో తేదీన డీజీపీకి లేఖ రాసినప్పటికీ ఈరోజు వరకు వివరాలు ఇవ్వకపోవడంపై సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. చంద్రబాబు పై కేసులకు సంబంధించి నేటి వరకు వివరాలు ఇవ్వలేదని కోర్టు దృష్టికి శ్రీనివాస్ తీసుకొచ్చారు. ఫాం7లో కేసుల వివరాలు తప్పనిసరిగా పొందుపరచాల్సిన అవసరం నామినేషన్ల నిబంధనలో ఉందని న్యాయవాదులు దమ్మాలపాటి, ఉమేష్ చంద్ర, వివి సతీష్ పేర్కొన్నారు. వివరాలు పేర్కొనకపోతే నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉందని కోర్టుకు లాయర్లు వివరించారు. ఈ సమాచారం మొత్తాన్ని ఇవ్వాలంటే ఎలా సాధ్యమవుతుందని, డీజీపీ కార్యాలయానికి ఇబ్బంది అవుతుందని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. గతంలో రఘురామకృష్ణరాజుపై ఉన్న కేసుల వివరాలను డీజీపీనే ఇచ్చారన్న విషయాన్ని ఈ సందర్భంగా లాయర్ ఉమేష్ చంద్ర గుర్తుచేశారు. కేసుల వివరాలు ఇవ్వడానికి ఉన్న ఇబ్బందులు ఏమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు. అవసరమైతే నలుగురు అధికారులను నియమించి వెంటనే కేసుల వివరాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. డీజీపీని అడిగి వివరాలు తెలపాలని ప్రభుత్వ న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. ఈనెల 18 నుంచి నామినేషన్లు ప్రారంభమై 25తో ముగుస్తాయని, అందువల్ల వెంటనే వివరాలు ఇవ్వాలని న్యాయవాదులు కోరారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను 16కు వాయిదా వేసింది.

# వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం..

(మొదటిపేజీ తరువాయి)



నుంచి బరిలోకి దిగడంతో ఆ నియోజకవర్గంపై ఎక్కువగా దృష్టిసారించారు. కడప లోక్ సభ నియోజ కవర్గంలో పర్యటిస్తూ జనంలోకి వెళుతున్నారు. అధికార వైసీపీ నేతలకు షర్మిల పర్యటన మింగుడు పడడం లేదు. షర్మిల శుక్రవారం నాడు లింగాల మండలానికి రాగానే అడ్డుకునే ప్రయత్నం చేశారు. షర్మిల పర్యట నను అడ్డుకోవాలని చూశారు. వెంటనే అప్ర మత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. అల్లరి చేసే వాళ్లుపులివెందుల రండి. పూల అంగళ్ళ వద్ద పంచాయితీ పెడదాం. వివేకాను ఎవరు హత్య చేశారో తేల్చుకుందాం అని షర్మిల సవాల్ చేశారు. వైసీపీ శ్రేణుల తీరును షర్మిల తప్పుపట్టారు. 'అసె ంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. కడప లోక్‌సభ స్థానం నుంచి బరి లోకి దిగిన అవినాష్ రెడ్డికి ఓటమి భయం ఉంది. తన పర్యటనకు అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ జెం డాలను తీసివేస్తున్నారు. ఒకప్పుడు జగన్‌కి చెల్లెను కాను బిడ్డను.. సీఎం అయిన తర్వాత ఆ బంధం తెగింది. బాబాయిని చంపిన వాళ్ళను పక్కన పెట్టుకున్నారు. మళ్ళీ టిక్కెట్ ఇచ్చారు అని' షర్మిల మండి పడ్డారు. అవినాష్ రెడ్డి అంటే ఇదివరకు కోపం లేదు. వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డిని సీబీఐ హంతకుడని తేల్చింది. ఆధారాలు బయట పెట్టింది. హత్యకు పెద్ద ఎత్తున లావాదేవీలు నడిచాయి. అవి నాష్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారు. హంతకులకు జగన్ అండగా నిలబడ్డారు. అందుకే కడప ఎంపీగా బరిలోకి దిగా. న్యాయం, ధర్మం ఒక వైపు, అన్యాయం, హంతకులు మరో వైపు ఉన్నారని షర్మిల స్పష్టం చేశారు.

# వివక్ష లేకుండా సంక్షేమం అందించాం

(మొదటిపేజీ తరువాయి)



చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర 13వ రోజు గుంటూ రు జిల్లాలో సాగుతోంది. ఏటుకూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగా సీఎం వైఎస్ జగన్ ప్రసంగించారు. గుంటూరులో మరో ప్రపంచం కనిపిస్తుందన్నారు. ఈ మహజన సముద్రం చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని తెలిపారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ.. 99 శాతం హామీలు అమలు చేశామని చెప్పారు. 58 నెలలుగా చేస్తున్న అభివృద్ధిని కొనసాగించేలా ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. వచ్చే ఎన్నికలు చంద్రబాబు మోసాలకు, ప్రజలకు జరుగుతున్న కురుక్షేత్ర యుద్ధం అని పేర్కొన్నారు. జరుగుతున్న మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమేనా అంటూ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, వదినమ్మ.. అందరూ అబద్దాలు బుర్రకథలుగా చెబుతున్నారు. ఇదే కూటమి.. 2014లో ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. రంగు రంగుల మేనిఫెస్టో ఇంటింటికి పంచి.. హామీలు తుంగలో తొక్కింది కూటమియేనని దుయ్యబట్టారు. చంద్ర బాబుకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని హెచ్చరించారు. అలాగే చంద్రబాబుకు ఓటేస్తే సంక్షేమం ఆగిపోవాలని మీరు నిర్ణయం తీసుకున్నట్లేనని కూడా హెచ్చరించారు. అదే ముగ్గురు మళ్లీ వస్తున్నారు.. ప్రజలారా జాగ్రత్త అంటూ ప్రసంగం కొనసా గించారు. సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తామని బాబు చెప్పారు.. కానీ జరి గిందా? అన్నారు. ప్రతి గ్రామానికి ఉమెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ అన్నారు.. కానీ ఏర్పాటు చేశారా?అన్నారు. ఇంటింటికీ ఉద్యోగం, నిరుద్యోగ భృతి అన్నారు..కానీ చేశారా? అని అడిగారు. ప్రతీ జిల్లాలో హైటెక్ సిటీ కడతానన్నారు.. కట్టారా? రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా? అని నిలదీశారు. పొదుపు సంఘాల రుణాలురద్దు చేస్తా నన్నాడు.. చేశాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు.. చేశాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు. ఇచ్చాడా? 10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు.. చేశాడా? మళ్లీ అదే ముగ్గురు..కొత్త హామీలతో వస్తున్నారు జాగ్రత్త అని జగన్ అన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నారు నమ్మొద్దు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. మీరు నా స్టార్ క్యాంపెయినర్లు మీరే. ఇంటింటికి వెళ్లి బాబు మోసాలను వివరించండి. పథకాలన్నీ కొనసాగాలంటే జగనన్న రావాలని చెప్పండి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలంటే జగనన్న రావాలి. జగన్‌కు ఓటు వేయడమంటే మంచిని కొనసాగించడమేనని పిలుపునిచ్చారు.

# భాజాపాదే మళ్లీ అధికారం

(మొదటిపేజీ తరువాయి)

రోజు ఎంతో దూరంలోలేదని, ప్రజలు తమ ఆకాంక్షలు వారి ఎమ్మెల్యేలు, మంత్రులతో పంచుకోవచ్చని వెల్లడించారు. నన్ను నమ్మండి. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్‌ను పట్టి పీడిస్తున్న సమస్యను దూరం చేస్తాను అని వెల్లడించారు. ఉగ్రవాద భయం, రాళ్లదాడులు, సీమాంతర కాల్పులు వంటివి లేకుండా రానున్న లోక్‌సభ ఎన్నికలు జరుగుతాయని హామీ ఇచ్చారు. శుక్రవారం జమ్మూకశ్మీర్ పర్యట నకు వెళ్లిన ప్రధాని.. ఉదంపూర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఈ విధంగా స్పందించారు. దశాబ్దాల తర్వాత కశ్మీర్‌లో ఎన్నికలకు ముందు తీవ్రవాదం, బంద్‌లు, రాళ్ల దాడులు, సరిహద్దు ఘర్షణలు వంటి సమస్యలు తలెత్తకపోవడం ఇదే తొలిసారి. రాష్ట్రంలో గడిచిన పదేళ్లలో చాలా అభివృద్ధి పనులు చేశాం. విపక్షాలకు ఈ ప్రాంతాభివృద్ధిపై పట్టింపులేదు. ఆర్టికల్ 370 రద్దుతో రాష్ట్రంలో నాణ్యమైన విద్య అందించే అవకాశం లభించింది. ఐఐఎం, ఐఐటీ వంటి విద్యా సంస్థల ఏర్పాటుకు పునాది పడింది. అవినీతి నిర్మూలన జరిగింది' అని మోదీ పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు అనేది బీజేపీ తీసుకున్న అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయం. ఇది అందరికీ సమాన రాజ్యాంగ హక్కులను కల్పిస్తుందని అన్నారు. ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ చేప వీడియోపై విమర్శలు వ్యక్తమైన వేళ ప్రధాని మోదీ కూడా తీవ్రంగా స్పందించారు. వసంత నవరాత్రి సమయంలో ఇదేంటని పలువురు భాజపా నేతలు ప్రశ్నించారు. తేజస్వీ యాదవ్ 'సీజనల్ సనాతన వాదని', ఆయన బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. ఈ వీడియోపై ప్రధాని మోదీ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరు ఏం తిన్నా మాకు సమస్య లేదు. కానీ విశ్వాసాలను రెచ్చగొట్టే వారిని నేను వ్యతిరేకిస్తాను. వారు నవరాత్రుల సమయంలో మాంసాహారం తింటారు. ఆ వీడియోలను చూపిస్తూ ప్రజలను ఆటపట్టిస్తారు అని విమర్శించారు. అలాగే అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ గైర్హాజరుకావడాన్ని ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. రామ మందిరం అనేది భాజపాకు ఎన్నికల అంశం అని కాంగ్రెస్ చెప్తోంది. కానీ అది ఎప్పటికీ ఎన్నికల అంశం కాదని స్పష్టం చేయాలను కుంటున్నా. భాజపా అనేది లేకముందే ఈ మందిరం కోసం పోరాటం జరిగింది. విదేశీ దురాక్రమణదారులు మన ఆలయాలను ధ్వంసం చేసినప్పుడు.. మతపరమైన ప్రాంతాలను రక్షించుకునేందుకు భారత ప్రజలు పోరాడారు.

# రఘురామకే 'ఉండి' సీటు..?

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో ఆ నియోజకవర్గం నేతలతో టీడీపీఅధినేత చంద్రబాబు నాయుడు కీలక భేటీ ప్రాధాన్యతను సంతరించుకుంది. భేటీ సంద ర్భంగా చంద్రబాబు సైతం కీలక కామెంట్స్ చేశారు. ప్రత్యేక పరిస్థితుల్లో ఉండి నియోజకవర్గం నేతలతో భేటీ అవ్వాల్సి వస్తోందన్నారు చంద్రబాబు. పొత్తుల కారణంగా కొన్ని సీట్లు తలకిందులు అయ్యాయని పార్టీ కేడర్‌కు వివరించే ప్రయత్నం చేశారు చంద్రబాబు.'ప్రత్యేక పరిస్థితుల్లో ఉండి నుంచి మీ అందరినీ పిలవాల్సి వచ్చింది. పొత్తుల వలన కొన్ని సీట్లు తలకిందులు అయ్యాయి. కొందరిని అకామిడేట్ చేయలేకపోయాము. నరసాపురం సీటు బీజేపీకి వెళ్లడం వలన సమస్య అయింది. ఉండి ఎమ్మెల్యే రామరాజుపై ఎలాంటి వివక్ష లేదు. ఏవిధంగా రామరాజుకు న్యాయం చేయాలనేది ఆలోచిస్తున్నాము. కార్యకర్తలకు చెప్పాలని పిలిచాము. రామరాజు.. రఘురామలకు న్యాయం చేయాలి. రాష్ట్రానికి ఒక మెసేజ్ ఇవ్వాలి. రామరాజు మొన్నటి ఎన్నికల్లో బాగా పనిచేశారు. ఇప్పుడు కూడా బాగా చేసాడు. రఘురామ జగన్ బాధితుడు. నాలాంటి వ్యక్తి కూడా జైలుకు వెళ్ళాల్సి వచ్చింది. ఇలా అందరినీ జైల్లో పెట్టి అధికారం చెలాయించాలని జగన్ ప్లాన్ చేస్తున్నాడు. పార్టీని నమ్ముకున్న రామరాజును న్యాయం చేస్తాం. నేను నమ్మిన నాయకులు, కార్యకర్తలను వదులుకోను. మధ్యాహ్నం బీజేపీనీ కలుస్తున్నాం. కో ఆర్డినేషన్ పై చర్చించుకుంటున్నాము. రఘురామ జగన్ బాధితుడు. ప్రజలు కూడా ఆయనకు న్యాయం జరగాలని ఆశిస్తున్నారు. కార్యకర్తలు అర్థం చేసుకుని సంయమనం పాటించాలి.' అని చంద్రబాబు సూచించారు.

**రఘురామకే ఉండి సీటు..**

కార్యకర్తలతో చంద్రబాబు భేటీ.. ఆయన చేసిన కామెంట్స్‌ను బట్టి చూస్తే ఉండి అసెంబ్లీ టికెట్‌ను రఘురామకృష్ణం రాజుకే కేటాయిస్తారని క్లారిటీ వస్తోంది. ఇటీవల రఘురామ సైతం ఉండి నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. ఆ ప్రచారానికి ఊతమిచ్చినట్లుగా.. చంద్రబాబు కూడా సైలెంట్‌గా ఉంటూ వచ్చారు. ఇప్పుడు కార్యకర్తల సమావేశంలో క్లారిటీ ఇచ్చేశారు. అయితే, రామరాజుకు కాకుండా.. రఘురామకు టికెట్ కేటాయించడాన్ని ఆయన అనుచరులు వ్యతిరేకిస్తున్నారు. రామరాజుకు టికెట్ ఇవ్వకపోతే ఊరుకునేది లేదంటూ హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వీరిని శాంతింపజేసేందుకు చంద్రబాబు నేరుగా కలిశారు. వారికి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఒకటి రెండు రోజుల్లో రఘురామ కృష్ణం రాజు పేరును ఉండి అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉంది. మరి ఈ ప్రకటన వచ్చాక పరిస్థితులు ఎలా ఉంటాయనేది చూడాలి.

# ఎపి,తెలంగాణకు 'నీటి' కేటాయింపులు

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ నిర్ణయించింది. అందుబాటులో ఉన్న 14 టీఎంసీలలో తెలంగాణకు 8.5, ఆంధ్రప్రదేశ్కు 5.5 టీఎంసీల నీటిని కేటా యించారు. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి డీఎం రాయిపురే నేతృత్వంలో హైదరాబాద్ జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో తెలం గాణ ఈఎన్సీ అనిల్ కుమార్, ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. జంట జలాశయాలైన శ్రీశైలం, నాగార్జునసాగర్లో కొద్దిపాటి నీరు ఉన్న నేపథ్యంలో జూన్ వరకు జాగ్రత్తగా తాగునీటి అవసరాల కోసం వాడుకునే విషయమై సమావేశంలో చర్చించారు. అక్టోబరులో తీసుకున్న నిర్ణయాలు, ప్రస్తుత అవసరాలపై చర్చ జరిగింది. అప్పట్లో ఏపీకి 45, తెలంగాణకు 35 టీఎంసీలు కేటాయించగా.. అందులో తమకు మరో ఐదు టీఎంసీల మిగులు ఉందని, తెలంగాణ అదనంగా 7 టీఎంసీలు వినియోగించుకొందని ఏపీ ఈఎన్సీ పేర్కొన్నారు. సాగర్ నుంచి వెంటనే తమకు ఆ 5 టీఎంసీల నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కృష్ణా జలాల్లో ఏపీ ఎక్కువ మొత్తాన్నే వినియోగించుకొందని, అంతా లెక్కలోకి రాలేదని తెలంగాణ ఈఎన్సీ అనిల్ పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి ఏపీ ఎలాంటి అవసరాలకైనా నీరు తీసుకోకుండా చూడాలని కోరారు. సాగర్ దిగువన తమకు తాగునీటికి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని, ట్యాంకర్లతో నీరు సరఫరా చేయాల్సి వస్తోందని ఏపీ ఈఎన్సీ తెలిపారు. సాగర్ కుడికాల్వ నుంచి వీలైనంత ఎక్కువ నీరు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ తో పాటు నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో ఎక్కువ మంది. తాగునీటి కోసం సాగర్ పై ఆధారపడ్డారని తెలంగాణ ఈఎన్సీ వివరించారు. హైదరాబాద్ జనాభాను పరిగణనలోకి తీసుకొని తాగునీటి కోసం ఎక్కువ మొత్తం కేటాయించాలని కోరారు. దీంతో నాగార్జునసాగర్ లో 500 అడుగులపైన ఉన్న 14 టీఎంసీల నీటిని రెండు రాష్ట్రాలకు కేటాయిస్తూ నిర్ణయం తీసుకొన్నారు.

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల..

(మొదటిపేజీ తరువాయి)

78 శాతం ఉత్తీర్ణత నమోదయింది. మొదటి సంవత్సరం ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలువగా, 81 శాతంతో గుంటూరు, 79 శాతంతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో ఉంది. ఇక సెకండియర్ ఫలితాల్లో 90 శాతంతో కృష్ణా జిల్లా ప్రథమస్థానంలో ఉండగా, 87 శాతంతో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు ద్వితీయస్థానం, 84 శాతంతో విశాఖ జిల్లాకు తృతీయస్థానంలో నిలిచింది. ఇంటర్ పరీక్షలు మార్చి 1 నుంచి 20 వరకు జరిగిన విషయం తెలిసిందే. ప్రథమ సంవత్సరానికి సంబంధించి 5,17,617, ద్వితీయ సంవత్సరం 5,35,056 మంది పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో 9,99,698 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన 22 రోజుల వ్యవధిలోనే ఫలితాలను విడుదల చేశారు. ఫస్టియర్ ఫలితాల్లో 67 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. సెకండియర్ ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్ గౌర్ తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మేలోనే ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మే 24 నుంచి జూన్ 1 వరకూ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు రెగ్యులర్ లో పాస్ అయ్యారా.?, సప్లిమెంటరీలో పాస్ అయ్యారా.? వంటివి మార్కుల జాబితాలో ఏమీ వివరాలు ఉండవని.. విద్యార్థులు కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు క్షణికావేశానికి లోను కావద్దని అన్నారు. ఇంటర్ పేపర్ల మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించినట్లు అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులకు మార్కులపై ఏమైనా అనుమానాలు ఉంటే రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్ కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని సూచించారు. అనంతరం ఆ ప్రక్రియ ప్రారంభమవుతుందని చెప్పారు. అలాగే, సప్లిమెంటరీ, ఇంప్రూవ్ మెంట్ కోసం విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24 వరకూ ఫీజు చెల్లించాలని వివరించారు. ఫీజు వివరాలు, పరీక్షల టైం టేబుల్ వివరాలు అన్నీ అధికారిక వెబ్ సైట్స్ లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు సంబంధించిన ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. రెగ్యులర్ విద్యార్థులతోపాటు ఒకేషనల్ కోర్సుల విద్యార్థులకు సంబంధించిన ఫలితాలను కూడా వెల్లడించారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదుచేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చు. పరీక్షలు పూర్తయిన 22 రోజుల్లోనే రికార్డుస్థాయిలో ఇంటర్ బోర్డు ఫలితాలు ప్రకటించడం విశేషం. ఫలితాల్లో ఎప్పటిలాగా కృష్ణా జిల్లా 84 శాతంతో ఫస్ట్ ప్లేస్ లో నిలిచింది. గుంటూరు జిల్లా 81 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో, 79 శాతం ఉత్తీర్ణతతో ఎన్టీఆర్ జిల్లా మూడో స్థానంలో నిలిచాయి. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 1,559 సెంటర్లలో మార్చి 1 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మార్చి 1 నుంచి 19 వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు, మార్చి 2 నుంచి 20 వరకు రెండో సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు.

# ధాన్యం కొనుగోళ్లు పక్కాగా సాగాలి

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. ధాన్యం కొనుగోలు, నీటి సంఫరాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. అధికారులకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే వారిపై కఠినంగా ఉండాలని ఆదేశించారు. కృత్రిమ నీటి కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా గేటెడ్ కమ్యూనిటీలకు ఎక్కువ నీరు.. బస్తీలకు తక్కువ నీరు విడుదల చేసే సిబ్బందిపై నిఘా పెట్టాలని సూచించారు. సింగూరు నుంచి నీటి సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ధాన్యం కొనుగోలులో తరుగు తీస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంఎస్పీ కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేయవద్దని ఆదేశించారు. ధాన్యం పక్కదారి పట్టించే మిల్లర్లపై నిఘా పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసే మిల్లర్లు, ట్రేడర్ల ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలన్నారు. కస్టమ్ మిల్లింగ్ నిలిపివేసి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఆదేశించారు. సీఎంతో పాటు పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉన్నతాధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు తమ పరిధిలోని మార్కెట్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కనీస మద్దతు ధర అమలయ్యేలా చూడాలని, రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరిం చాలని సూచించారు. కొన్నిచోట్ల తేమ ఎక్కువగా ఉందని చెప్పి వ్యాపారులు, మిల్లర్లు ధరలో కోత పెడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని సీఎం అన్నారు. అందుకే ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చే ముందు ఆరబెట్టాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. కళ్లాల నుంచి ధాన్యాన్ని నేరుగా మార్కెట్లకు తరలిస్తే తేమ శాతం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ధాన్యం ఆరబెట్టేందుకు మార్కెట్ యార్డుల్లోనే తగిన ఏర్పాట్లు చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దొంగతనం వంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ఏ రోజుకారోజు రాష్ట్ర స్థాయి నుంచి పర్యవేక్షించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పలు జిల్లాలకు వెళ్లి క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలకు నియమించిన ప్రత్యేక అధికారులు తాగునీటి ఇబ్బందులున్న చోటికి స్వయంగా వెళ్లి పరిశీలించాలి. సమస్యను పరిష్కరించే చర్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. హైదరాబాద్ లో తాగునీటి సరఫరాకు ఢోకా లేకుండా చర్యలు తీసుకోవాలి. డిమాండ్ మరింత పెరిగినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి. అవసరమైతే నాగార్జునసాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని హైదరాబాద్ కు తెచ్చుకోవాలి. కృష్ణా బేసిన్ లో నీటి లభ్యత లేనందున ఎగువన నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి తాగునీటిని తెచ్చుకునేలా కర్ణాటక ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలన్నారు. ఉద్దేశ పూర్వకంగా తాగునీటి సరఫరాకు ఆటంకం కల్పించిన వారిని వెంటనే ఉద్యోగాల నుంచి తొలగిస్తామన్నారు. తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలకు నియమించిన సీనియర్ ఐఏఎస్ అధికారులు ధాన్యం కొనుగోళ్లను కూడా పర్యవేక్షించాలని సీఎం సూచించారు.

# ముగిసిన కూటమి సమావేశం..



(మొదటిపేజీ తరువాయి)

మంత్రి సిద్ధార్థనాథ్ సింగ్లు సమావేశమై కీలక అంశాలపై చర్చించారు. ఉమ్మడి మేనిఫెస్టో. తదుపరి ఎన్నికల ప్రచార శైలి, భవిష్యత్తు కార్యాచరణ, క్షేత్రస్థాయి పరిస్థితులపై చర్చించినట్టు సమాచారం. పరస్పర మార్పు కోరుకుంటోన్న వివిధ స్థానాలపైనా కూటమి నేతల మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది. ప్రధాని మోదీ పాల్గొనే బహిరంగ సభల నిర్వహణపైనా నేతలు చర్చించారు. ఫోన్ ట్యాపింగ్, కొందరు ఉన్నతా ధికారులు ఏకపక్ష వైఖరి, తదితర అంశాల పై నేతల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. బూత్, అసెంబ్లీ, పార్లమెంట్ పరిధిలో సమావేశాలు నిర్వహించాలని ఎన్డీయే నేతలు నిర్ణయించారు. ప్రచార వ్యూహం, ఎన్నికల నిర్వహణ పరిశీలనకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఓట్ల బదిలీపై క్షేత్రస్థాయిలో ఫలితాలు సాధించేలా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. గోదావరి జిల్లాల్లో కూటమి సభల విజయంపై నేతలు సంతృప్తి వ్యక్తంచేశారు. సాధ్యమైనన్ని ఎక్కువ చోట్ల ఉమ్మడి సభలు నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికార దుర్వినియోగంపై ఎప్పటికప్పుడు ఈసీకి ఫిర్యాదు చేయాలని నేతలు సూచించారు. కూటమి తరఫున మోదీ, అమిత్ షా, నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొనేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, 25 లోక్‌సభ, 160కి పైగా అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారం చేయాలని నిర్ణయానికి వచ్చారు.

# బైబై వైసిపి.. వెల్కమ్ టిడిపి

**అభివృద్ధి చేసే టీడీపీకే మా మద్దతు అంటున్న తూర్పు ఓటర్లు**

**22వ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో గద్దె క్రాంతి**



**విజయవాడ, ఏప్రిల్ 12, (ఆంధ్ర పత్రిక) :** వైఎస్సార్సీపీకి బైబై చెప్పడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి అన్నారు. వైఎస్సార్సీపీకి బైబైతోపాటుగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి వెల్కమ్ చెబుతూ అధికారం అప్పగించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ గంగానమ్మ గుడి ఏరియాలో శుక్రవారం ఉదయం గద్దె రామమోహన్ కుమారుడు గద్దె క్రాంతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన, బీజేపీ బలపరించిన తెలుగుదేశం పార్టీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథన్న అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా గద్దె క్రాంతి ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలించిన ఐదు సంవత్సరాల్లో ఏ ఒక్క రంగం అభివృద్ధి జరగకపోగా జగన్మోహన్రెడ్డి అసమర్ధత పాలనలో తీసుకున్న విధానాల వల్ల కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఎన్నో అవస్థలు పడ్డారని చెప్పారు. అందువల్ల వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి బైబై చెప్పాలని ప్రజలు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తాము ప్రచారానికి ప్రజల ఇళ్ళకు వెళ్ళిన సమయంలో ఇదే విషయాన్ని ప్రజలు వచ్చి తమతో చెబుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటే గత ఎన్నికల్లో జగన్కు ఓట్లు వేసి మోసపోయామని, వచ్చే ఎన్నికల్లో పాలన అనుభవం ఉన్న చంద్రబాబునాయుడికే తమ ఓటు అని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారని అన్నారు. ఉద్యోగాలు లేక యువత, కూలీ పనులు లేక భవన నిర్మాణ కార్మికులు, ఫించన్లు అందక వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభా వంతులు, కల్తీ మద్యం తాగి కుటుంబ పెద్దలు కోల్పోయిన వారు, తమ ఇంట్లో మహిళలు మిస్సింగ్ అయిన వారు చాలా మంది ఉన్నారన్నారు. టిడ్కో ఇళ్ళు మంజూరు అయ్యాయని బ్యాంకులకు పిలిచి సంతకాలు తీసుకుని తమ పేరుతో జగన్ ప్రభుత్వం రుణాలు తీసుకుంటే తమకు బ్యాంకుల నుంచి రుణం చెల్లించాలంటూ నోటీసులు వస్తున్నాయని లబ్ధిదారులు వాపోయరన్నారు. యువతను గంజాయికి భానిసలుగా మారుస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే జనసేన, బీజేపీ, టీడీపీ కూటమిని అధికారంలోకి తెచ్చుకుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అభ్యర్థుల విజయం తథ్యమని గద్దె క్రాంతి అన్నారు. టీడీపీ 22వ డివిజన్ అధ్యక్షుడు పలిశెట్టి అన్నారావు మాట్లాడుతూ రాయలసీమలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, కోస్తాంధ్ర ప్రాంతానికి తాడేపల్లిలో వైఎస్. జగన్మోహన్రెడ్డి, విశాఖపట్టానికి గంజాయి సరఫరా కేంద్రంగా చేసిన విజయసాయిరెడ్డికి అక్కడి బాధ్యతలు అప్పగించారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో గద్దె రామమోహన్ ఎమ్మెల్యేగా మూడవ సారి, ఎం.పి అభ్యర్థిగా కేశినేని శివనాథను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసరావు, తగరంపూడి మల్లి, అడపాక నరసింహారావు, గజ్జలకొండ కృష్ణ, యాళ్ళ భవానీ, శంకర్, బత్తుల శ్రీను, చింతాడ శారద, మారిపెద్ది శివమ్మ, హైమా తదితరులు ఉన్నారు.

# 32 సంవత్సరాలుగా సమాజ సేవ




**పెదకూరపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** 32 సంవత్సరాలుగా ప్రజలకు సమాజసేవ చేస్తున్నామని, ప్రజలకు వేసవతాపాన్ని తీర్చడం కోసమే నిమ్మరసం, ద్రాక్షారసం పంపిణీ చేశామని జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ద్రాక్ష రసం, నిమ్మరసం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విపరీతమైన వేసవి మొదలైందని వివిధ గ్రామాల నుండి అమరావతి రోడ్డు లోని సాయిబాబా ఇండియన్ గ్యాస్ కంపెనీ వద్దకు వివిధ గ్రామాల ప్రతిరోజు అత్యధిక సంఖ్యలో ఈ కె వై సి చేయించుకునేందుకు వస్తున్న వారికి సత్తెనపల్లి నుండి అమరావతి వెళ్లి ఈ రహదారిలో వచ్చే వాహనదారులకు, ఆటోలలో ప్రయాణించే 750 మందికి ద్రాక్షారసంతోపాటు నిమ్మరసాన్ని అందించామన్నారు. మండలం బాటసారులు, దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు, రోజువారి పని చేసుకునే కూలీలకు అందించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని జనచైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు కొర్రపాటి వెంకటేశ్వర్లు, బొక్కా బాలకృష్ణ, దాసరి విజయ్ బెన్నిబాబు, గుడిపూడి బ్రహ్మానాయుడు తదితరులు ఉన్నారు.

# మాచవరంలో జనసేనలోకి భారీ చేరికలు



**కోడూరు ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** కోడూరు మండలంమండలం మాచవరం గ్రామంలో 20 కుటుంబాలు ఈరోజు కూరాకు వరప్రసాద్ మరియు నరహర శెట్టి మాణిక్యాలరావు నాయకత్వంలో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ వల్లభనేని బాల శౌరి మరియు అవనిగడ్డ శాసనసభ అభ్యర్థి శ్రీ మండలి బుద్ధ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారిలో నరహరిశెట్టి మాణిక్యాలరావు, విచ్చంశెట్టి వీరబాబు, ముళ్ళపూడి నాంచారయ్య, మెంగు అంకారావు, జొన్నకూటి ఆదినారాయణ, మత్తి జయకృష్ణ బచ్చు వెంకట్ రెడ్డి, మింగు మురళి ,మింగు నాగేశ్వరావు, మింగు ఆంజనేయులు ,మెంగు రామారావు, కోట రామకృష్ణ కైతేపల్లి హరికృష్ణ ,రెడ్ రౌతు రాములు, కమ్మిలి శ్యామ్, బొచ్చు బాల రేణుకయ్య ఈ కార్యక్రమంలో కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బం డే శ్రీనివాసరావు, మర్రి గంగయ్య గుడివాడ శేషుబాబు, చిలకలపూడి పాపారావు మత్తి వెంకటేశ్వరరావు మరియు తెలుగుదేశం జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు కూరాకు చంద్రశేఖర్, కూరాకు శివయ్య మరియు తెలుగుదేశం -జనసేన- బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైనారు. ఈ సందర్భంగా మాచవరం గ్రామ జనసేన నాయకులు మాట్లాడుతూ రాబోయే 20 రోజుల్లో మాచవరం గ్రామం నుండి ఇంకా భారీ చేరికలు ఉంటాయని పేర్కొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎం ర్యాండమైజేషన్

**- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విజయవంతంగా నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**



**విజయవాడ, ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** శాస్త్రీయంగా పకడ్బందీ ప్రణాళికతో తొలి విడత ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు నిర్వహించిన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులతో కలిసి హాజరయ్యారు. తొలుత కలెక్టర్ డిల్లీరావు.. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఎన్నికల నిర్వహణలో భాగమైన ఈవీఎం ర్యాండమైజేషన్ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. తిరువూరు నియోజకవర్గంలో 234 పోలింగ్ స్టేషన్లు, విజయవాడ పశ్చిమలో 253, విజయవాడ సెంట్రల్లో 257 పోలింగ్ స్టేషన్లతో పాటు 10 ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్లు, మైలవరంలో 295 పోలింగ్ స్టేషన్లతో పాటు ఒక ఆగ్జలరీ పోలింగ్ స్టేషన్, నందిగామలో 222, జగ్గయ్యపేట నియోజకవర్గంలో 222 పోలింగ్ స్టేషన్లు మొత్తం 1,792 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. అదే విధంగా విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి 2,151 కంట్రోల్ యూనిట్లు, 2,151 బ్యాలెట్ యూనిట్లు, 2,330 వీవీప్యాట్లు అవసరమని.. ఇదే స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంల అవసరం ఉందన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా అదనపు యూనిట్లను కూడా అందుబాటులో ఉంచనున్నట్లు వివరించారు. ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ఈ డేటా ఆధారంగా గొల్లపూడిలోని ఈవీఎం గోదాము వద్ద ఈవీఎంలను నియోజకవర్గాలకు అందించే ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ర్యాండమైజేషన్ డేటా ఆధారంగా పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లతో పాటు వీవీప్యాట్లను అందించే ప్రక్రియ సజావుగా సాగుతోందని తెలిపారు. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావులేకుండా, ఒక నియోజకవర్గానికి వెళ్లాల్సిన ఈవీఎం వేరే నియోజకవర్గానికి వెళ్లిందనే దానికి ఆస్కారం లేకుండా రిటర్నింగ్ అధికారులు, సహాయ సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ పనిచేస్తున్నట్లు వెల్లడించారు. కోడ్ స్కానింగ్, యూనిట్లను బాక్సులో ఉంచడం తదితర పనులన్నీ క్రమపద్ధతిలోజరుగుతున్నట్లు తెలిపారు. మామూలుగా అయితే ఈ ప్రక్రియ జరగడానికి నాలుగైదు రోజుల పడుతుందని.. అయితే పకడ్బందీ సన్నద్ధత కారణంగా ఒకటిన్నర రోజుల్లోనే పూర్తవుతుందని వివరించారు. ఇక్కడి నుంచి అత్యంత భద్రత మధ్య తరలించే ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఆర్వోల పరిధిలోని స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరచడం జరుగుతుందన్నారు. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ ప్రక్రియలో భాగస్వాములవుతున్న రాజకీయ పార్టీల ప్రతినిధుకుల ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో పీవోలు, ఏపీవోల శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్డీవో, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఆర్వో బీహెచ్ భవానీ శంకర్, కేఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఆర్వో కిరణ్మయి, నందిగామ ఆర్డీవో కె.మాధవి, తిరువూరు ఆర్డీవో ఎ.రవీంద్రరావు, జగ్గయ్యపేట ఆర్వో జి.వెంకటేశ్వర్లు, ఈవీఎం నోడల్ అధికారి జి.మహేశ్వరరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులతో పాటు వై.రామయ్య (టీడీపీ), ఎల్.శివరామ ప్రసాద్ (వైఎస్ఆర్సీపీ), పీవీ శ్రీహరి (బీజేపీ), డీవీ కృష్ణ (సీపీఐ-ఎం), షేక్ అబ్దుల్ సత్తార్ (వైఎస్ఆర్ సీపీ) తదితరులు హాజరయ్యారు. మొత్తం ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు




**అమరావతి, ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** జిల్లా సమన్వయ అధికారి వారి కార్యాలయం ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కృష్ణా మరియు ఎన్ఆర్ జిల్లాలు ప్రకటన నిమిత్తము ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కృష్ణా మరియు ఎన్టీఆర్ జిల్లాలందు కల మొత్తం 13 కళాశాలల యందు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు ప్రకటించారు. మొదటి సంవత్సరంలో 914 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు అందులో 780 మంది విద్యార్థులు పాస్ అయినారు 85.33% ఫలితాలు సాధించటం జరిగింది . జూనియర్ ఎమ్పిసిలో 464 మార్కులతో కె.నీలిమ ఐఐటి ఈడుపుగళ్ళు మొదటిస్థానం సాధించారు. జూనియర్ ఎంఈసీలో 462 మార్కులతో టి.మైధిలి బల్లిపరు, జూనియర్ బైపీసీలో 433 మార్కులతో పి.అమృత వర్షిణి ఐఐటి ఈడుపుగళ్ళు, జూనియర్ సిఈసిలో 457 మార్కులతో బల్లిపరు ప్రథమ స్థానం సాధించారు. రెండవ సంవత్సరంలో 849 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు అందులో 744 మంది విద్యార్థులు పాస్ అయినారు 87.63% ఫలితాలు సాధించటం జరిగింది. సీనియర్ ఎంపీసిలో 977 మార్కులతో పి.గౌతమీ ఐఐటి ఈడుపుగళ్ళు, సీనియర్. బైపిసిలో 975 మార్కులతో ఆర్.హారిక ఐఐటి ఈడుపుగళ్ళు, సీనియర్ ఎమ్ఈసీలో 938 మార్కులతో జయశ్రీ జగ్గయ్యపేట సీనియర్ సిఈసిలో 929 మార్కులతో పి.అక్షిత జగ్గయ్యపేట ప్రథమ స్థానం సాధించారు. సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని అభినందించటం జరిగినది.

# అభివృద్ధి పనుల్లో భాగంగా కొట్టించిన సర్కారు కంపను ప్రోగు బహిరంగ వేలం పాట

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** శ్రీ కోటిలింగ హరిహర మహా క్షేత్రంలో దేవస్థాన అభివృద్ధి పనుల్లో భాగంగా కొట్టించిన సర్కారు కంపను ప్రోగు చేసుకొని హక్కు పాటను ది 15- 4 -24 అనగా సోమవారం ఉదయం 11 గంటలకు దేవస్థాన ఆవరణ యందు దేవస్థానం అధికారులు చ బహిరంగ వేలం పాట నిర్వహించబడును అని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి అయిన బి రవీంద్రబాబు తెలియజేశారు పాటల పాల్గొనేవారు డిపాజిట్ గా రూ:10,000/-చెల్లించి పాటలో పాల్గొనగలరు.

**కుమ్మరపురుగుపాలెంలో**

**శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి**

# ప్రత్యేక పూజలు



**నరసాపురం/మొగల్తూరు ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) ;** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కే.పీ. పాలెం సౌత్ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి ఆలయం నందు జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం భక్తులు అమ్మవారికి ఆలయమునందు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. జాతర మహోత్సవ ముగింపు సందర్భంగా శనివారం ఉదయం శ్రీ శ్రీ శ్రీ పుంతలో ముసలమ్మ అమ్మవారి ఆలయం నందు అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**పేదలను లక్షాధికారులు చేసేందుకే**

# సూపర్ సిక్స్ పథకాలు

**- శ్రీరామ్ నిహార్ బాబు**



**జగ్గయ్యపేట ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** పేదలను లక్షాధికారులు చేసేందుకే తెలుగుదేశం బిజెపి జనసేన కూటమిలో చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టారని శ్రీరామ్ నిహార్ బాబు అన్నారు. పట్టణంలోని 40వార్డు లో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి శ్రీరామ్ తాతయ్య సోదరుడైన శ్రీరామ్ సాయి కుమారుడు శ్రీరాం నిహార్ బాబు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిహార్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదలను లక్షాధికారులు చేయడానికి ఉపయోగపడతాయని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం గా ఇవ్వడం వల్ల ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 3వేలు ఐదు సంవత్సరాలకి 15వేలు ఆదా అవుతాయని. స్కూల్ కి వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి 15వేలు ఇవ్వడం వల్ల ఇద్దరు పిల్లలు ఉన్న కుటుంబానికి సంవత్సరానికి 30,000 ఐదు సంవత్సరాలకు 1,50,000/- అందుతాయని అన్నారు. ప్రతి మహిళకు నెలకు 1500 ఇవ్వడం వల్ల ప్రతి మహిళకు సంవత్సరానికి 18000 ఐదు సంవత్సరాలకు 90000 అందుతాయని, ప్రతి రైతుకు సంవత్సరానికి 20 వేల ఆర్థిక సహాయం ఇవ్వడం వల్ల ఐదు సంవత్సరాలకు లక్ష రూపాయలు అందుతాయని, యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలతో పాటు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 ఇవ్వడం వల్ల సంవత్సరానికి 36000 ఐదు సంవత్సరాలకు 1,80,000 అందుతాయని. అంతేకాకుండా రాష్ట్రంలో మహిళలు ఎక్కడికైనా వెళ్లాలంటే ఆధార్ కార్డు చూయించి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చని ఇలా సూపర్ సిక్స్ పథకాలతో కుటుంబంలో అందరికీ మేలు జరిగేలా సంవత్సరానికి సుమారు ఒక లక్షా పదివేలు ఐదు సంవత్సరాలకు ఐదు లక్షల 50 వేలు ప్రతి కుటుంబానికి చేరతాయని. కావున ఓటర్లందరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీరాం తాతయ్య. పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని చిన్నిని గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పేరం సదేశ్వరరావు, మొగిలి శ్రీను, షేక్ షరీఫ్, భూక్యా హరీష్, సూరం సుదీర్, గంధం చందు, పంగా వాసు, సచ్చుయస్వంత్ , మొగిలి భాను, చెరుకూరిఅనిల్ కుమార్, ఈమని సాయి, త్రిసాంత్, శ్రీ రాం ప్రసాద్, మరియు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రభంజనం

**తెలుగులో 99 మార్కులు సాధించిన విద్యార్థిని ఆశా**

**జిల్లాస్థాయి ఫలితాలలో రెండవ స్థానంలో సెకండియర్ విద్యార్థులు**

**మూడవ స్థానంలో మొదటి సంవత్సరం విద్యార్థులు**

**విద్యార్థులు,ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు**



**వేపాడ, ఏప్రిల్, 12 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రం వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. అలాగే ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు 83.08 శాతంతో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలవగా,62శాతం ఉత్తీర్ణతతో మొదటి సంవత్సరం ఫలితాలలో మూడువ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ కిలపర్తి అప్పారావు తెలిపారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ సెకండియర్ (బైపీసీ) విద్యార్థిని టి.జయశ్రీ 785 మార్కులు సాధించగా,కే.రేణుక అనే విద్యార్థిని 779 మార్కులు సాధించిందన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో (ఎంపీసీ)గ్రూప్ కి చెందిన ఏ.భూమిక 409మార్కులు సాధించగా,389 మార్కులు సాధించిన శ్రీ సాయిలను కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు అభినందించారు. మా కళాశాలలో అధ్యాపకుల నిరంతర కృషితో,విద్యార్థుల సాధన ఫలితంతో ఉత్తమ ఫలితాలు సాధించగా,తెలుగులో ఆశా అనే విద్యార్థిని 100/99 మార్కులు సాధించింది. మ్యాథ్స్ లో 75/75 బోటనీ,జువాలజీ లో అత్యధిక మార్కులు సాధించిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు ప్రత్యేకంగా అభినందించారు.

# విద్యార్థులకు జీవితములో సక్సెస్ ఎలా సాధించాలి

## విషయంపై బోధించిన గౌహతి ఐ ఐ టి కాలేజ్ ప్రొఫెసర్





**ఆగిరిపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** అగిరిపల్లి మండలం మాదల వారి గూడెంలో గల లింగయ్యాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ లో గౌహతి ఐ ఐ టి కెమికల్ ఇంజనీరింగ్ కాలేజీ సీనియర్ ప్రొఫెసర్ ఉప్పులూరి రామ్ గోపాల్ చే విద్యార్థులకు జీవితంలో సక్సెస్ అనేది ఎలా సాధిం చాలి అనే విషయంపై అవగాహన కల్పించారు.

రామ్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎల్లప్పు డూ మంచి ఆలోచనలు అవసరమని, సర్వమత గ్రంథాలను ఆదర్శంగా తీసుకోవా లని, స్వధర్మాన్ని పాటించాలని, ఆలోచన లను క్రమబద్ధీకరించుకోవాలని, శరీరానికి ఆత్మకు ఉన్న తేడాను గమనించాలని , ఆహారపు అలవాట్లను కూడా కంట్రోల్ చేసుకోవాలని, సృజనాత్మకత విలువలను పెంపొందించు కోవా లని, చరవాణి వాడకాన్ని కూడా కంట్రోల్ చేసుకోవాలని, ప్రతి విషయములోను టైమ్ పంచు వాలిటి మెయింటెన్ చేయాలనీ, తమ పనులపై శ్రద్ధ వహించడం మొదలగు విషయాలపై విద్యార్థులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమము అంతయు నెక్కలం అడ్డ రోడ్డులో గల వేదాంత సైన్స్ అండ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము తరఫున డీజే ముని దాస్, పీతాంబరి కృష్ణదాస్, మురళీధర్,కృష్ణ మిశ్రా మొదలగువారు హాజరయ్యి కార్యక్రమం నిర్వహించారు .ఈ అవగాహన కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ రవీంద్ర కృష్ణ, హెచ్ ఓ డి శ్రీనివాస్, కాలేజీ స్టాఫ్, పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో జడ్పీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



**చౌడేపల్లి,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక) :** ఏపీ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో చౌడేపల్లి ప్రభుత్వ బాలికల జెడ్పి జూనియర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ కనపరిచినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు.తెలుగు మీడియం నుండి వచ్చిన విద్యార్థులతో ఆంగ్ల మీడియంలో విద్యబోధన చేసి అత్యున్నత ఫలితాలు రాబట్టమన్నారు.

ఇంత గొప్ప ఫలితాలు సాధిం చినందుకు విద్యార్థినులకు,వారి తల్లితండ్రులకు, సహకరించిన అధ్యా పక బృందానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 9మంది,సీఈసీలో 6 మంది ఉత్తీర్ణత సాధించా రన్నారు.మొత్తం రెండు గ్రూపులలో కలిపి 22 మంది విద్యార్థులకుగాను 15 మంది పాస్ కావడంతో ఉత్తీర్ణత శాతం 64 సాధించడం జరిగిందన్నారు.భవిష్యత్తులో మరింత గొప్ప ఫలితాల సాధనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# టిడిపి గూటికి చేరిన ఆర్యవైశ్య సంఘ నాయకులు



**డోన్ మార్చి 12 (ఆంధ్రపత్రిక):** డోన్ లో టిడిపి గూటికి ఆర్యవైశ్యులు వలస బాట పట్టారు. శుక్రవారం టిడిపి అభ్యర్థి కోట్ల విజయ సూర్యప్రకాశ్ రెడ్డి సమక్షంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ శేషశయన గుప్తా, జీవన్ ప్రకాష్, కాసుల రాజశేఖర్ తో పాటు పలువురు ఆర్యవైశ్య సంఘ నాయకులు టిడిపి లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హరికిషన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజనారాయణమూర్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణిరాజ్, వలసల రామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ టీఇ కేశన్న గౌడ్,సుధీష్ రాజ్, చంద్రపల్లి వెంకటరమణ ఆచారి, దేశం నాయకులు .మర్రి రమణ, ఓబులాపురం శేషిరెడ్డి ,చిట్యాల మద్దయ్య గౌడ్, ఓం ప్రకాష్, కేఈ శ్యాంబాబు, చిన్న పూజర్ల ఎల్లా గౌడ్, ఆలా మోహన్ రెడ్డి, బుక్ స్టాల్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**చౌడేపల్లి,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో చౌడేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో,అసాధారణ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 48 మంది పాసై 70 శాతం ఉత్తీర్ణత సాధించగా,మొదటి సంవత్సరంలో 81 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 40 మంది విద్యార్థులు పాసై 49 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.ఇక మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకుగాను టి.నందిని 390,ఎంపీసీలో 470 మార్కులకుగాను పి.సుప్రియ 345,సీఈసీలో 500 మార్కులకుగాను ఎన్.జశ్వంత్ 388 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారన్నారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపీసీలో 1000 మార్కులకుగాను వై.హర్షిత 750,ఎంపీసీలో కె.యస్వంత్ 700 మార్కులు సాధించి సత్తా చాటారన్నారు.ప్రైవేటు కళాశాలకు దీటుగా తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేస్తామన్నారు.ఇంత గొప్ప ఫలితాలను అందించిన విద్యార్థులు వారి తల్లి దండ్రులు మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# బీసీవై నాయకులు,కార్యకర్తల విస్తృత ప్రచారం



**చౌడేపల్లి,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** భారత చైతన్య యువజన పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.మండలానికి చెందిన హరియాదవ్,సురేంద్ర యాదవ్,మోహన్ కుమార్ సత్య,బీసీ యువజన పార్టీ కార్యకర్తలు,ఆర్సీవై అభిమానులు ప్రచారంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా పుదిపట్ల,29-A. చింత మాకులపల్లి, వెంగళపల్లి,పెద్ద కొండామర్రి,గడ్డం వారి పల్లి,పరికిదొన,పందిళ్లపల్లె పంచాయతీలలో శుక్రవారం ప్రచారం సాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవినీతి రహిత పాలన భారత చైతన్య యువజన పార్టీతోనే సాధ్యమన్నారు.అదేవిధంగా యువతకు ఉపాధి,రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు.ప్రతీ ఒక్కరైతు వద్దకు, పుంగనూరు నియోజకవర్గంలో చెరకు రైతు గుర్తుకు ఓటు వేయండి,రైతు బిడ్డను రామచంద్ర యాదవ్ ని పుంగనూరుకి రాజును చేద్దామన్నారు.పుంగనూరు నియోజకవర్గంలో అవినీతిని ఎండగట్టిన నాయకుడు,పుంగనూరు నియోజకవర్గానికి కాబోయే ఎమ్మెల్యే రామచంద్ర యాదవ్ కు కేటాయించిన చెరకు రైతు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పొన్నూరులో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పొన్నూరు,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** పొన్నూరు పట్టణం రూరల్ మండలంలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

11 కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

# సిద్ధం సభకు వెళ్లే బస్సుకు డ్రైవర్ ఆయనే

## సిద్ధం సభకు వెళ్లే బస్సు నడిపిన ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి

## స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచిన డ్రైవింగ్ ఫోటో



**పొన్నూరు ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** తాను వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మాత్రమే కాదు, ఎన్నికల్లో విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలిపొందిన తర్వాత పొన్నూరు అభివృద్ధి రథచక్రాలు నడిపే డ్రైవర్ కూడా తానేనని అర్థం వచ్చేలా సిద్ధం సభకు వెళ్లే బస్సు నడిపారు అంబటి మురళీకృష్ణ. శుక్రవారం గుంటూరులో జరిగే సిద్ధం సభకు పొన్నూరు నుండి బయలుదేరే బస్సు అంబటి మురళీకృష్ణ నడిపారు. దీంతో వైకాపా శ్రేణుల్లో జోష్ నిండింది. అంబటి బస్సు డ్రైవింగ్ చేయటం స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచింది. పొన్నూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి అంబటి అన్ని తానై ముందుకు సాగుతున్నారు. ఒకరోజు ఆటో నడుపుతూ, మరో రోజు ఆమ్లెట్ వేస్తూ, ఇంకో రోజు బజ్జీలు వేస్తూ వెరైటీగా ప్రచారంలో పాల్గొన్నారు. మనమంటే మామూలు కాదు మామ....... మాస్ అంటూ ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఆయన ప్రచార శైలి పొన్నూరు ప్రజలను ఎంతో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే గ్రామాల్లో, పట్టణంలో ఆయన ప్రచారం ముమ్మురంగా కొనసాగుతుంది.

# ఎన్నికల ప్రక్రియ విజయం చేయాలి: ఆర్వో అంబారిస్



**నరసాపురం:ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):** సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిఓలు, ఏపీఓలను ఆదేశించిన ఆర్డీవో, నరసాపురం నియోజకవర్గ ఆర్వో డా. యం అచ్యుత అంబరీష్ ఆదేశించారు.శుక్రవారం స్థానిక వైయన్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం నరసాపురం, మొగల్తూరు మండలాలకు సంబంధించి పిఓలు, ఏపీవోలకు శిక్షణా తరగతుల ఆర్థిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులకు ఎన్నికల ప్రక్రియ పై ఈవీఎం, వివి ప్యాడ్స్, హ్యాండు బుక్కు, మ్యాన్యువల్ పై ఆర్డీవో శిక్షణ ఇచ్చారు. మాక్ పోల్ నిర్వహణ తదితర అంశాలను విపులంగా వివరించారు. పోలింగు విషయాలకు సంబంధించిన అన్ని విషయాలను క్షుణ్ణంగా ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. భారత ఎన్నికల సం ఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరి పాటించాలన్నారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన పుస్తకములను బాగా చదువుకుని ఏమైనా సందేహాలు ఉంటే వెనువెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు.పోలింగు సమయములో ప్రభుత్వ అధికారులు ఇచ్చిన ఆహారము, మంచినీరు,అల్పాహారం మాత్రమే తీసుకో వాలన్నారు. రాజకీయ పార్టీలు సంబంధించిన వ్యక్తులు ఇచ్చిన వస్తువులు, ఆహార పదార్థములు గాని ఏ విధమైనవి తీసుకో కూడదని ఆదేశించారు. పోలింగు కేంద్రాల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఎన్నికల అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేసి ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని ఆర్డీవో యం. అచ్యుత అంబరీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు యన్.యస్.యస్. ప్రసాదు, మున్సిపల్ కమీషనరు డా. కె వెంకటేశ్వర రావు, యంపిడివోలు వి.రామారావు, ఉండు బాబ్జి రాజు, ఎన్నికల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ దొంగిలించిన ఆందోళన అవసరం లేదు: ఎస్సై నారాయణరెడ్డి



**రెంటచింతల ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** స్మార్ట్‌ఫోన్ పోయినా చోరీకి గురైనా సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లో రికవరీ చేయడం సులభతరంగా మారిందని ఎస్ఐ నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రెంటచింతలలో పోలీస్ స్టేషన్లో ఫిబ్రవరి కానుక మాత తిరుణాల సందర్భంగా ఇద్దరు వ్యక్తులు తమ ఖరీదైన ఫోన్లను పోగొట్టుకోవడంతో వాటిని రికవరీ చేసి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొబైల్ పోగొట్టుకున్న వారంతా మొబైల్ కోసం కాకుండా అందులోని డేటా కోసం తపన పడుతుంటారని ఈ రోజుల్లో విద్య, వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్యం, బ్యాంకింగ్, రాజకీయం వంటి ప్రతి సమాచారాన్ని మొబైల్‌లోనే నిక్షిప్తం చేసుకుంటున్నారన్నారు. వ్యక్తిగత, ఆఫీస్ సమాచారాన్ని కూడా సాఫ్ట్‌కాపీల రూపంలో భద్రపరచుకుంటున్నారని ఒక్క మాటల్లో చెప్పాలంటే దైవందిన జీవితంలో ఫోన్ కీలకంగా మారిందని ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ పోయినా.. పోగొట్టుకున్నా.. డేటా చోరీకి గురైనా సున్నితమైన అంశాలు బయటికొచ్చే ప్రమాదం ఉంది. అందుకే పోలీసు శాఖ వినూత్న సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చి మొబైల్ ఫోన్ 24 గంటల్లోపే రికవరీ చేసేలా చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఇక నుంచి ఫోన్ పోగొట్టుకున్నా టెక్నాలజీ ద్వారా గుర్తించవచ్చు అని అన్నారు.

ఇక సెల్‌ఫోన్ వినియోగదారులకు అవగాహన కల్పించేందు కు ఏర్పాట్లు చేస్తున్నారు అని ఎస్సై తెలిపారు.ఫోన్ పోయినా దొంగిలించబడ్డ వెంటనే ఫిర్యాదు చేస్తే మొబైల్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేసి సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని అనంతరం బాధితులకు అందిస్తున్నామని ఎస్సై తెలిపారు ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# బీసీల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్.**





**వేపాడ, ఏప్రిల్,12(ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో బీసీల అభ్యున్న తికి కృషి చేస్తున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని,బిసిల అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని సింగరాయి గ్రామంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ అధ్యక్షతన గ్రామ టిడిపి నాయకుడు నిరుజోగి అమ్మతల్లి నాయుడు సారధ్యంలో ఏర్పాటుచేసిన జయహో బిసి సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ వైఎస్ జగన్ నవరత్నాల పేరుతో నవ మోసాలు చేసి బీసీలను తుంగలో తొక్కారన్నారు.నాడు తెలుగుదేశం హయాంలో అన్ని వర్గాల బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా అనేక పథ కాలను అందజేసిన గనత టిడిపికే దక్కుతుందన్నారు. అలాగే బీసీలకు ప్రత్యేక చట్టం ద్వారా రక్షణ కల్పించే బాధ్యత చంద్రబాబు తీసుకున్నారని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వం కావున అర్హులైన అందరికీ 50ఏళ్లకే పింఛన్ పథకం రూ. 4వేలు చేస్తున్నారని,వికలాంగులకు రూ. 6వేలు పెంచి ఇచ్చేందుకు చంద్రబాబు నిర్ణయించారని, అలాగే మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అమ్మకు వందనం ఉచిత బస్సు ప్రయాణం మహిళ నిధి ద్వారా ప్రతి ఆడపిల్లకు రూ. 1,500లు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు.ఈ పథకాలన్నీ సద్వినియోగం చేసుకోవాలంటే శృంగవరపుకోట ఎమ్మెల్యేగా కోళ్ల లలిత కుమారిని, విశాఖ పార్లమెంటు ఎంపీగా శ్రీ భరత్ ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సుంకరి అప్పారావు, నాయకులు,గోగాడ జగన్నాథం నాయుడు,నిరుజోగి నారాయణ మూర్తి,దుల్ల వెంకటరమణ, వేచలపు జగ్గు బాబు, గోకేడ నాగభూషణం,నిరజోగి దాలి నాయుడు రంభ శంకరరావు, సేనాపతి అప్పారావు,గణేష్, కొప్పల అప్పారావు, జొన్నపల్లి సత్తి బాబు భోజంకి మహేష్, లక్ష్మణరావు, గోకాడ అచ్చం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాల వద్ద పటిష్ట బందోబస్తు



**బాపట్ల ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** ముస్లిం సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేసి వాటిని విరమించి ఏప్రిల్ 11న 'ఈద్ ఉల్ ఫితర్' (రంజాన్ పండుగ) జరుపుకున్న మరునాడు సముద్రతీరాలకు వచ్చి స్నానాలు ఆచరించడం ఆనవాయితీగా వస్తున్నది. దీనిని దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 12న శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం సముద్రతీరాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినారు.

పోలీస్ అధికారులు, సిబ్బంది సముద్రతీరాలలో గస్తీ తిరుగుతూ ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిత్యం పర్యవేక్షిస్తు, సముద్రంలో నిర్దిష్ట లోతును దాటి వెళుతున్న వారిని ఎప్పుడికప్పుడు అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా హెచ్చరిస్తూ అప్ర మత్తం చేసినారు. ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేసి, సముద్ర స్నానానికి వచ్చిన యాత్రికులు ప్రశాంత వాతావరణంలో ఆహ్లాదకరంగా గడిపి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేవిధంగా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకు న్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ సిహెచ్.మురళీకృష్ణ సూర్యలంక సముద్రతీరంలో తీసుకున్న భద్రత ఏర్పాట్లను బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వై.శ్రీహరి, మెరైన్ సిఐ పవన్ కిషోర్ లతో పాటు స్వయంగా పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలుసూచనలు చేసినారు.

# మాజీ సర్పంచ్ రమాదేవి ని కలిసిన కరణం బలరామకృష్ణమూర్తి



**వేటపాలెం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** వేటపాలెం పంచాయితీ మాజీ సర్పంచ్ కర్పూరపు రమాదేవిని శుక్రవారం చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కలవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ తాము, తమ వర్గీయులు కరణం వారి నాయకత్వంలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబుకు తన పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బొడ్డు సుబ్బారావు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్న కరణం గీత



**చీరాల, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** చీరాల వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు భార్య కరణం గీత చీరాల మున్సిపాలిటీ లోని పలు వార్డుల్లో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. శుక్రవారం 9వ వార్డులో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కరణం కుటుంబానికి మద్దతుగా నిలిచి ఓటు వేయవసిందిగా ప్రజలను కోరారు. ప్రియతమా ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, పేదల ఇళ్లల్లో మరింత వెలుగులు నిండాలన్న మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కొనసాగాలంటే తమ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తు పై వేసి చీరాల ఎమ్మెల్యే అభ్యర్థిగా కరణం వెంకటేష్ బాబుకు, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేష్ కు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, గోరంట్ల సుధరాణి, గౌర్రెముచ్చు సోనీ, గట్టు జగదీష్, గౌర్రెముచ్చు రాజేష్, మల్లెల మేరీ,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి,క్లస్టర్-1 మహిళా అధ్యక్షురాలు ఈశర్ల సుజాత,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా,కోడూరీ నాగజ్యోతి,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ,చైర్మన్,వైస్ చైర్మన్, మునిసిపల్ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిలు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబం అంతా సుఖశాంతులుగా వుండాలి

**- తలారి వారి నూతన గృహ ప్రవేశానికి హాజరైన ప్రముఖులు**



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** తలారి కుటుంబంతా సుఖశాంతులుగా వుండాలని గురురాజ్ దేశయ్ పేర్కొన్నా రు. శుక్రవారం నందవరం మండల కేంద్రం నందు కోటా వీధి నందు తలారి సి.నాగవేణి. భీమన్న లు ఏర్పాటు చేసుకొ న్న నూతన గృహాన్ని వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి గృహ ప్రవే శం చేశారు. అనంతరం ముఖ్య అతిథి గా గురురాజ్ దేశయ్ విచ్చేసి దేవునికి అక్షింతలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు బంధువులు. మిత్రులు. జర్నలిస్టులు దేవునికి అక్షింతలు వేసి తలారి కుటుంబాన్ని చల్లగా చుడాలని దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీల నాయకులు రామన్న గౌడ్. షాదిక్. తోట పాండు. సలీం. జర్నలిస్టులు జె. బాబురాజు. కుమార్ భీమ శేఖర్. రాజు. పార్థు. గోవిందు. హనుమంతు. ఉరుకుంది. నాగేష్. ఈరన్న తదితరులు పాల్గొన్నారు

# దుష్టశక్తులకు బుద్ధి చెప్పాలి

**వైఎస్ఆర్సీపీ యువనేత ప్రదీప్ రెడ్డి**



**మంత్రాలయం : పెద్దకడబూరు ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** పెద్ద కడబూరు మండలంలోని బసలదొడ్డి గ్రామం లో శుక్రవారం గడపగడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సీపీ యువనేత వై.ప్రదీప్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరున్న మంత్రాలయం నియోజకవర్గంలో కొన్ని దుష్ట శక్తులు ప్రవేశించాయని అలాంటివారికి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మే 13 న జరిగే ఎన్నికలలో ఒక ఓటు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కు, మరొకటి ఎంపీ బి వై రామయ్యకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు వైసిపి మండల నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీపీ,జడ్పిటిసి, ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పెట్రోలు బంకు ప్రారంభం

**- ముఖ్య అతిథులుగా ప్రముఖులు**



**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** మండల పరిధిలోని కలుగొట్ల రోడ్డు నందు వైసిపి కౌన్సిలర్ నాగశేష ప్ప ఏర్పాటు చేసుకొన్న నూతనంగా పెట్రోలు బంకు ను ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక లు ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి. ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక వీరిని కౌన్సిలర్ నాగశేష పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథులుగా ప్రముఖులు హాజరైన మాచాని సోమనాథ్. బుట్టా నీలకంఠప్ప.మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆర్. చంద్ర శేఖర్ రెడ్డి. నాగాలాపురం చంద్ర శేఖర్ రెడ్డి వీరందరిని కౌన్సిలర్ నాగశేష ప్ప పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

## ఘనంగా జెవిఎస్ వేణుగోపాల్
# జన్మదినోత్సవ వేడుకలు



**హిందూపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** పట్టణంలోని జెవిఎస్ ప్యారడైజ్ లో శుక్రవారం సమాజ సేవకుడు, తెలుగు యువత జెవిఎస్ వేణుగోపాల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన స్నేహితులు, శ్రేయోభిలాషులు, అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి జెవిఎస్ వేణుగోపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా వృద్దాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా జేవీఎస్ ఫౌండేషన్ తరపున విద్య, వైద్య రంగాలతో పాటు అనేక రకాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాల ముందుకు తీసుకురావడానికి జేవిఎస్ వేణు గోపాల్ ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఏడాది పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేస్తూ పరీక్షల్లో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేస్తున్నారన్నారు. ఇదేవిధంగా ఆపదలో ఉన్నవారికి తన వంతు సహాయ సహకారాలు అందించి వారికి చేదోడు వాదోడుగా నిలుస్తున్న జెవి వేణుగోపాల్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అండగా నిలవాలని వక్తలు ఆకాంక్షించారు.

## ఇంటర్ ఫలితాల్లో
## మెరిసిన బాలయేసు
# విద్యా కుసుమాలు....

**హిందూపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** 2024 మార్చి నెలలో జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షా పలితాల్లో బాలయేసు జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని సాధించడంతో పాటు అత్యధిక మార్కులను సాధించారు. జూనియర్ యంపిసి గ్రూపులో 470 మార్కులకు ప్రహర్ష 463, షిమా సాదియా 461, యోగేష్ 453 బైపిసి గ్రూపులో 440 మార్కులకు జ్యోతి డోరిస్ 406, సిఇసి గ్రూపులో 500 మార్కులకు 459,ప్రియదర్శిని 430 మార్కులతో రాణించారు. సీనియర్ యంపిసి గ్రూపులో ప్రవీణ్ 962, మధుసూదన్ 948, వైష్ణవి 947 బైపి సి గ్రూపులో సుఫియ సారా 894, సిఇసి గ్రూపులో మొహమ్మద్ యాసిన్ 890, సానియా సుబాని 882 మార్కులు సాధించారు. మొదటి సంవత్సర ఫలితాల్లో 400 మార్కులు సాధించిన విద్యార్థులు 16 మంది ఉన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ యం. శౌరి రెడ్డి, ప్రెసిడెంట్ బలరామి రెడ్డి, కరస్పాండెంట్ ప్రతాప రెడ్డి అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



# డోన్‌లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం లేదు

**- బుగ్గనకు వత్తాసు పలుకుతున్న అధికారులు**
**- మాజీ కేంద్రమంత్రి టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య**



**డోన్, ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం లో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని నమ్మకం తమకు లేదని, పోలీసులు తమపై అక్రమ కేసులు బనాయిస్తూ అధికార పార్టీకి నాయకులకు వత్తాసు పలుకుతున్నారని వెంటనే డోన్ లో పోలీసు అధికారులను మార్చాలని మాజీ కేంద్రమంత్రి డోన్ టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు . పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ యంత్రాంగం పనితీరుపై తీవ్రంగా మండిపడ్డారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి వస్తే తమపై ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రోడ్ సైడ్ ఉన్న చలివేంద్రంలోని నిర్వాహకులు ఎండలో ప్రార్థనలు చేసి వచ్చిన ముస్లిం సోదరులకు కొంతమంది యువకుల కోరిక మేరకు వాటర్ ప్యాకెట్లు మజ్జిగ అందజేస్తే తమపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని అన్నారు. డోన్ లో మంత్రి బుగ్గన ఇష్టానుసారంగా, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులు మాత్రం కళ్ళు లేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారు ఆరోపించారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందుకు పిలిచి రాజకీయ కండువాలు కప్పిన ఎందుకు ప్రశ్నించలేదని మండిపడ్డారు. పబ్లిక్ స్థలంలో పార్కులో ప్రెస్ మీట్ లు పెట్టి ప్రసంగించడం ఎన్నికల కోడ్ కు వర్తించదా అని ప్రశ్నించారు. ప్రతిరోజు గ్రామీణ ప్రాంత నాయకులకు లక్షలాది రూపాయలను తాయిలాల రూపంలో విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తున్న ఎందుకు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అంతేగాక వాచ్ లు, డబ్బులు పంచుతున్న ఎన్నికల అధికారులు ఎక్కడ ఉన్నారని మండిపడ్డారు. అబద్ధర్మ మంత్రికి ఎంతమంది పోలీసులు ఎస్కార్ట్ గా ఉన్నారని, పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికలు సజావుగా జరపాలని ఓటమి భయంతో మంత్రి బుగ్గన అధికారాన్ని దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. డోన్ డి.ఎస్.పి తో పాటు పోలీసు అధికారులను వెంటనే మార్చాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులు పెడితే ఎవరు భయపడరని బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, వచ్చేది మా ప్రభుత్వమేనని టిడిపి అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. టిడిపి పట్టణ కార్యదర్శి డిష్ రఫీ మాట్లాడుతూ రంజాన్ పండుగ రోజు తమపై అక్రమ కేసులు పెట్టి తమ కుటుంబాలు కన్నీరు పెట్టుకునేలా మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండల్లో ప్రార్థన చేసిన ముస్లింలకు మజ్జిగ మంచినీరు పంచడం అన్యాయమని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే బుగ్గన ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని డిష్ రఫీ అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ టి ఇ శేషపని గౌడ్, మాజీ సర్పంచ్ టిఈ కేశవయ్య గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి, ఓబులాపురం శేసిరెడ్డి, ముస్లిం మైనారిటీ నాయకులు అన్వర్ భాష, టిడిపి పట్టణ కార్యదర్శి డిష్ రఫీ, సామాజిక కార్యకర్త మహమ్మద్ రఫీ,తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు

**బంగారుపాళ్యం-ఐరాల-ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో ఎక్కడికక్కడ వైసీపి పునాదులను మురళిమోహన్ పెకలిస్తున్నారు.మురళిమోహన్ హామీలతో నియోజకవర్గ ప్రజలు పులకించి పోయి గతంలో ఎన్నడూ లేని విధంగా వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి క్యూ కడుతున్నారు.శుక్రవారం ఐరాల పంచాయతీ, నాంపల్లె పంచాయతీ, పాతపాళ్యం పంచాయతీ, మొరంపల్లె పంచాయతీలకు చెందిన వైసీపి ముఖ్య నాయకులు టిడిపిలో చేరారు.మూడు దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి నమ్మకస్తులైన రంజిత్ రెడ్డి అతని కుటుంబ సభ్యులు,అనుచరులు దాదాపు 300 కుటుంబాలు, మొరంపల్లె దళితవాడలో 200 కుటుంబాలు పూతలపట్టు టిడిపి, జనసేన, బిజేపి పార్టీలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీ కండువాలను కప్పి, సాదరంగా పార్టీలోకి మురళిమోహన్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మాభిమానాన్ని తాకట్టు పెట్టి వైసీపీలో పని చేయలేకపోతున్నామని తెలిపారు.వైఎస్ ఫ్యామిలీకి పెద్ద అభిమానులుగా ఉన్న మేము ఇక్కడ నాయకుల వికృత చేష్టలకు విసుగెత్తిపోయి వైసీపీని వీడి టీడీపీలోకి వచ్చామన్నారు.చదువుకున్న వ్యక్తి,జర్నలిస్ట్ గా ప్రజల కష్టాలు తెలిసిన డాక్టర్ కలికిరి మురళీమోహన్ సారథ్యంలో పూతలపట్టులో సైకిల్ గుర్తును గెలిపించేందుకు అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు.చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు తనయుడు దగ్గుమళ్ల సుధాకర్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి గురజాల సందీప్, క్లస్టర్ ఇంఛార్జ్ మురళి,సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,దిలీప్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు లతా బాబునాయుడు,జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి తులసీప్రసాద్,జనసేన మండల అధ్యక్షులు పురుషోత్తం, జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ, జనసేన వీరమహిళ మహాలక్ష్మి, ఐరాల పంచాయతీ నాయకులు రంజిత్ రెడ్డి, సాయిరెడ్డి, హరిరెడ్డి, మొరంపల్లె పంచాయతీ నాయకులు ఆర్.లోకనాథ్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి,వి.రమేష్ రెడ్డి, వి.జగదీష్ రెడ్డి, ఏ.నిరంజన్ రెడ్డి, మహేష్ రెడ్డి,ప్రసాద్ రెడ్డి,చందు, మురళి,జయప్రకాశ్ రెడ్డి,నవీన్,శ్రీకాంత్,భరత్ రెడ్డి, తులసీ,అశోక్ రెడ్డి,మహేంద్రరెడ్డి,గణేష్ఆచారి,విజయ్ ఆచారి,ధనంజయ ఆచారి,దుర్గాప్రసాద్,సానే పవన్ కళ్యాణ్,ఎస్.భాస్కర్,రంజిత్ మురారీ,ఎస్.రమేష్ రాయల్,జి.రమేష్,ఆకాష్ రెడ్డి,కే.సుబ్రహ్మణ్యం, మునిరత్నం,లోకనాధం,సురేంద్ర,రవేష్,మునిరత్నం, కృష్ణయ్య,మధు, కే.మునిరత్నం, జి.రమేష్, హెూమేష్, యశ్వంత్, జగదీష్, ప్రవీణ్, జగపతి, లోకేష్, దొరబాబు, జ్యోతి, యుగంధర్, గణేష్, వరప్రసాద్, హరీష్, లారెన్స్, తులసీ, మిధున్, అంజలి, వినాయక, ప్రమీళ, హేమ, దీపు, టిడిపి, జనసేన, బిజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పత్తికొండలో బోరింగ్‌లకు మరమ్మతులు,
# తీరిన నీటి ఎద్దడి

**ఆంధ్రపత్రిక వార్తకు స్పందన**



**పత్తికొండ, ఏప్రిల్ 12, (ఆంధ్రపత్రిక) :** నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలోని ఎస్వి సుబ్బారెడ్డి నగర్‌లో పనిచేయని బోరింగ్‌కు గ్రామీణ నీటపారుదలశాఖ అధికారుల ఆదేశాలతో మెకానిక్ నాగరాజు, ఇంజనీరు రెడ్డి శుక్రవారం మరమ్మతు లు చేపట్టారు. ఆంధ్రపత్రికలో గతవారం మరమ్మత్తులు నోచుకోని బోరులతో నీటి ఇబ్బందులు పడుతున్న ప్రజలు అనే శీర్షికను వార్త రావడం జరిగింది.దీనిపై స్పందించిన అధికారులు బోరింగుకు మరమ్మతులు చేశారు. గ్రామపంచాయతీ ఇ.ఓ నరసింహులు ఆదేశాలతో పంచాయితీసిబ్బంది, మెకానిక్ నాగరాజు బోరింగ్ మరమ్మత్తులు చేసి నీళ్లు వచ్చే విధంగా చేయడం జరిగింది. దీంతో కాలనీవాసులు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. గత పది నెలలుగా మరమ్మత లకు నాచుకోక, నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులు పడినామని కాలనీవాసులు వాపోయారు. అధికారులు స్పందించి బోరింగ్ మరమ్మత్తులు చేయటంతో ఈ ప్రాంతంలో నీటి కొరత తీరిందని మహిళలు కాలనీవాసులు హుస్సేన్ పీరా, ఈరన్న స్వామి, ఇస్మాయిల్, షఫీ, రాముడు, రాజన్నలు ఆనందం వ్యక్తం చేశారు.

# వేసవి కాలంలో మీ పిల్లలు జాగ్రత్త....

**- చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్**

**హిందూపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక) :** వేసవి కాలంలో వండిన పదార్థాలు ఎండవేడికి త్వరగా చెడిపోతాయి. అలాగని ఫ్రిజ్ లో పెట్టుకుని తింటే, అధిక చల్లని పదార్థాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా పిల్లల్లో వాంతులు, విరేచనాలకు కారణం కావచ్చు. ఫ్రిజ్‌ల్లో కూలింగ్ నీరు తాగడం వల్ల పిల్లలు వెంటనే జబ్బుల బారిన పడే అవకాశాలు ఉంటాయి. మనలో చాలా మందికి వేసవి అంటే పెరుగుతున్న ఉష్ణోగ్రత, వేడి దుమ్ముతో కూడిన గాలి, తేమ, వడదెబ్బ, అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, ఇతర వ్యాధులు. వీటన్నింటి మధ్య, పిల్లలను చూసుకోవడం ఒక సవాలుగా మారుతుందని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రసాద్ర పేర్కొన్నారు. శుక్రవారం అయన ఆంధ్ర పత్రికతో మాట్లాడారు. సాధారణంగా పిల్లలు వేసవి కాలంలోనే చాలా చురుకుగా ఉంటారు. ఎందుకంటే పాఠశాలలకు సెలవు దినాలు కావటంతో చదువులు, హెూంవర్కుల కు విరామం కలుగుతుంది. ఈ సమయాన్ని పిల్లలు ఆటపాటలకు ఉపయోగిస్తారు. స్నేహితులతో సరదాగా గడపాలని కోరుకుంటారు. ఇలాంటి సమయంలోనే వేడి, సూర్యుని ప్రతాపం, దుమ్ము, కాలుష్యం వంటి అన్ని రకాల బాహ్య మూలకాలకు పిల్లలు బహిర్గతం అవుతారు. వేసవిలో పిల్లల సంరక్షణ కోసం కొన్ని సులభమైన చిట్కాలు ఎంతగానో దోహదపడతాయి. వేసవి కాలంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉంది. ఎండవేడి కారణంగా చిన్నారులు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అధిక వేడి వారిని అనారోగ్యం పాలు చేస్తుంది. శరీర ఉష్ణోగ్రతలు పెరగటం, నీరసం, వడబెబ్బకు గురికావటం వంటివి చోటు చేసుకుంటాయి. పిల్లలు రోజంతా హైడ్రేట్ గా ఉండేలా చూసుకోవాలి. ఏదో ఒకవిధంగా పిల్లలు ఆటలు మరియు అన్ని రకాల అవుట్‌డోర్ యాక్టివిటీల పట్ల ఆసక్తితో నీరును పెద్దగా సేవించరు. గంటల తరబడి దాహంతో ఉంటారు. దాహం చేసినప్పుడు నీరు సేవించటం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ స్థాయిని అలాగే ఉంచుతుంది. హైడ్రేట్ గా ఉండాలంటే కొబ్బరి నీరు, పండ్ల రసాలు, సిట్రస్ పండ్లు మరియు మజ్జిగ, నిమ్మకాయ నీరు, పండ్ల స్మూతీస్ వంటి సులభంగా లభించే ఇతరప్రత్యామ్నాయాలతోభర్తీ చేయవచ్చు.



**శీతల పానీయాలు వద్దు....**

అధిక ఉష్ణోగ్రత, కలుషితమైన నీరు, ఆహారం, వేడిని అధిగమించడానికి తీసుకునే శీతల పానీయాలు ఇలా కారణం ఏదైనా వేసవి సమయంలో పిల్లలు తరచూ అనారోగ్యం పాలవుతారు. బయట వాతావర ణం చాలా వేడిగా ఉండడం తద్వారా పిల్లల శరీర ఉష్ణోగ్ర త పెరగడం, ఎక్కువ చెమటలతో శరీ రంలో నీరు త్వరగా ఆవి రై వడదెబ్బకు దారితీస్తుం ది. ఎండలో ఎక్కువసేపు గడిపితే అధిక చెమట ద్వారా లవణాలు కోల్పో యి నీరసించిపోతారు. ముఖ్యంగా ఇంట్లో ఉండే చిన్న పిల్లల విషయంలోనూ జాగ్రత్త అవసరం.

**ఎండసమయంలో బయటకు అనుమతించకండి....**

ఉదయం, సాయంత్రం ఎండలేని సమయాల్లోనే పిల్లలను బయటికి అనుమతించటం శ్రేయస్కరం. ఎండ సమయంలో పిల్లలకి కథలు చెప్తూ, రైమ్స్,పాటలు పాడిస్తూ, పుస్తకాలు చదివిస్తూ, బొమ్మలు వేయిస్తూ, ఇంట్లో ఆడుకునే ఆటలు ఆడుకునేలా చూసుకోవాలి. కొబ్బరినీళ్లు, బార్లీ, సబ్జా, సగ్గుబియ్యం వంటి ద్రవాలు తాగించాలి. సీజనల్ ఫ్రూట్స్, అన్నీ రకాల ఆకుకూరలు, కూరగాయలు తినిపించాలి.రెండు పూటలు తప్పక గోరువెచ్చని నీటితో స్నానం చేయించాలి. శరీరంలో ఎక్కువ వేడిఉన్నట్టయితేతడిబట్టతో తుడుస్తుండాలి.

**ఇంట్లో చల్లని వాతావరణం ఉండేలా చూడాలి....**

ఇంట్లోకి వేడిగాలి నేరుగా చొచ్చుకు రాకుండా చుట్టూ మ్యాట్ లు వేలాడదీయాలి. ఇవి పూర్తిగా తడి ఆరిపోకుండా చూసుకోవడం వల్ల గదులన్నీ చల్లని వాతావరణాన్నికలిగి ఉంటాయి. పిల్లలకు పలుచటి, మెత్తటి కాటన్ దుస్తులు వేయాలి. బయటికి వెళ్లాల్సివస్తే గొడుగు, టోపీ,తప్పకుండా ధరించాలి. దాహంతో సంబంధం లేకుండా మంచి నీరు వారికి అందించాలి. సాధ్యమైనంత వరకు నిలువ ఆహారం జోలికి పోకుండా తాజా ఆహారం మాత్రమే పెట్టాలి. వేసవి కాలంలో బ్రేక్‌ఫాస్ట్ తరువాత నిమ్మకాయ రసం, ఖర్జూరం పిల్లలకు ఇస్తే జీర్ణశక్తి పెరుగుతుంది.

**తాజా ఆహారాన్ని అందించాలి....**

వేసవి కాలంలో వండిన పదార్థాలు ఎండవేడికి త్వరగా చెడిపోతాయి. అలాగని ఫ్రిజ్ లో పెట్టుకుని తింటే, అధిక చల్లని పదార్థాలు ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఏ మాత్రం అజాగ్రత్త వహించినా పిల్లల్లో వాంతులు, విరేచనాలకు కారణం కావచ్చు. ఫ్రిజ్ ల్లో కూలింగ్ నీరు తాగడం వల్ల పిల్లలు వెంటనే జబ్బుల బారిన పడే అవకాశాలు ఉంటాయి. ఎండాకాలం వచ్చే వ్యాధులు వేగంగా వ్యాపిస్తాయి. కళ్ళకలక, గవద బిళ్ళలు, టైఫాయిడ్, పొంగు, అతిసారా, కామెర్లు ఎక్కువగా వ్యాపిస్తాయి. ఈ వ్యాధుల విషయంలో అప్రమత్తగా ఉండాలి. పిల్లలు డీహైడ్రేషన్ కి లోనయినట్టు అనిపించినా ఉప్పు, పంచదార కలిపిన నీరు తాగించాలి.

**చెరువుల,నదుల వద్దకు ఈతకు వెళుతుంటే....**

చెరువులు.. బావులకు సరదాగా ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు మరింత జాగ్రత్తగా ఉండాలి. వేసవి కాలంలో పిల్లలను నీటికి దూరంగా ఉంచాలి. విద్యార్థులు స్నేహితులతో కలసి సరదాగా ఈతకు వెళ్తుంటారు.

కొంత మంది పాత బావుల్లో కూడ ఈతకు వెళతారు. ఇలాంటి సమయంలో కొన్ని ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉంటుంది. తల్లిదండ్రులు పిల్లలు ఈత కోట్టే ముందు పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలి. చిన్నారులను నీటికి దూరంగా ఉంచడమే మంచిదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వైఎస్సార్సీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం

## జగనన్నను మళ్ళీ సీఎం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారు



**హిందూపురం, ఏప్రిల్ 12 ( ఆంధ్రపత్రిక ):** వైఎస్సార్సీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని.. సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం లేపాక్షి మండలంలోని కొండూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కొండూరు, వడ్డిపల్లి, తిమ్మగానపల్లి, గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, వైస్సార్సీపీ వైయస్ఆర్సీపీ నాయకురాలు మధుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం దీపిక మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా....మీ చెల్లిగా... మీ అక్కగా.... మీ ముందుకు వస్తున్నానన్నారు. హిందూపురంలో గత 40 సంవత్సరాల నుండి టిడిపి పార్టీకి చెందిన వ్యక్తులే ఇక్కడ నుండి శాసనసభకు ఎన్నికవుతున్నారు. కాబట్టి హిందూపురం నియోజక వర్గంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని, రెండుసార్లు ఎమ్మెల్యేగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన బాల కృష్ణ గెలిచి హైదరాబాదులో ఉంటున్నారు తప్ప ఎప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో ఉండర న్నారు. నేను ఇక్కడ లోకల్ వ్యక్తి, మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడూ మీకు హిందూ పురం లోనే అందుబాటులో ఉంటా ఒక్కసారి అవకాశం ఇవ్వండి... హిందూపురం రూపరేఖలను మారు స్తానని తెలియజేశారు. అధికారంలోకి రావడానికి చంద్రబాబు గతంలో 600 హామీలు ఇచ్చారు. అధికారంలోకి రాగానే మేనిఫెస్టోనే చెత్తబుట్టలోకి వేశాడన్నారు.

జగనన్న మన కోసం ఇంటి వద్దకే పరి పాలనను తీసుకొని వచ్చాడని జగనన్న మనకోసం 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పథకాలు నేరుగా మన ఖాతాలలోకి వేశారు. మన జగనన్న కోసం మనం 2సార్లు బటన్ నొక్కి మళ్ళీ ముఖ్య మంత్రిని చేసుకుందామన్నారు. కావున ప్రజలు అత్యంత మెజారిటీతో ఓట్లు వేసి వేయించి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కేఈ శ్రీకాంత్ గౌడ్, వైస్ ఎంపిపి లీలావతి, ఎంపీటీసీ భాగ్యమ్మ చంద్ర, అగ్రి అడ్వైజరి బోర్డ్ చైర్మన్ ప్రభాకర్ గౌడ్, సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, వేణుగోపాల్ రెడ్డి, వసుంధర ప్రభాకర్, ఎంపీటీసీలు చలపతి, ప్రభాకర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రాచపల్లి మహేందర్ రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, తిమ్మారెడ్డి తదితర సర్పంచులు, ఎంపీటీసీలు,జెసిఎస్ కన్వీనర్లు, వార్డు మెంబర్లు,కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కో ఆప్షన్ మెంబర్స్, సింగిల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు నాయకులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు,గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, ఏప్రిల్ 12 ( ఆంధ్రపత్రిక ) :** మండలం కొటిపి గ్రామంలోని పురాతన రామాలయం పూర్వం నుండి పూజలందుకొంటూ ఉంది. ఇక్కడ రాముణ్ణి కొలిస్తే భక్తుల నమ్మకాలు నెరవేరుతాయని ప్రతీక. కాలక్రమేణా శిథిలమవుతున్న దేవాలయానికి పూర్వ వైభవం తేవడానికి గ్రామస్థులు ,భక్తులు నిర్ణయించి విషయాన్ని అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్రవాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు అరుణాచలరెడ్డి,భాగ్యమ్మల దృష్టికి తీసికొని వెళ్లగా వారు వెంటనే స్పందించి రామాలయం పునరుద్ధరణకు రూ. లక్ష రూపాయలు అందజేశారు. అరుణాచలరెడ్డి, భాగ్యమ్మల ఔదార్యానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సురేంద్రబాబు, శ్రీనివాసరావు, కొటిపి గ్రామ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మారథోత్సవం



**హిందూపురం, ఏప్రిల్ 12 ( ఆంధ్రపత్రిక ) :** మండలం లోని కొటిపిలో శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మాంథోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులోని వేలాది మంది భక్తులు రథోత్సవంలో పాల్గొన్నారు. ప్రతియేటా ఉగాది పర్వదినం అనంతరం మూడవరోజు రథోత్సవం జరిపించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. శ్రీ చౌడేశ్వరి మాతను దర్శించుకోడానికి బెంగళూరు నుండి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడ తరలివస్తుంటారు. భక్తుల కొంగు బంగారంగా పిలిచే చౌడేశ్వరి మాత ఉత్సవాలు గ్రామంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గ్రామ చెరువు కట్టపై వెలసిన అమ్మవారి అనుగ్రహం అత్యంత విశ్వసనీ యంగా ఉంటుందంటూ భక్తుల నమ్మకం ఇందులో భాగంగానే ప్రతి ఏటా ఉగాది పర్వదినం అనంతరం బ్రహ్మ రథోత్సవం జరుపుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు , పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యపాన నిషేధం పేరుతో....

# వైఎస్ జగన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ...



**హిందూపురం, ఏప్రిల్ 12 ( ఆంధ్రపత్రిక ) :** మద్యపాన నిషేధం పేరుతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష కోట్లు లూటీ చేశారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో కల్తీ మద్యంతో వేల మంది మహిళల మంగళసూత్రాలను తెంచిన వ్యక్తి జగన్ రెడ్డినన్నారు. జే బ్రాండ్ల ద్వారా దోచుకున్న లక్షల కోట్ల డబ్బును కంటెనర్ల ద్వారా ఎన్నికలు వైసీపీ నాయకులు తరలించి మద్యపాన నిషేధం అని చెప్పిన జగన్ ను అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వమే మద్యం అమ్మేలా చర్యలు చేపట్టారన్నారు. 2020 లో క్రిసిల్ చేసిన సర్వే ప్రకారం ఏపీలో దాదాపు 34.5 % మంది మద్యం సేవిస్తున్నారని తేలిందన్నారు. 2021 లో నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వేలో కూడా ఏపీలో దాదాపు 31.4 % మంది మద్యం సేవిస్తున్నారని స్పష్టం అయ్యిందన్నారు. మద్యపాన నిషేధంపై హామీ ఇచ్చిన జగన్ రెడ్డి నేటికీ ఒక్క డీ-అడిక్షన్ సెంటర్ ని కూడా ప్రారంభించలేదన్నారు. ఐదేళ్లలో మద్యం సేవించే వారి సంఖ్య పెరిగిందే కానీ తగ్గిన ధాఖలాలు లేవన్నారు. మద్యం మాఫియా ద్వారా జె గ్యాంగ్ లక్ష కోట్లను అప్పనంగా కొట్టేసిందని, జగన్ రెడ్డి లక్షల కోట్లు అవినీతి చేయడం కోసమే మద్యం అమ్మకాల్లో డిజిటల్ పేమెంట్లను నిషేధించారన్నారు. జగన్ హయాంలో మద్యం బ్లాక్ మార్కెట్ లో విచ్చలవిడిగా సరఫరా అవుతోందని, మద్యం బ్లాక్ మార్కెట్ అమ్మకాల డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు తరలిపోతుందన్నారు ఎన్నికల సమయంలో అక్రమంగా వైకాపా అభ్యర్థులకు మద్యం సరఫరాకు ఏపీ బేవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి ప్రణాళికలు రచించారన్నారు. మద్యం అమ్మకాల మీద వచ్చే ఆదాయాన్ని కూడా జగన్ రెడ్డి మరో ఇరవై ఏళ్లకు తాకట్టు పెట్టాడన్నారు. జగన్ రెడ్డి జే బ్రాండ్ కారణంగా జంగారెడ్డి గూడెంలో 25 మంది మరణించారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి జగన్ ట్రబుల్ ఇంజన్ సర్కార్ పోయి ఎన్డీఏ కూటమి డబుల్ ఇంజన్ సర్కార్ రావడం తథ్యమన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు డిఈ రమేష్, మాజీ సర్పంచ్ రాము, అమర్, బాచి, సుమో శీనా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో "వాణీ" జయభేరి..

# ఉత్తమ మార్కులతో ముందంజ




**వి.కోట ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):** మూడు దశాబ్దాలకు పైగా మండలంలో వేలాదిమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన సరస్వతి క్షేత్రం "వాణీ" మరోసారి విద్యారంగంలో తనకు తనే సాటి అని నిరూపించుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక వాణి జూనియర్ కళాశాల వికోట విద్యార్థులు అఖండ విజయం సాధించారు. ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపిసి విభాగంలో 1000 మార్కులకు గానూ ఎస్. కుమార్ రెడ్డి 965, టి. కావ్య 955, బైపిసి విభాగంలో జి. సోనియా 925, సీఈసీ నుంచి అక్షయ 956 మార్కులు సాధించారనీ కళాశాల అధినేత డా. డిఆర్ బాలగురునాథ్ తెలిపారు.

అదేవిధంగా ప్రథమ సంవత్సర ఫలితాలలో ఎంపిసి నుంచి 470 మార్కులకు గాను మైనావతి 461, దర్శిని 454, బైపీసీ విభాగం నుండి 440 మార్కులకు ఎస్. హసీనా 422, ఎస్. సలీహా అంజుమ్ 420, బి. అంకిత 416 మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారని తెలిపారు. ప్రథమ సంవత్సరం సీఈసీ నుంచి 500 మార్కులకు ఎస్. నజివుల్లా 462, శివ శంకర్ 456 మార్కులు సాధించారని బాలగురునాథ్ పేర్కొన్నారు.

ఫలితాల సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన కళాశాల అధ్యాపక బృందానికి అభినందనలు ,విద్యార్థులకు పుష్పగుచ్ఛలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్ , శ్రీనివాసులు, నాగరాజు ,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో గడిగే సోను ప్రతిభ



**ఎమ్మిగనూరు ,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని బనవాసి ఫారం గురుకుల పాఠశాలలో ఎంసిసి చదువుతున్న గడిగే సోను ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో తమ ప్రతిభను చాటుకుంది. శుక్రవారం ఇంటర్ పరీక్షలు ఫలితాలు విడుదలయ్యాయి. పట్టణంలో వీవర్స్ కాలనీ నివాసులైన గడిగే సోను ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంసిసి ఉత్తమ ఫలితాలు 460/470 మార్కులు సాధించి పెట్టింది. తల్లిదండ్రులు గడిగే చంద్ర శేఖర్. గడిగే పద్మావతి లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్. అధ్యాప కులు సిబ్బంది వీరందరు గడిగే సోను ను అభినందించారు.

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్ కుమార్,ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప



**బంగారుపాళ్యం,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాల మేరకు గురువారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని నలంగాడు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వైయస్సార్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్,ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప వైసిపి నాయకులతో కలిసి ఇంటి టింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచుతూ మళ్ళీ వైసిపికి ఓటు వేసి మళ్ళీ సిఎం గా జగన్మోహన్ రెడ్డిని చేయాలని తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాలయకరి కార్పొరేషన్ చైర్మన్ మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి,మాజీ ఎమ్మెల్యే లలిత థామస్,స్థానిక సర్పంచి ధనంజయ రావు, పాలాక్షిరెడ్డి,సుధాకర్ రెడ్డి,సింగలవిండో అధ్యక్షుడు దత్తాత్రేయరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కృపాసాగర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, రఘుపతిరాజు,రఘు,జగదీశ్వర్ రెడ్డి,ముబారక్ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ యువత ఉపాధ్యక్షులు కొత్తపలి మహేంద్ర,ఎస్సి సెల్ అధ్యక్షుడు నాగరాజ, యూత్ అధ్యక్షులు జగదీష్,శైలేష్ బాబు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిట్టపల్లి ద్రౌపధమ్మ గుడిలో అన్నదానం



**బంగారుపాళ్యం,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా పుతాలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని సంక్రాంతిపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల వారి దేవాలయంలో జరుగుతున్న మహాభారతం యజ్ఞంలో భాగంగా శుక్రవారం బలి రామునికి ప్రత్యేక పూజలు సంక్రాంతిపల్లి గ్రామానికి చెందిన కోడి.రూప కుమార్ కుటుంబ సభ్యులు ఘనంగ నిర్వహించారు. ముందుగా ధౌపధమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బలి రామునికి మేక పోతులను బలి ఇచ్చి అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి గ్రామానికి చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల

**సోమల,ఏప్రిల్12(ఆంధ్రపత్రిక):** సోమల మండలం లో ని శ్రీ కె.వి.ఎన్.ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ చదువుతున్న విద్యార్థి ని విద్యార్థులు గత నెలలో ప్రధమ ,ద్వితీయ సం.ల విద్యార్థులు పరీక్షలు కు హాజరయ్యారు. ఈ క్రమంలోద్వితీయ సంవత్సరం వారు 70 మంది హాజరయ్యారు .అందులో 40 మంది ఉత్తీర్ణత సాధించి 57 శాతంగాను ప్రధమ సం.లో 97 మం ది హాజరు కాగా 33 మంది ఉత్తీర్ణత సాధించి 34 శాతం గా నమోదైంది. ఈ క్రమంలో ద్వితీయ సంవత్సరం లో 1000 మార్కుల కుగాను ఎస్.స్వాతి ఎం.పి.సి.లో 897 మార్కుల ను బి.అనూష 819 మార్కులు సి.ఈ.సి.లోఎస్.సానియా బై.పి.సి.లో800 మార్కుల సాధించారు. అలాగే ఓకేషనల్ (వృత్తి విద్యా కోర్సులు) లో పి.చందన ,863 మార్కుల నుటీ. నాగ మని 860 మార్కుల ను,యోగీశ్వరి 854 మార్కుల ను నాగవేణి.బి.853 మార్కుల ను బి.నందిని.830 మార్కుల ను పి.అను 825 మార్కుల ను సాధించిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగధర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అధ్యాపకులు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ నంది జూనియర్ కళాశాల

# విద్యార్థుల విజయభేరి



**నందికొట్కూర్ ,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** పట్టణంలోని శ్రీ నంది జూనియర్ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో విజయభేరి మోగించారని కళాశాల చైర్మన్, సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీకాంత్ లు తెలిపారు, సీనియర్ విభాగంలో బైపిసి ఇంగ్లీష్ మీడియం లో అంకిత కుమారి, శ్రీవిద్యలు, 1000 మార్కులకు గాను, 986 మార్కులు సాధించి టౌన్ టాపర్లుగా నిలిచారన్నారు, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో అల్ఫిషా మోహిన్, 980 మార్కులు, సీఈసీ తెలుగు మీడియంలో, నందిని 1000 మార్కులు 930 మార్కులు సాధించి, టౌన్ టాపర్లుగా నిలిచారన్నారు, అదేవిధంగా జూనియర్ విభాగంలో బైపిసి ఇంగ్లీష్ మీడియం లో దీక్షిత 440 మార్కులకు గాను 435 మార్కులు, ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం లో ఆఫ్రిస్ 470 మార్కులకు గాను, 462 మార్కులు, సీఈసీ దివ్య లక్ష్మి తెలుగు మీడియంలో,500 మార్కులకు గాను 424 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారన్నారు.

ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి, నందికొట్కూరు టౌన్ టాపర్ గా నిలిచారన్నారు, కళాశాల స్థాపించిన రోజు నుంచి నేటి వరకు కూడా విద్యార్థులు, ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలో గుర్తింపు తెచ్చారన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థు లందరినీ కళాశాల కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి,డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డిలు ప్రత్యేకంగా అభినందించారు.

## కొండూరు, మైదు గోళంపంచాయతీలలో

# వైసీపీ ఎన్నికల ప్రచారం





**లేపాక్షి,ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని కొండూరు, మైదుగోళం గ్రామపంచాయతీ లోని వడ్డిపల్లి ,తిమ్మగానిపల్లి ,గ్రామాలలో వైసిపి హిందూపురం నియోజకవర్గ అభ్యర్థి టీఎన్ దీపిక, వైసిపి సీనియర్ నాయకురాలు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థి టి.ఎన్. దీపికాకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు .మీ ఇంటి ఆడబిడ్డగా ,మీ చెల్లిగా ,మీ అక్కగా ,మీ మనవరాలు, మీ ముందుకు వస్తున్నానని, నేను ఎల్లప్పుడూ నియోజకవర్గంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలకృష్ణ హైదరాబాద్ కి పరిమితమైనాడని , చుట్టపుచూపుగా బాలకృష్ణ హిందూ పురా నికి వస్తు, పోతుంటాడని, పిఏలదే రాజ్యం జరుగుతున్నదని, జగనన్న పేదల సంక్షేమం కోరి కులం చూడం ,మతం చూడం ,పార్టీ చూడడం అన్న చెప్పిన రితిగానే 130 సార్లు బటన్ నొక్కి నేరుగా డిపిటి విధానం ద్వారా పేద ప్రజల అక్క చెల్లెమ్మలకైతేనేమి ,రైతు లకు కుల వృత్తుల వారికి ఆటో డ్రైవర్లకు అన్ని విధాల ఆదుకున్నాడని తెలియజేశారు. కాబట్టి సంక్షేమ పథకాలు అమలు నిరంతరం సాగాలంటే జగనన్న నిలబెట్టిన అసెంబ్లీ అభ్యర్థి దీపికా రెడ్డి అనే నాకు పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మకు ఫ్యాను గుర్తుపైన రెండు బటన్ నొక్కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ హిందూపురం నియోజకవర్గ అభ్యర్థి టీఎన్ దీపిక, వైసీపీ నాయకురాలు మధుమతి రెడ్డి ,జడ్పిటిసి బాణాల శ్రీనివాసరెడ్డి ,మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచులు ఆదినారాయణ ,మరియు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైకిల్ గుర్తు పై ఓటు వేయండి

# అశోక్ అన్నను గెలిపించండి

## ఇంటింటి ప్రచారంలో ముత్తుముల సోదరి గీత



**బేస్తవారిపేట ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** గిద్దలూరు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి గారి గెలుపే లక్ష్యంగా వారి సోదరి గీత గారు బెస్తవారిపేట పట్టణంలో గత నాలుగు రోజులుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు.

శుక్రవారం ఉదయం బెస్తవారిపేట పట్టణంలోని రాణిపేట, అచ్చి రెడ్డి కాలనీ, టీచర్స్ కాలనీ పాపాయి పల్లె గ్రామం లోని ఎస్సీ కాలనీలలో ఇంటింటికి తిరిగి టీడీపీ, జనసేన, బీజేపీ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి కరపత్రా లను పంపిణీ చేశారు.

నాడు తెలుగుదేశం హయాంలో అశోక్ రెడ్డి గారి కృషితో గ్రామా ల్లో జరిగిన అభివృద్ధిని గుర్తు చేశారు. ఎల్లప్పు డు గిద్దలూరు ప్రజల సంక్షే మం, నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా అశోక్ రెడ్డి పని చేశారని, గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటి కిని, స్థానికంగానే నివాసం ఉన్నాడే తప్ప ఎక్క డికి వెళ్లలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తపన పడే తన అన్నయ్యకు గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు.

మే 13 న జరిగే ఎన్నికల్లో గిద్దలూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ముత్తుముల అశోక్ రెడ్డి గకి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మాగుంట శ్రీనివాసుల రెడ్డి కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.





చంద్రబాబు నాయుడు నివాసంలోని ముగిసిన కూటమి సమావేశం





యర్రగొండపాలెం నియోజకవర్గం పెదారవీడు మండలం బి.చెర్లోపల్లిలో తెలుగుదేశం పార్టీలో నేడు యర్రగొండపాలెం శాసనసభ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు మరియు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయులు యువ నాయకులు మాగుంట రాఘవ రెడ్డి,కందుల రామి రెడ్డి సమక్షంలో బి.వెంకటేశ్వర రెడ్డి మరియు పలువురు తెలుగుదేశం పార్టీ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం

రాజధానిపై వైకాపా మూడు ముక్కలాట

ఓటేసిన వారిని కాటేసే రకం జగన్

వైకాపాలో నష్టపోయింది ఎక్కువగా ఎస్సీలే

కొల్లూరు ప్రచార సభలో చంద్రబాబు విమర్శలు



**బాపట్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** రాజధాని విషయంలో వైకాపా ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడుతోందని తెదేపా అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. రోడ్లపై గుంతలు పూడ్చలేని సీఎం.. మూడు రాజధానులు కడతారా? అని ప్రశ్నించారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఓటు వేసిన వారినే కాటేసే రకం.. జగన్ అని విమర్శించారు. వైకాపా ప్రభుత్వంలో ఎక్కువ నష్టపోయింది ఎస్సీలేనన్నారు. దళితుల కోసం పెట్టిన 25 కార్యక్రమాలను రద్దు చేసి, వారిని అన్ని రకాలుగా మోసం చేశారని మండిపడ్డారు. 'ఉపాధి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్తున్నారు. అమరావతి పూర్తయితే ఇక్కడే అందరికీ ఉపాధి దొరికేది. ఈ ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టును ఎంత పూర్తి చేశారు? దయాఫ్రం వాల్, కాఫర్ డ్యామ్, గైడ్ బండ్ పోయాయి. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. నాసిరకం మద్యం తాగి అనేకమంది ప్రాణాలు పోతున్నాయి. నిత్యావసరాల ధరలు బాగా పెరిగాయి. వైకాపా అరాచకాలపై ప్రతి ఇంట్లో చర్చ జరగాలి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలి. ఎన్డీయే అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు.



# ప్రజాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కాంక్షించే పార్టీ టిడిపి

కేశినేని జానకి లక్ష్మీ

33వ డివిజన్‌లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం



**విజయవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. వారి జీవితాల్లో నిండిన చీకట్లు తొలగి వెలుగు కిరణాలు ప్రసరించాలంటే టిడిపి,జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావాలని కేశినేని జానకీ గారు పిలుపునిచ్చారు. బిజెపి, జనసేన బలపరిచిన విజయవాడ తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్‌ని, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి బొండా ఉమామహేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కేశినేని జానకి లక్ష్మీ, బొండా సుజాతతో కలిసి 33వ డివిజన్ సత్యనారాయణ పురంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారం శుక్రవారం ఉదయం రామ మందిరం వీధి,ముదిగొండ వారి వీధి,పురుషోత్తం వారి వీధి, లైబ్రరీ వీధి,సుబ్బారావు వీధి, పార్క్ వీధిలో సాగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేశినేని జానకి లక్ష్మీ ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళలకు అందించబోయే సంక్షేమ పథకాల గురించి చెప్పారు. అలాగే పేదలకు సంక్షేమం పేరుతో పది రూపాయలు బ్యాంక్ ఎకౌంట్స్‌లోకి వేసి... జగన్ వందరూపాయలు దోచుకుంటున్న విధానం గురించి వివరించారు. అందుకే ప్రజాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధి కాంక్షించే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు పై ఓటు వేసి బొండా ఉమాని సెంట్రల్ ఎమ్మెల్యే గా గెలిపించటంతోపాటు... ఎంపిగా కేశినేని శివనాథ్‌కి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని కేశినేని జానకి లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఇన్‌చార్జ్ గారపాటి విజయ్ కుమార్, డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ నాళం కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చామర్తి రవిబాబు, ట్రెజరర్ చిలవేరు శ్రీనివాస్, తెలుగు మహిళ నాయకులు మంచికంటి ధనలక్ష్మీ, నిర్మల చౌదరి, తంగిరాా లక్ష్మీ, యస్రశ్రీ, పి.కె.ప్రసాద్,జొన్నలగడ్డ సాయి, బూత్ ఏజెంట్ యబాజి మహేష్ గార్లతోపాటు బిజెపి, జనసేన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పొలిటికల్ టూరిస్టులను నమ్మవద్దు

- పశ్చిమ నియోజకవర్గంలో రెండో రోజు మేయర్ భాగ్యలక్ష్మీతో కేశినేని శ్వేత ఎన్నికల ప్రచారం
- ఎలక్షన్ టైంలో ఢిల్లీ, హైదరాబాద్ నుండి పొలిటికల్ టూరిస్టులు వస్తారు ఓడిపోగానే వెళ్ళిపోతారు: కేశినేని శ్వేత
- షేక్ ఆసిఫ్ స్థానికుడు, ప్రజా సమస్యలపై, నియోజకవర్గంపై అవగాహన ఉన్న నాయకుడు
- కేశినేని నాని 8 వేల కోట్లతో విజయవాడను అభివృద్ధి చేశారు.
- రాజ్యసభ సభ్యుడిగా 3 ఏళ్ళు కేంద్ర మంత్రిగా విజయవాడకి ఏం చేశారో సుజనా చౌదరి ప్రజలకు సమాధానం చెప్పాలి!



**విజయవాడ,ఏప్రిల్ 12(ఆంధ్రపత్రిక):** విజయవాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్ విజయాన్ని కాంక్షిస్తూ.. ప్రతి గడపకు తిరిగి సీఎం జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరించి, రాబోయే ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు "ఫ్యాన్" గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారం మధ్యలో కేశినేని శ్వేత పుట్టినరోజు సందర్భంగా మేయర్, వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ నియోజకవర్గ కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.తదుపరి వైయస్సార్సీపీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా కేశినేని శ్వేత మాట్లాడుతూ ప్రచారంలో ప్రతి ఒక్కరూ ఈసారి మళ్లీ వైయస్ జగన్ గారే సీఎంగా గెలవబోతున్నారని చెప్తున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాము. 48వ డివిజన్ లోనే దాదాపు నాలుగు కోట్లతో అభివృద్ధి పనులు చేసిన ఘనుడు సీఎం జగన్మోహన్ రెడ్డి. 60 సంవత్సరాలు వెనకబడి ఉన్న ప్రాంతాన్ని గత 10 ఏళ్ళలో చాలా అభివృద్ధి చేసిన నాయకుడు కేశినేని నాని.పశ్చిమలో స్థానిక నాయకుడు మాజీ కార్పొరేటర్, ప్రజా సమస్యల మీద అవగాహన ఉన్న నాయకుడు ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ ఆసిఫ్. పొలిటికల్ టూరిస్టులు ఎలక్షన్ టైం లో హైదరాబాద్ నుంచి ఢిల్లీ నుంచి విజయవాడకు వస్తారు. ఎలక్షన్లలో ఓడిపోగానే హైదరాబాద్ వెళ్ళిపోతారు. కూటమి అభ్యర్థులు బీసీలను, మైనారిటీలను మోసం చేసి ప్యాకేజీ ఇచ్చి సీటు పొందారు. కూటమి అభ్యర్థి పశ్చిమను సింగపూర్ చేస్తా అంటున్నారు. మొదట ఈ ప్రాంతం గురించి, ప్రాంత సమస్యల గురించి అవగాహన తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను. సుజనా చౌదరి గారు ఎక్కడో జూబ్లీహిల్స్ నుంచి వచ్చి ఎటువంటి అవగాహన లేకుండా పశ్చిమ నియోజకవర్గం గురించి మాట్లాడుతున్నారు – మాతోపాటు సమానంగా కొండలు ఎక్కగలరా అని ఛాలెంజ్ విసురుతున్నా!!!

**పశ్చిమలో అభివృద్ధిపై బహిరంగ చర్చకు నేను సిద్ధం:**

ఆసిఫ్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌గా, కార్పొరేటర్‌గా నియోజకవర్గ ప్రాంతానికి సంబంధించి పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి. కేశినేని నాని ఎంపీగా దుర్గగుడి ఫ్లైఓవర్, బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ సిస్టం, రహదారుల సుందరీకరణ లాంటి 8000 కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. సుజనా చౌదరి గారు 12 ఏళ్ల రాజ్యసభ సభ్యుడిగా, రాష్ట్రానికి గాని విజయవాడకి గాని ఏం సాధించారో సూటిగా ప్రశ్నిస్తున్నా? స్థానికులు ప్రజాసేవకు కట్టుబడి ఉన్న నాయకులకే ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ హోదాల్లో పార్టీకి సేవలందిస్తున్న వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే స్కూల్ టీడీపీది



టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్న ప్రజలు

8వ డివిజన్‌లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ, కేశినేని శ్రీదేవి

**విజయవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ అంటే అభివృద్ధి చేసే స్కూల్ అని, వైఎస్సార్సీపీ అంటే గంజాయి వ్యాపారం, బూతులు తిట్టే స్కూల్ అని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ గాయత్రి నగర్, పిన్నమనేని పాలిక్లీనిక్ రోడ్డు,త్రిబుల్ ఎస్ ఇడ్లి సెంటర్ ప్రాంతాల్లో కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, కేశినేని శివనాథ్ చెల్లెలు కేశినేని శ్రీదేవి జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్‌కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేయాలని రాష్ట్ర ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీ సభ్యులను బూతులు తిట్టడం, వాటిని విని జగన్మోహన్రెడ్డి నవ్వడం తప్ప ఏమీ లేదన్నారు. ప్రజలకు తాగునీ టిని కూడా అందించలేని దుస్థితిలో ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఉందన్నారు. ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టలేని పరిస్థితిలో ఉందని, కేశినేని శివనాథ్ మాత్రం తన సొంత నిధులతో ప్రతి రోజూ అన్న క్యాంటీనన్ను నిర్వహిస్తూ పేదల ఆకలిని తీరుస్తున్నారని చెప్పారు.టీడీపీ అంటేనే అభివృద్ధి స్కూల్ అని, వైఎస్సా ర్సీపీ అంటే గంజాయి వ్యాపారం, బూతులు తిట్టే స్కూల్ అని అన్నారు. కేశినేని శ్రీదేవి మాట్లాడుతూ అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా జగన్మోహన్రెడ్డి పాలన ఉందన్నారు.

టవర్ లైన్ రోడ్డును ఎమ్మెల్యే గద్దె రామమోహన్ దగ్గర ఉండి రోడ్డు నిర్మాణం చేయిస్తే తామే ఈ రోడ్డు వేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు జరిగే అన్యాయాన్ని చూసి తాము సహించలేక రాజకీయాలతో సంబంధం లేకపోయినా తాము టీడీపీ తరుపున ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల మేలుకోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని, సంకీర్ణ కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో పోతంశెట్టి నాగేశ్వరరావు, చెన్నుపాటి ఉషారాణి, జాస్తి లక్ష్మీపతి, మల్లెల రామకృష్ణ, మెరకనపల్లి నాగేశ్వరరావు, తంగిరాల పొలు, దేవపొంగు కృపారావు, నారు రామారావు, కర్రా సురేష్, రమణి, జంతిక నాగేంద్ర, మల్లవరపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో సీపీఎం పొత్తు ఖరారు

- పలు అసెంబ్లీ సీట్లలో అభ్యర్థుల వెల్లడి.
- ఇరుపార్టీలు కలసి పోటీ చేయాలని నిర్ణయం



**విజయవాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తు రాజకీయాలు ఆసక్తి రేపుతున్నాయి. అధికార వైసీపీని గద్దె దించాలనే లక్ష్యంతో టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలు ఇప్పటికే కూటమిగా జట్టు కట్టాయి. ఈ క్రమంలో ఏపీలో కాంగ్రెస్, వామపక్ష పార్టీల మధ్య పొత్తు కుదిరింది. వామపక్షాలు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించుకున్నాయి. పొత్తులో భాగంగా సీపీఎం తరపున ఒక ఎంపీ, 8 మంది ఎమ్మెల్యేలు పోటీ చేసేందుకు కాంగ్రెస్‌తో ఒప్పందం కుదిరింది. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య, రంపచోడవరంకు లోతా రామారావు, నెల్లూరు సిటీకి మూలం రమేష్, కురుపాం (ఎస్టీ)కి మండంగి రమణ, గాజువాక నుంచి మరడాన జగ్గునాయుడు, విజయవాడ సెంట్రల్‌కు చిగురుపాటి బాబురావు, గన్నవరం నుంచి కళ్లం వెంకటేశ్వరరావు, మంగళగిరికి జొన్నా శివశంకర్ పోటీ చేస్తుండగా పాణ్యం స్థానాన్ని పెండిరగ్‌లో ఉంచారు. అరకు (ఎస్టీ) పార్లమెంట్ స్థానానికి పాచిపెంట అప్పలనర్సయ్య బరిలో ఉన్నారు.ఆంధ్రప్రదేశ్ హక్కుల కోసం పోరాడేది తమ పార్టీ మాత్రమేనని ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. తామంతా కలిసి పోరాటం చేస్తామని వెల్లడించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com